నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 6 ఆగస్టు 2017 | హైదరాబాద్
సంపుటి 10 | సంచిక 277
| పేజీలు 12+12+16 | వెల: రూ. 6.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, శుక్ల, తిథి : చతుర్దశి రా. 9.50 నక్షత్రం : ఉత్తరాషాఢ రా. 2.15, వర్జ్యం ఉ. 8.50 నుంచి 10.35 వరకు
రాహుకాలం: సా. 4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా. 4.47 నుంచి 5.38 వరకు సూర్యోదయం: ఉ. 6.00 గం; సూర్యాస్తమయం: సా. 6.44 గం.

ఉప రాష్ట్రపతిగా వెంకయ్య

గోపాలకృష్ణ గాంధీపై భారీ ఆధిక్యంతో విజయం



ఉన్నత లక్ష్యాలకు కట్టుబడి ఉంటారు : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు వెంకయ్యనాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు. దేశం కోసం ఎంతో శ్రద్ధగా, నిబద్ధతగా పని చేస్తారని, దేశాభివృద్ధిలో ఆయన తన లక్ష్యాలకు కట్టుబడి ఉంటారని విశ్వసిస్తున్నా

- 272 ఓట్ల తేడాతో వెంకయ్య జయభేరి
- ప్రధాని మోడీతో పాటు ఉభయ సభల సభ్యుల ఓటింగ్
- ఓటు హక్కును వినియోగించుకున్న 771 మంది ఎంపీలు
- 98.21 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడి
- తాను పార్టీలకు అతీతమైన వ్యక్తినని ప్రకటించిన వెంకయ్య
- పార్లమెంట్‌లోని ప్రతి సభ్యుడికి తన గురించి తెలుసు
- అందుకే ప్రచారం చేయలేదని చెప్పిన వెంకయ్య
- 1న వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం
- తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా సంబరాలు
- వెంకయ్య స్వగ్రామంలో ఆనందోత్సవాలు

న్యూఢిల్లీ: భారత13వ ఉప రాష్ట్రపతిగా తెలుగుతేజం ఎం. వెంకయ్యనాయుడు ఎన్నికయ్యారు. విపక్ష అభ్యర్థి, గాంధీజీ మనుమడు గోపాలకృష్ణ గాంధీపై భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ ఎన్నికలో వెంకయ్య 516ఓట్లు సాధించగా.. గోపాలకృష్ణ గాంధీకి 244 ఓట్లు వచ్చాయి. విపక్ష అభ్యర్థిపై 272 ఓట్ల తేడాతో వెంకయ్య జయభేరి మోగించినట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ శనివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ ప్రక్రియలో ప్రధాని మోడీ సహా.. పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన సభ్యులు ఓటు వేశారు. ఈ ఏడాది ప్రారంభంలో యూపీ, గోవా ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన యోగి ఆదిత్యనాథ్, మనోహర్ పారికర్‌లు ఇంకా పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతుండటంతో వారు కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక నామినేటెడ్ సభ్యులు సచిన్, రేఖ, మేరీకోమ్‌లు కూడా ఈ ఎన్నికల్లో ఓటువేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి వెంకయ్య నాయుడు, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా మహాత్మా గాంధీ మనవడు గోపాలకృష్ణ గాంధీ పోటీ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల్లో మొత్తం సభ్యులు 790 మంది కాగా.. లోక్‌సభలో రెండు ఎంపీ స్థానాలు, రాజ్యసభలో రెండు ఎంపీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. కోర్టు తీర్పు కారణంగా బీజేపీ లోక్‌సభ ఎంపీ సీహెచ్ పాసవాన్ ఓటింగ్‌లో పాల్గొనలేరు. దీంతో ప్రస్తుత సంఖ్య 785గా ఉంది. వీరిలో


మిగతా 6లో

అందరికీ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతిగా తన బాధ్యతను సంపూర్ణంగా నెరవేరుస్తానని వెంకయ్యనాయుడు చెప్పారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. విధేయతతో నాకు మద్దతు ఇచ్చిన అందరు ఎంపీలకు నా కృతజ్ఞతలు. రాజ్యాంగం ప్రకారం విధులు నిర్వర్తిస్తూ గౌరవప్రదంగా, సమర్థమంతంగా పనిచేస్తానని హామీ ఇస్తు న్నాను అంటూ నూతన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు.

తెలుగు తేజానికి అరుదైన పదవి



భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. తెలుగుతేజానికి అరుదైన పదవి లభించిందని ఆయన ప్రశంసించారు.

వెంకయ్యకు నా హృదయపూర్వక అభినందనలు



రైతు కొడుకు ఉపరాష్ట్రపతిగా విజయం సాధించి ప్రతీ రైతు బిడ్డ దేశాభివృద్ధికి తోడ్పడతారని నిరూపించారు. దేశం కోసం ఎంతో శ్రద్ధగా, నిబద్ధతతో పని చేస్తారన్నారు



ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలుపొందిన ధృవీకరణ పత్రం అందుకుంటున్న వెంకయ్యనాయుడు

రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందా?



- అందుకేనా సీఎం కేసీఆర్ అసహనం • దూకుడుగా వ్యవహరిస్తోన్న కాంగ్రెస్ • చలో నేరెళ్ల ఘటనతో ఆత్మరక్షణలో అధికార పార్టీ • మీరాకుమార్ హాజరుతో జాతీయ మీడియా ఫోకస్ • జాతీయ స్థాయికి నేరెళ్ల ఘటన • రాహుల్ సభ సక్సెస్ అనంతరం క్యాడర్‌లో పెరిగిన జోష్ • నేతల్లోను అదే ఉత్సాహం

6లో

సహాయ చర్యల్లో పాల్గొనండి



- కార్యకర్తలకు రాహుల్ పిలుపు
- తన కారుపై దాడికి దిగింది బీజేపీయేనని ఆరోపణ
- పిరికిపందల చర్యలకు భయపడేది లేదు
- దాడికి పోత్సహించిన వాళ్లు ఆ ఘటనను ఎలా ఖండిస్తారు?
- ఘటనలో బీజేపీ నేతను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- తన వాహనంపై జరిగిన దాడికి స్పందించిన రాహుల్

6లో

చర్చలతోనే సమస్యలు పరిష్కారం



- ఉగ్రవాదం, మతవిద్వేషాలు సమసిపోవాలి
- 21వ శతాబ్దం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది
- చర్చల ద్వారానే సవాళ్లను అధిగమించవచ్చు
- ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికి ఉంది
- ప్రకృతిని ఓ వరంగా భావించాలి
- సంవాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోడీ

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

జీఎస్‌టీ అమలుపై కేసీఆర్ అసంతృప్తి

- కేంద్రం అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిపై నిరసన
- ప్రాజెక్టులపై పన్నుల వల్ల తెలంగాణకు తీరని నష్టం
- మిగిలిన రాష్ట్రాలకూ ఇదే పరిస్థితి ఎదురవుతుంది
- వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేయాలని పిలుపు
- ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్‌లకు జిఎస్‌టి వర్తింపజేయటం అన్యాయం
- ఇది జాతీయ సమస్యగా పరిణమిస్తుంది
- ప్రాజెక్ట్‌లకు వర్తింపేజీయటం వల్ల రూ.19 వేల కోట్ల నష్టం
- కేంద్రం నిర్ణయాన్ని మార్చుకోవాలని సీఎం డిమాండ్



న్యూఢిల్లీ: కేంద్రం ఈమధ్యనే అమలులోకి తెచ్చిన వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)ను స్వాగతించిన తెలంగాణ సీఎం కేసీఆర్.. దాని అమలు తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కేంద్రం అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిని వ్యతిరేకించాలని నిర్ణయించారు. ముఖ్యంగా శనివారం ఢిల్లీలో జరిగిన జీఎస్టీ పాలక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయంపై అసహనం

మిగతా 6లో

అంతే ఇంతే!



మంత్రిగా మెప్పించారు సరే.. ఇక రాజ్యసభ ఛైర్మన్‌గా సభను ఎలా నడిపిస్తారో చూడాలి

మళ్లీ అధికారం మాదే!

- దేశానికి తెలంగాణ రోల్‌మోడల్ • చేస్తున్న పనులే గెలిపిస్తాయి • ఎన్నికలపై ఆందోళన చెందడం లేదు • హైదరాబాద్ అలా చూడాలని ఉంది • ఢిల్లీ రోడ్లను చూసి ముచ్చటపడ్డ మంత్రి కేటీఆర్





న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: మూడేళ్ల యువ తెలంగాణ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తున్నదని రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమలు, మైనింగ్, చేనేత,జౌళి, విదేశీవ్యవహారాలశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శరవేగంగా ముందుకు సాగుతున్న

మిగతా 6లో

జగన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నడిరోడ్డుపై కాల్చి చంపాలని ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న జగన్ విచక్షణ కోల్పోయి మాట్లాడారని మండిపడుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నేర చరిత్ర కలిగిన జగన్ రాజకీయాలకు సరిపోడంటూ ఆయన దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. జగన్‌లో చనిపోయిన మానవత్వానికి అంతిమ యాత్ర అంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు యముడు, చిత్రగుప్తుడి వేషధారణలు ధరించి దున్నపోతుపై వచ్చి జగన్‌ను తీసుకెళ్తున్నట్లు వినూత్నంగా నిరసన చేపట్టారు.



జగన్‌కు నోటీసును స్వాగతిస్తున్నాం

ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నంద్యాల, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిపక్ష నేత వై.ఎస్ జగన్‌కు, శిల్పాకు నోటీసు జారీచేయటాన్ని తాము స్వాగతిస్తున్నామని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. జగన్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు.



పల్లె నుంచి ఢిల్లీ వరకు



ఇదీ రాజకీయ ప్రస్థానం

1973–74 : ఆంధ్రా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షులు
1974–75 : లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ యువజన సంఘర్ష్ సమితి రాష్ట్ర విభాగం కన్వీనర్
1977–80 : జనతాపార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు
1978–83 : నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తొలిసారిగా ఎన్నిక
1980–83 : ఏపీ భాజపా రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి
1983–85 : ఉదయగిరి నియోజకవర్గం నుంచి రెండోసారి శాసనసభకు ఎన్నిక (భాజపా శాసనసభపక్ష నేత)
1988–93 : ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
1993–2000 : భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి
1998 : కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నిక. భాజపా పార్లమెంటరీ కార్యదర్శిగా, పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ కార్యదర్శిగా, పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు.
1998–99 : హోంమంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీ, వ్యవసాయ కమిటీల్లో సభ్యుడు.
2000–02: వాజ్‌పేయి మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి
2002–04 : భాజపా జాతీయ అధ్యక్షుడు2004 : కర్ణాటక నుంచి రెండో సారి రాజ్యసభకు ఎంపిక
2014 : నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, సమాచార శాఖ మంత్రి. కొన్నాళ్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా కూడా ఉన్నారు.
2016 : రాజస్థాన్ నుంచి రాజ్యసభకు నాలుగోసారి ఎన్నిక2017 : ఆగస్టు 5న ఉపరాష్ట్రపతిగా ఎన్నిక

- రాజకీయాల్లో మెరిసిన తెలుగుతేజం
- తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా సంబరాలు
- వెంకయ్య స్వగ్రామంలో ఆనందోత్సాహాలు
- రాజకీయాల్లో అజాత శత్రువు

నెల్యూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో రెండో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. అనుకున్నట్లుగానే ఎన్డీయే అభ్యర్థి వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఘనవిజయం సాధించారు. ప్రతిపక్షాల అభ్యర్థి గోపాల కృష్ణ గాంధీపై 272 ఓట్ల మెజార్టీని సాధించారు. మొత్తం 781 ఓట్లకుగాను 771ఓట్లు పోలవ్వగా వెంకయ్యనాయుడికి 516 ఓట్లు వచ్చాయి. ప్రతిపక్షాల అభ్యర్థి గోపాలకృష్ణకు 244 ఓట్లు వచ్చాయి. శనివారం ఉదయం 10 గంటలకు పార్లమెంట్ ఆవరణలో మొదలైన ఈ ఓటింగ్ ప్రక్రియ, సాయంత్రం 5 గంటలకు ముగిసింది. దీంతో వెంటనే పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. ప్రస్తుతం ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు కొనసాగుతున్న హమీద్ అన్సారీ పదవీకాలం ఈ నెల 10తో ముగియనుంది. దీంతో ఆగస్టు 11న ఆయన భారతదేశానికి 13వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ఎన్నికల మాదిరిగానే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఎవరి అంచనాలకు అందకుండా వెంకయ్యనాయుడి ఎన్డీయే నాయకత్వం ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఈయనపై పోటీ చేసిన మహాత్మాగాంధీ మనవడు, పశ్చిమబెంగాల్ మాజీ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీకి ప్రతిపక్షాలు మద్దతిచ్చాయి. లోక్‌సభలో మెజార్టి ఉన్న ఎన్డీయే అభ్యర్థి వెంకయ్యనాయుడి గెలుపు లాంఛనప్రాయమేనని అనుకున్న విషయం తెలిసిందే.

రైతు కుటుంబం నుంచి

సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన వెంకయ్యనాయుడి ప్రస్థానమంతా చాలా ఆసక్తిగా కనిస్తుంది. ముఖ్యంగా ఆయనకు ఆభరణం మాట. చక్కటి మాటలతో ఆయన ఎవరినైనా మంత్రముగ్దుల్ని చేయగలరు. ఏ అంశాన్నయినా విశ్లేషించగలరు. విద్యార్థి దశ నుంచి తనలో మొలకెత్తిన నాయకత్వ లక్షణాలను పొదివి పట్టుకున్న ఆయన అంచలంచెలుగా ఎదిగి దేశంలోనే రెండో అత్యున్నత పదవిని అందుకున్నారు. సొంత ప్రతిభతోపాటు తాను ఎంతో నమ్ముకున్న పార్టీని కడవరకు అంటిపెట్టుకునే ఉన్నందుకే ఆయనను ఈ అదృష్టం దక్కిందని చెప్పాలి.

వెంకయ్య బాల్యం గురించి సంక్షిప్తంగా

నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని చవటపాళెం అనే గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో వెంకయ్యనాయుడు జన్మించారు. చిన్నతనంలోనే ఆయన తల్లి చనిపోవడంతో మేనమామ మస్తాన్‌నాయుడు ఆదరణలో శ్రీరామపురంలో పెరిగారు. అక్కడే పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం నెల్లూరు వెళ్లటానికి సుమారు 6 కి.మీలు నడిచి వెళ్లేవారు. నెల్లూరులో డిగ్రీ వరకు చదివిన ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1971 ఏప్రిల్ 14న ఉషమ్మను వివాహం చేసుకున్నారు.

రాజకీయాలవైపు అడుగులు

ప్రతికూల పరిస్థితుల్ని సైతం తనకు అనుకూలంగా మార్చుకునే ఆయన రాజకీయాల్లో అజాత శత్రువనే చెప్పాలి. సమయస్ఫూర్తి, వాగ్ధాటి ఆయన సొంతం లౌక్యం, మాటకారితనం, కష్టపడి పనిచేసే తత్వం ఈ స్థాయికి తీసుకెళ్లాయి. విశాఖపట్నంలో న్యాయవాద విద్య అభ్యసించేటప్పుడు జైఆంధ్రా ఉద్యమంలో పాల్గొని విద్యార్థి నేతగా మారారు. ఉద్యమంలో అరెస్టై తొలిసారి జైలుకు వెళ్లిన ఆయన తర్వాత జయప్రకాశ్ నారాయణ్(జేపీ) ప్రారంభించిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలో విద్యార్థి సంఘర్షణ సమితి పేరుతో కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి జైలుకు వెళ్లారు. తొలిసారి 1977లో జనతా పార్టీ తరపున ఒంగోలు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1978లో ఇందిర ప్రభావం తీవ్రంగా ఉన్న రోజుల్లోనే ఆయన నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి గెలుపొందారు. ఎన్టీఆర్ హయంలో కూడా రెండోసారి విజయం సాధించారు. 1987 డిసెంబర్ 31 నుంచి నాలుగు రోజుల పాటు విజయవాడలో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో 45నిమిషాలపాటు వెంకయ్య చేసిన ప్రసంగం నాటి అగ్ర నేతలు వాజ్‌పేయి, అద్వానీలను అమితంగా ఆకర్షించింది. దీంతో ఆయనకు జాతీయ రాజకీయాల్లో ప్రవేశం దొరికినట్లయింది. ఆ తర్వాత ఆయన జాతీయ నేతగా వివిధ పదవులు నిర్వహించారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు.

11న వెంకయ్య ప్రమాణ స్వీకారం



భారత నూతన ఉప రాష్ట్రపతిగా తెలుగుతేజం ఎం. వెంకయ్యనాయుడు ఎన్నికయ్యారు. విపక్ష అభ్యర్థి, గాంధీజీ మనవడు గోపాలకృష్ణ గాంధీపై భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ ఎన్నికలో మొత్తం 771 ఓట్లు పోలవ్వగా వెంకయ్య 516ఓట్లు సాధించారు. విపక్ష అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీకి 244 ఓట్లు వచ్చా యి. గోపాలకృష్ణ గాంధీపై 272 ఓట్ల తేడాతో వెంకయ్య జయభేరి మోగించినట్టు రాజ్యసభ కార్యదర్శి, రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఈ నెల 11న వెంకయ్య ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉప రాష్ట్రపతిగా వెంకయ్య ఎన్నిక లాంఛనప్రాయ మేనని అంతా భావించినా ఆయనకు ఎంత మెజార్టీ వస్తుందనే అంశంపైనే అం తా దృష్టి సారించారు. అయితే, ఆయన 272 ఓట్ల భారీ మెజార్టీ సాధించడం విశేషం. పోలైన ఓట్లలో 760 ఓట్లు చెల్లుబాటు కాగా 11 ఓట్లు చెల్లలేదని అధికారులు వెల్లడించారు.

పదవికి వన్నె తెస్తారు : టీడీపీ ఎంపీ మురళీ మోహన్



పదవికే వెంకయ్య నాయుడు వన్నె తీసుకువస్తారని తెలుగుదేశం పార్టీ ఎంపీ మురళీమోహన్ అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న ఉపరాష్ట్రపతులతో పోలిస్తే తెలుగుతేజం వెంకయ్యనాయుడు పెర్ఫార్మన్స్ డిఫరెంట్‌గా ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. ఆయన తన పదవికే వన్నె తెస్తారన్నారు.

హెూదాను పెంచుతారు : కంభంపాటి హరిబాబు



ఉప రాష్ట్రపతి హోదాను వెంకయ్య తప్పక పెంచుతారని ఎంపీ కంభంపాటి హరిబాబు అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ వినూత్నంగా పనిచేసి ఆ పదవి హోదాను పెంచుతారని ఆశిస్తున్నామన్నారు.

తెలుగు జాతికి గర్వకారణం : ఎంపీ సీఎం రమేష్



వెంకయ్య ఎన్నిక తెలుగు జాతికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ అనుకున్న దానికంటే ఎక్కువగా ఓట్లు రావడం అంటే ఆయన వ్యక్తిత్వానికి దక్కిన గౌరవమే కారణమని చెప్పారు. వెంకయ్య ఎన్నిక తామందరికీ గర్వకారణంగా ఉందని చెప్పారు.

వెంకయ్య స్వగ్రామంలో సంబరాలు



నెల్లూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఎన్నిక కావడం పట్ల నెల్లూరులోని ఆయన స్వగ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భారీ ఆధిక్యంతో వెంకయ్య గెలుపొందడంతో వెంకటాచలం మండలంలోని చవటపాలెం గ్రామ ప్రజలు టపాసులు కాల్చి ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. ఆలయాల్లో పూజ లు నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. శని వారం ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఓటింగ్ జరగ్గా ఫలితం వెలువడడానికి కొన్ని గంటల ముందునుంచే గ్రామస్థులు టీవీలకు అతుక్కుపోయారు. ఫలి తం ప్రకటించగానే వారంతా సంబరాల్లో మునిగితేలారు. మొత్తం 771 ఓట్లు పోలవ్వగా వాటిలో 11 ఓట్లు చెల్లలేదు. మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వెంకయ్య 516 ఓట్లు సాధించారు. ప్రత్యర్థి, యూపీఏ అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై 272 ఓట్ల మెజార్టీతో గెలుపొంది వెంకయ్య జయభేరి మోగించారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు అభినందనలు



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత నూతన ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకు ప్రధాని నరేంద్రమోదీతో సహ పలువురు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలిపారు. శనివారం జరిగిన రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌లో వెంకయ్యనాయుడు 516 ఓట్లు సాధించి కొత్త ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన విషయం తెలిసిందే. విధేయతతో నాకు మద్దతు ఇచ్చిన అందరు ఎంపీలకు నా కృతజ్ఞతలు. రాజ్యాంగానుసారం విధులు నిర్వర్తిస్తూ గౌరవప్రదంగా, సమర్థమంతంగా పనిచేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను అంటూ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. ఉన్నత లక్ష్యాలకు కట్టుబడి ఉంటారు : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు వెంకయ్యనాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు.

వెంకయ్యనాయుడు ఆ పదవికే వన్నె తెస్తారు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః భారత ఉప రాష్ట్రపతిగా ఎం.వెంకయ్య నాయుడు భారీ మెజారిటీతో గెలవడం పట్ల బీజేపీ రాష్ట్రశాఖ తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ కె.లక్ష్మణ్ వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. దక్షిణాది నుంచి ఉపరాష్ట్రపతి కావడం సంతోషకరం అన్నారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు ఆకర్షితులై క్రమశిక్షణతో సిద్దాంతం, విధానం, విశ్వాసంతో నడుచుకుంటూ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి అని అన్నారు. భారత ఉప రాష్ట్రపతిగా ఆ పదవికే వన్నె తెస్తారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు ధన్యవాదాలు తెలయజేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మణ్ వెల్లడించారు.

ప్రధాని మోదీ రైతు బాంధవుడు

- రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్రం తపన
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే వ్యవసాయంలో సంక్షోభం
- ఫసల్ బీమా పథకంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- దీంతో 10 లక్షల మంది రైతులకు నష్టం
- రైతుల పక్షాన పోరాటం చేసేందుకు సన్నద్ధం కావాలని బీజేపీ కిసాన్ మోర్చా నేతలకు డాక్టర్ లక్ష్మణ్ పిలుపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ విధానాలు, వైఫల్యాల వల్ల తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో పడిందని, ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ కిసాన్ మోర్చా రైతుల పక్షాన పోరాటం చేసేందుకు సమాయత్తం కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన బీజేపీ కిసాన్ మోర్చా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారికి మేలు చేయాల్సిన ప్రభుత్వం.. ఎన్నికలలో లబ్ది పొందేందుకు వచ్చే సంవత్సరం రూ.8వేలు (రెండు విడతల మొత్తం) ఇస్తామనడం టీఆర్ఎస్ రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. మోదీ ప్రభుత్వం గత మూడేళ్లలో రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నారని, ఇనామ్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రైతులకు బ్యాంకు అకౌంట్లు, రుణాల పంపిణి, కొరత లేని యూరియా సరఫరా, యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా వేపపూతను యూరియాకు పూయాలని మోదీ సూచించడంతో బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా నిర్మూలించడం జరిగిందన్నారు. ఒకవైపు రైతులకు మేలు చేయాలని కేంద్రప్రభుత్వం కృషి చేస్తుంటే.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.100కోట్లు రైతుల వాటా కోసం ఖర్చుచేసినట్లయితే దాదాపు 10లక్షల మంది రైతులు లాభపడేవారని ఆయన తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో కేంద్ర పథకాలను విజయవంతంగా అమలు చేస్తుంటే, టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా రుణమాఫీ చేయడం వల్ల రైతుల పాలిట గుదిబండా మారిందని, బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని, దీంతో రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. అలాగే రాష్ట్రంలో నకిలీ, కల్తీ విత్తనాలు, వ్యవసాయ మార్కెట్ల ఆధ్వాన్న పరిస్థితులు రైతులను కుంగదీసే విధంగా ఉందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా కిసాన్ మోర్చా వారికి భరోసా కల్పించాలని, అందుకోసం పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని లక్ష్మణ్ సూచించారు. రైతే రాజు అంటున్న ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని, రైతును రాజు చేసే విధానం ఇదేనా..? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి వ్యవసాయ ప్రణాళిక లేదని, స్పష్టమైన విధానం లేదని, ప్రభుత్వ ఇచ్చిన వాగ్దానం మేరకు కోటి ఎకరాలకు సాగు నీరందించకుండా ప్రతిపక్షాలపై నిందలు మోపి తప్పించుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్ని నిధులను ఇతర రంగాలకు దారిమళ్లిస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోలి మధుసూధన్ రెడ్డి, జి.ప్రేమేందర్ రెడ్డి, పి.సుగుణాకర్ రావు, జైపాల్ రెడ్డి, పాపయ్య, నర్సింహా నాయుడు తదితరలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు జగన్ క్షమాపణ చెప్పాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలతో జగన్ తన నేర ప్రవృత్తిని బయటపెట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై జగన్ బాధ్యత మరిచి మాట్లాడారని, ఓ వ్యక్తిని కాల్చి చంపండని బహిరంగ సభలో చెప్పడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మూడేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందన్నారు. జగన్ లాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ ఎక్కడా చూడలేదని మంత్రి అన్నారు. ఓటమి భయంతోనే జగన్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. హింసను ప్రేరేపించే జగన్‌కు ప్రతిక్ష నేతగా ఉండే అర్హత లేదన్నారు. జగన్ వ్యాఖ్యలను ఎన్నికల సంఘం సుమోటోగా స్వీకరించి అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని చంద్రబాబుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్ ఉన్మాదిలా వ్యవహరిస్తున్నారు

మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం,సూర్యప్రతినిధి: వైసీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను మెంటల్ ఆస్పత్రిలో చేర్పించాలని మంత్రి గంటా అన్నారు. జగన్ మానసిక పరిస్థితి సరిగాలేదని జగన్ ఉన్మాదిలా వ్యవహరిస్తున్నారని గంటా మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి గంటా డిమాండ్ చేశారు.జగన్ రాజకీయాలు మరచి ప్యాక్షనిష్టు లా మాట్లాడుతున్నాడని ఆయన మండిపడ్డారు. రాజకీయం తెలియని వ్యక్తి సీఎం ఎలా అవుతాడు అని అన్నాడు.

రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చూస్తాం



మచిలీపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చూస్తామని ఏపీ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, జలవనరులు, విద్యుత్ తదితర అంశాలపై చేపట్టిన చర్చలో మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ కృష్ణాపై వాహక ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల దాటి కృష్ణానది నీరు రావలసి ఉంటుంగా ఈ ఏడాది ఇప్పటివరకు కృష్ణమ్మ నీరు జూరాల వరకే పరిమితం అయ్యాయన్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు కృష్ణానీటిని నూరుశాతం వినియోగించుకున్న తరువాతే క్రిందకు వదిలే అవకాశాలు ఏర్పడ్డాయని ఇలాంటి పరిస్థితుల్లో ఏర్పడతాయని ముందు చూపుతో ముఖ్యమంత్రి పట్టిసీమ నిర్మించారని మొదటి ఏడాది 4.4 టిఎంసీలు, తదుపరి ఏడాది 8.8, గత ఏడాది 56 టిఎంసీలను తుసుకువచ్చి సుమారు రూ.5వేల కోట్ల విలువైన పంటను కాపాడామని గుర్తు చేసారు. జిల్లాలో మెట్ట ప్రాంతంలో పంటలను కాపాడటానికి 2400కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి టెండర్లు పిలిచామని, ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. గోదావరి జలాలు కృష్ణమెట్ట ప్రాంతానికి వస్తాయన్నారు. 7 నియోజకవర్గాలలో సాగునీరు అందించుటకు కృషి చేస్తున్నట్లు, యూపిల్ మినహా మిగతా అన్ని పంటలు పండే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు

- అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో వెలుతున్నాం
- ప్రజల సహకారంతోనే అన్ని రంగాల్లో ప్రగతి
- ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులో ఉన్నా ప్రజాసంక్షేమంలో ఎక్కడా లోటులేకుండా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఆర్అండ్ బి శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సత్తెనపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా 3 కోట్ల 45 లక్షల రూపాయిలతో పట్టణంలో ఆర్అండ్ బి గెస్ట్ హౌస్, తహశీల్దారు కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణాలకు శంఖుస్థాపన కార్య క్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వచ్ఛ సత్తెనపల్లి కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి మంత్రి అయ్యన్నపాత్రుడు శంఖుస్థాపన చేసిన విషయాన్ని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఈసందర్భంగా గుర్తుచేశారు. మంత్రి అయ్యన్నపాత్రుడు ఏపథకం ప్రారంభించినా ఆపథకం నిర్విఘ్నంగా సాగుతుందని అన్నారు. ముక్కుసూటితనం కల్మషం లేని మనసున్న అయ్యన్నపాత్రుడు సత్తెనపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు విచ్చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిరుపేద యువతకు వివిధ కార్పోరేషన్ల ద్వారా రుణాలు మహిళల అభివృద్ధికి రుణాలు, పేద ముస్లిం మహిళల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం ద్వారా చేయూతనివ్వడం ఇలా రాష్ఠంలోని అన్నీ వర్గాల పేద యువతీయువకులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని సభాపతి అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాజధాని పోలవరం, పట్టిసీమ, 24 గంటల విద్యుత్తు సరఫరా, చంద్రన్న భీమా, సీసీ రోడ్ల నిర్మాణం, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం, స్వర్గపురుల నిర్మాణాలు ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. సత్తెనపల్లి లాంటి వెనుకబడిన నియోజకవర్గం ఈరోజు రాష్ట్రంలో ఒకటవ స్థానంలో దూసుకుపోతుందంటే దానికి ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు నాకు సహకారం అందిస్తున్న మంత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధికారులను అభినందించారు. ప్రత్యేకంగా మంత్రి అయ్యన్నపాత్రుడు సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల అవృద్ధికి ఎనలేని తోడ్పాటును అందించారు. సమాజంలో ప్రభుత్వం ఎన్ని పనులు చేసినా దానికి ప్రజల తోడ్పాటు ఉంటేనే అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళగలమని అన్నారు. ఈపరంగా నాకు సహకారం అందించిన రెండు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు అన్నారు.

నెంబర్వన్ స్థానంలో సత్తెన పల్లి : మంత్రి అయ్యన్నపాత్రుడు

సత్తెనపల్లి లాంటి వెనుక బడిన నియోజకవర్గమును నేడు రాష్ట్రంలోనే అభివృద్ధిలో నంబర్ వన్ స్థానమునకు తీసుకువెళ్ళిన ఘనత స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారికే దక్కుతుందని, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నేను రాష్ట్రంలో అభిమానించి స్ఫూర్తిగా తీసుకునే నాయకుల్లో , చంద్రబాబు, స్పీకర్ కోడెల అని అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినపుడు డాక్టర్ కోడెల శివప్రసాదరావును కలవటానికి చాల ప్రయత్నించానని, నరసరావుపేట బహిరంగ సభలో ఆయన స్పీచ్, ఆయనకున్న ప్రజాదరణ చూసి తాను స్ఫూర్తి గా తీసుకున్నానన్నారు. మన రాష్ట్రం లో ఈ రోజు మహిళల్లో ఇంత చైతన్యం వచ్చి అన్ని రంగాల్లో ముందుకు వేలుతున్నారంటే అదంతా ఆయన కృషి అన్నారు. మహిళలకు ఇంటితో పాటు విద్యా, రాజకీయలలో రిజర్వేషన్తో పాటు రాష్ట్రంలో మహిళా విశ్వ విద్యాలయము ఏర్పాటు చేసిన ఘనత దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ హామీలన్ని సకాలంలో నెరవేరుస్తున్న ఘనత ప్రభుత్వానిదే అని మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబునాయుడుని ప్రతిపక్షనేత జగన్ కాల్చివేయాలన్న మాటలు తనను ఎంతగానో బాధించాయన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రవర్తనకు భవిష్యత్తులో ప్రజలే ఓట్ల రూపంలో సమాదానం చెప్తారని అయన అన్నారు. గతంలో రాష్ట్రంలో గ్రామంలోని ఏ రోడ్డుకు వెళ్ళినా మట్టి బురదతో ఉండేదని, నేడు ఈ ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎటు చూసినా సిమెంట్ రోడ్ల మయయ్యాన్నారు. రాష్ట్రం విడిపోయేనాటికి 16 వేల కోట్ల లోటు బడ్జెట్టులో ఉన్నా పంచాయితీ, స్మశానవాటికలు, అంగన్ వాడీ భవనాలు, సీసీ రోడ్లు, వంట గ్యాస్, పించన్లు, రేషన్ బియ్యం, ఉచిత విద్య, ఎన్టీఆర్ ఆరోగ్య రక్ష ఇలా సంక్షేమ పదకాలన్నీ నిర్విరామంగా అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, స్మశానవాటికల నిర్మాణంలో గిన్నీస్ రికార్డు సాధించిన స్పీకర్ గారు రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు. పట్టిసీమకు ప్రతిపక్షం అడుగడుగునా అడ్డుపడిందన్నారు. కానీ నేడు విశాఖ జిల్లాలో ఆరులక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతూ పంటలు సస్యశ్యామలంగా పండుతున్నాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం ప్రతిపక్షం అదేస్థాయిలో అడ్డుపడుతుందన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు పించను గపథకం ప్రవేశ పెట్టింది అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 200 రూపాయిల పించన్ ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారు. ఇప్పుడు 1000 రూపాయిల పించన్ ఇస్తున్న మనం గొప్పలు చెప్పుకోవాలా లేదా అని ప్రశ్నించారు. నేడు రాష్ట్రంలో చంద్రన్న భీమా వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడకుండా చంద్రబాబు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని అన్నారు.



వంతెన నిర్మాణానికి నిధులు...

ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కోడెల శివరామకృష్ణ వినతి మేరకు నరసరావుపేట సత్తెనపల్లి ప్రధాన రహదారిలో నసరరావుపేటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం వద్ద హైలెవెల్ వంతెన హైలెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈసందర్భంగా 267 డ్వాక్రా గ్రూపులకు బ్యాంకు లింకేజి క్రింద 10 కోట్ల 76 లక్షల రూపాయిలు, శ్రీనిధి క్రింద 79 గ్రూవులకు 5 కోట్ల 76 లక్షలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద 396 మందికి 1 కోటీ 68 లక్షలు, చంద్రన్న భీమా క్రింద 10 మంది లబ్దిదారులకు 26 లక్షల 15 వేల రూపాయిల చెక్కులను సభాపతి, మంత్రి చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా విదేశీ విద్యకు ఎంపికైన పేద ముస్లిం విద్యార్థినికి 10 లక్షల రూపాయిల చెక్కు, దుల్హన్ పథకం క్రింద 33 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికీ 55 వేల రూపాయిల చొప్పున 16 లక్షల 50 వేల రూపాయిలు, మౌజాం ఇమామ్ గౌరవ వేతనం క్రింద 32 మందికి 15 లక్షల 68 వేల రూపాయిలను అందించారు. అంతకముందు సత్తెనపల్లి మార్కెట్ యార్డులో రైతులకు భూసార పరిక్షా కేంద్రాన్ని పరిశీలించార, రైతులకు రాయితీపై విత్తనాలను అందజేశారు. ఈకార్యక్రమంలో స్పీకర్, మంత్రితో పాటుగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కోడెల శివరామ్ సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, రాష్ట్ర దివ్యాంగుల కమీషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, ఆర్డీఓ బి శ్రీనివాసరావు నాయకులు, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

నిలకడగా మంత్రి తుమ్మల ఆరోగ్యం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని యశోద ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చక్కగా కోలుకుంటున్నారని చెప్పారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. నిన్న స్వల్ప అస్వస్థతకు గురైన మంత్రి తుమ్మలను ఆయన కుటుంబ సభ్యులు సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించిన విషయం విదితమే.

తుమ్మలకు మంత్రి పరామర్శ

హైదరాబాద్, మేజర్న్యూస్: అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రి ఇంద్రకరణ్రెడ్డి పరామర్శించారు. శుక్రవారం తన నివాసంలో రక్తపు వాంతులు చేసుకున్న తుమ్మలను కుటుంబ సభ్యులు హుటాహుటిన యశోద ఆస్పత్రికి తరలించిన విషయం తెలిసిందే. పొట్టలో అల్సర్ వల్ల రక్తపు వాంతులు అవుతున్నట్టు గుర్తించిన వెద్యులు.. ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆస్పత్రికి వెళ్లిన ఇంద్రకరణ్రెడ్డి తుమ్మల ఆరోగ్య పరిస్థితిపై వెద్యులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని యశోద ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చక్కగా కోలుకుంటున్నారని చెప్పారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు.

ప్రకృతికూడా కరుణించని దుర్మార్గపు పాలన నీది : భూమన కరుణాకర్రెడ్డి



నంద్యాల, మేజర్న్యూస్ః చంద్రబాబు వస్తే కరువు వస్తుందనేది నానుడి అని, ప్రకృతి కూడా కరుణించని దుర్మార్గపు పాలన చంద్రబాబుది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్రెడ్డి ధ్వజమెత్తారు. రాజకీయాల్లో నైతిక విలువలకు వై.ఎస్.జగన్ అని పేర్కొన్నారు. అలాంటి వైఎస్ జగన్పై టీడీపీ నేతలు భూతాలు, ప్రేతాత్మలుగా మారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు పరిపాలన దుర్మార్గంగా ఉందని చెబితే అలా ఎందుకు అంటున్నారో అనే విషయం ఆలోచించుకోవాల్సిందిపోయి, ఆ దుర్మార్గపు పాలనను ఎండగట్టడానికి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేసిన ప్రయత్నాన్ని టీడీపీ నేతలు తప్పుబడుతున్నాయని మండిపడ్డారు. చంద్రబాబు పాలన నరకాసురుడి పాలనను గుర్తు చేస్తోందన్నారు. ఆయన పాలన రాక్షస పాలనకంటే దుర్మార్గంగా ఉందని దుయ్యబట్టారు. టీడీపీ భూతాలు ప్రేతాలుగా మారి రాష్ట్రంలో గగ్గోలు పుట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుది అబద్ధాల, మోసాల పరిపాలన అని, ఆయన తన మూడేళ్ల పాలనలో మూడు లక్షల కోట్ల అవినీతి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంతలకంటే దుర్మార్గుడు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు పాలన భూతాలకు స్వర్గధామంగా ఉంటే ప్రజలకు మాత్రం నరకంలాగా ఉందన్నారు.

తెలంగాణలో మాఫియాలరాజ్యం

బీజేపీ నేత కొలన్ శంకర్రెడ్డి



హైదరాబాద్, మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ఠంలో మాఫియాల రాజ్యం నడుస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, సింగిల్విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డ్రగ్స్ మాఫియా, ఇసుక మాఫియా, అక్రమ ఆయుధాల మాఫియాలు రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రాజ్యమేలుతోన్న మాఫియాలతో తెలంగాణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని శంకర్రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాఫియాముఠాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రం మాఫియాల చేతుల్లోకి వెళ్లి, శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఒక గ్యాంగ్స్టర్ హతమయ్యారని ప్రజలు సంతోషించేలోపుగానే అక్రమాయుధాలు కలిగిన ముఠాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని శంకర్రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అక్రమాయుధాల ముఠాల భరతం పట్టాలని కోరారు.

సినిమాల నుంచి వచ్చిన రోజా నా వస్త్రధారణపై మాట్లాడటం హాస్యాస్పదం



కర్నూల్,సూర్యప్రతినిధి: తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన రోజా విజ్ఞతకే వదిలేస్తున్నా మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం మంత్రి మాట్లాడుతూ సినిమాల నుంచి వచ్చిన రోజా తన వస్త్రధారణపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి అఖిలప్రియ విమర్శించారు. చక్రపాణిరెడ్డి వ్యాఖ్యలపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. తాను ఎవ్వరినీ రెచ్చగొట్టడం లేదని మంత్రి అఖిలప్రియ స్పష్టం చేశారు. నంద్యాల ఉపఎన్నికలు ప్రశాంతంగా జరగాలని కోరుకుంటున్నానని అఖిలప్రియ అన్నారు. తల్లిదండ్రుల బాటలోనే నడుస్తున్నానని అఖిలప్రియ చెప్పారు.

సెప్టెంబర్ 10న ఆరెకటికల చలో ఢిల్లీ



హైదరాబాద్, మేజర్న్యూస్ః ఆరె కటికల హక్కుల సాధనకోసం సెప్టెంబర్ 10 ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆరెకటిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్కార్ ఈశ్వర్ చౌదరి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలనే ప్రధాన డిమాండ్తో వారం రోజుల పాటు రిలే నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో ఆరె కటిక సామాజిక వర్గానికి ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు. గత 70 ఏళ్లుగా ఓటు వేసే యంత్రాలుగానే తమ సామాజిక వర్గాన్ని చూస్తున్నాయని, ఇక నైనా తమకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో 18లక్షల జనాభా కల్గిన తమ సామాజిక వర్గాన్ని విస్మరిస్తే.. ఆయా రాజకీయ పార్టీలకు తాము బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. అగ్రవర్ణ పాలకుల నిర్లక్ష్యం వల్ల జనాభాలో అత్యల్ప సంఖ్య కులాల వర్గాలు అత్యంత దౌర్భగ్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

'చిరు'తో ఎంపీ కవిత సెల్ఫీ



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ ఆవరణమంతా సందడిగా కనిపించింది. ఉల్లాసభరితంగా ఆహ్లాదకరంగా దర్శనం ఇచ్చింది. శనివారం పోలింగ్ నేపథ్యంలో ఓటు వేసేందుకు ఢిల్లీకి వచ్చిన తెలుగు ప్రాంతాల ఎంపీలు మరింత ఆకర్షణీయంగా కనిపించారు. తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఒకరినొకరు సరదాగా పలకరించుకున్నారు. వీరిలో ముఖ్యంగా టీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కవిత మరింత ఆకట్టుకున్నారు. తనకు ఎదురైన ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించి నమస్కారాలు చేస్తూ ముందుకు వెళ్లిన ఆమె కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు చిరంజీవితో సరదాగా కనిపించారు. ఆయనతో కలిసి సెల్ఫీ దిగారు. కవితతోపాటు ఇతర ఎంపీలు కూడా చిరుతో సెల్ఫీలు దిగారు. ఓటింగ్ అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల ప్రకారం బీజేపీ అభ్యర్థి వెంకయ్యనాయుడికే తాము ఓటు వేశామని చెప్పారు. ఇక ఎంపీ కవిత చిరంజీవితో కలిసి దిగిన సెల్ఫీని ట్విట్టర్లో పోస్ట్ చేస్తూ ఫ్యాన్ మూమెంట్ విత్ మెగాస్టార్ అంటూ ట్వీట్ చేశారు.

ఫాతిమా కళాశాల విద్యార్థులకు న్యాయం చేస్తాం



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : కడప ఫాతిమా కళాశాల వైద్య విద్యార్థులకు న్యాయం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధృఢ సంకల్పంతో కృషి చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. కళాశాల యాజమాన్యం, విద్యార్థులు వారి తల్లి తండ్రులతో కలసి మంత్రి కామినేని శ్రీనివాసరావు ఆంధ్ర ప్రదేశ్ భవన్ గుర జాడ సమావేశ మందిరంలో శనివారం పాత్రికేయులతో మాట్లాడారు. విద్యార్థులకు సంబందించిన అంశం కోర్టు నిర్ణయంపై ఆధారపడి ఉన్నందున న్యాయవాదులతో సంప్రదించి విద్యార్థులకు తగు న్యాయం చేకూరే విధంగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ఫాతిమా కళాశాల చైర్మన్ కరెస్పాండెంట్ జావేద్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయం చేకూర్చేందుకు యాజమాన్యం తమ వంతు తోడ్పాటును ఇస్తుందని, విద్యార్థులపై యాజమాన్యం పెట్టిన కేసులను ఉపసంహరించుకుంటుందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమస్య పరిష్కారానికి కళాశాల యాజమాన్యం విద్యార్థులతో కలసి న్యాయవాదుల ద్వారా కోర్టును ఆశ్రయించనున్నట్లు, ఇందుకు అయ్యే వ్యయాన్ని కళాశాల యాజమాన్యమే భరిస్తుందని జావేద్ చెప్పారు. విద్యార్థుల ప్రతినిధి మజీద్ మాట్లాడుతూ తమ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి కామినేని శ్రీనివాస రావు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్ళగా ముఖ్యమంత్రి వర్యుల సూచన మేంకు, కేంద్ర మంత్రులు వెంకయ్య నాయుడు, జెపి నడ్డా, వైద్య విద్యా మండలి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పలు దఫాలుగా వారితో చర్చిస్తూ తమ సమస్య పరిష్కారానికి మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస రావు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ కార్యాలయ ముట్టడికి యూత్ కాంగ్రెస్ ప్రయత్నం

హైదరాబాద్, మేజర్న్యూస్ : ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్గాంధీపై దాడిని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నగరంలోని బీజేపీ కార్యాలయం ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కొంతమంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, బీజేపీ కార్యాలయంలోకి చొచ్చుకువెళ్లేందుకు ప్రయత్నించారు. వార్ని పోలీసులు అడ్డుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్కుమార్యాదవ్ పిలుపు మేరకు పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్నేతలు, కార్యకర్తలు బీజేపీ కార్యాలయానికి చేరుకుని ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

హామీని నిలబెట్టుకున్నాం

- వీఓఏలకు ఏప్రిల్ నుండే రూ.3 వేల గౌరవవేతనం అమలు
- ప్రభుత్వ పథకాల లబ్ధి అందరికీ చేకూరేలా చూడండి
- మహిళా సంఘాల్లో 100 శాతం అక్షరాస్యతకు కృషిచేయండీ
- వీఓలకు నర్సరీల ఏర్పాటు ద్వారా ఆదాయం
- జూపల్లి కృష్ణారావు
- మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి కృతజ్ఞతలు తెలిపిన వీఓఏలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః విలేజ్ ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్ల కు (వీఏఓ) రూ.3 వేల గౌరవ వేతనం ఇస్తామన్న హామీని నిలుపుకున్నామని... వీఓఏలు కూడా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. వీఓఏలకు రూ.3 వేల గౌరవ వేతనాన్ని ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం ఓల్ట్ ఎమ్మెల్యే క్వాటర్స్లోని మంత్రి జూపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును వీఓఏలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ ఏడాది ఏప్రిల్ నుండే వీఓఏలకు 3 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వనున్నామన్నారు. గతంలో సీయం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మార్గదర్శకాలు విడుదల చేశామని... తెలంగాణ లోని 18 వేల 836 మంది లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రామాలలో మహిళా చైతన్యం తో పాటుసామాజిక రుగ్మతలు రూపుమాపడంలో, అక్షరాస్యత పెంచడంలో లు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. అలాగే ఉపాధి హామీ, హరిత హారం లాంటి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో విజయవంతం చేసేందుకు వీఓఏలు పనిచేయాలన్నారు. ఇప్పటివరకు వీఓ ల మీటింగ్లు ఏర్పాటు చేయడం, బుక్ కీపింగ్ చేయడమే వీఓఏల బాధ్యతగా ఉండేదని.. ఇకనుండి ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలోనూ బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లోని సభ్యులందరినీ అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు. అలాగే వీఓల ఆదాయాన్ని పెంచుకునేందుకు మార్గాలు అన్వేషించాలన్నారు. ఇందులో భాగంగా వీఓల ఆధ్వర్యంలో నర్సరీల ఏర్పాటుకు కూడా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో ఐదుగురు మృతి
- మృతుల్లో నలుగురు స్పెయిన్ దేశస్థులు
- ప్రమాదం పట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



చిత్తూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం యాతాల వంక సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. అనంతపురం నుంచి పుదుచ్చేరి వెళ్తున్న మినీ బస్సు రహదారిపై ఓ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కంటెనర్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు స్పెయిన్ దేశస్థులు, డ్రైవర్ మృతి చెందారు. కొందరు స్పెయిన్ దేశస్థులు తమ సొంత నిధులతో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ను ఏర్పాటు చేసి అనేక గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. వీరు అనంతవురంలో ఏర్పాటు చేసిన ఆర్డీటీ సెంటర్ను సందర్శించిన అనంతరం పాండిచ్చేరి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్సులో ప్రయాణిస్తున్న 9మంది స్పెయిన్ దేశస్థుల్లో నలుగురు చనిపోగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాతాల వంక సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్పెయిన్ దౌత్య కార్యాలయంతో సంప్రదించి మృతుల వివరాలను తెలుసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

వైద్యురాలు సూర్యకుమారి మిస్టరీ విషాదాంతం



విజయవాడ, సూర్య క్రైమ్ ప్రతినిధి : సంచలనం సృష్టించిన వైద్యురాలు సూర్యకుమారి అదృశ్యంపై నెలకొన్న ఉత్కంఠ చివరకు విషాదాంతంగా ముగిసింది. రైవస్ కాల్వలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఆమె మృతదేహాన్ని గుర్తించాయి. గతనెల 31న ఆమె అదృశ్యం కావడంతో ముమ్మర దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు శనివారం ఆమె బైక్ను గుర్తించారు. గాంధీ నగర్ సమీపంలోని రైవస్ కాల్వలో ద్విచక్ర వాహనాన్ని గుర్తించిన పోలీసులు సూర్యకుమారి కాల్వలో దూకి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాచర్ల పోలీసులు, ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సుమారు 13 కిలోమీటర్ల మేర ఉన్న ఆ కాల్వలో ముమ్మరంగా గాలించి సూర్యకుమారి మృతదేహాన్ని గుర్తించాయి.

నగల ఆధారంగా గుర్తింపు

కృష్ణా జిల్లా నిడమానూరు వైపు వెళ్లే కాల్వలో ఓ మృదేహాన్ని గుర్తించిన పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న సూర్యకుమారి కుటుంబ సభ్యులు నగల ఆధారంగా ఆమె మృతదేహాన్ని గుర్తించారు.

ప్రేమ వ్యవహారమే కారణమా

సూర్యకుమారి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేమ విఫలమైనందునే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం ఉన్న స్థితిని బట్టి సూర్యకుమారి నాలుగు రోజుల క్రితమే మృతిచెంది ఉంటుందని చెబుతున్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు విద్యాసాగర్తో ఆమెకు ఆరేళ్లుగా పరిచయం ఉంది. అతినికి వివాహం కావడంతో పెళ్లికి నిరాకరించడంతోనే మనస్థాపానికి గురై ఆమె రంగా వంతెన వద్ద దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని అంచనా వేస్తున్నారు. జగ్గయ్యపేటకు చెందిన సూర్యకుమారి కుటుంబం కర్ణాటకలో స్థిరపడింది. అయితే, ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆమె ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతంలో సేవలందించేందుకు ఆరు నెలల నుంచి విస్సన్నపేట క్లస్టర్ పరిధిలో తెల్లదేవరపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా పనిచేస్తున్నారు. గత నెల 31 నుంచి తమ కుమార్తె కన్పించడంలేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ దేశంలోని అత్యున్నత రాజ్యాంగ పదవులలో రెండవ స్థానంలో ఉన్న ఉప రాష్ట్రపతి పదవి కోసం శనివారం జరిగిన ఎన్నికలో అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అభ్యర్థి, తెలుగు తేజం ముప్పవరపు వెంకయ్య నాయుడు విజయం సాధించారు. ఈ ఎన్నికతో రెండు రాజ్యాంగ అత్యున్నత పదవులు భర్తీ అయినట్లు అయింది. ఇంతకు ముందు జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో ఎన్‌డిఎ నుంచి రామ్‌నాథ్ కోవింద్ విజయం సాధించి పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. ప్రతిపక్ష అభ్యర్థి, గాంధీజీ మనుమడు గోపాలకృష్ణ గాంధీపై భారీ ఆధిక్యంతో వెంకయ్య నాయుడు విజయం సాధించారు. ఈ ఎన్నికలో వెంకయ్య 516 వోట్లు సాధించగా గోపాలకృష్ణ గాంధీకి 244 వోట్లు వచ్చాయి. ప్రతిపక్ష అభ్యర్థిపై 272 వోట్ల తేడాతో వెంకయ్య జయభేరి మోగించినట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. 13వ ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఈ నెల 11న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ పదవీ కాలం 10తో ముగియనున్నది. ”

ఉప రాష్ట్రపతిగా తెలుగు తేజం

దేశంలోని అత్యున్నత రాజ్యాంగ పదవులలో రెండవ స్థానంలో ఉన్న ఉప రాష్ట్రపతి పదవి కోసం శనివారం జరిగిన ఎన్నికలో అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అభ్యర్థి, తెలుగు తేజం ముప్పవరపు వెంకయ్య నాయుడు విజయం సాధించారు. ఈ ఎన్నికతో రెండు రాజ్యాంగ అత్యున్నత పదవులు భర్తీ అయినట్లు అయింది. ఇంతకు ముందు జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో ఎన్‌డిఎ నుంచి రామ్‌నాథ్ కోవింద్ విజయం సాధించి పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. ప్రతిపక్ష అభ్యర్థి, గాంధీజీ మనుమడు గోపాలకృష్ణ గాంధీపై భారీ ఆధిక్యంతో వెంకయ్య నాయుడు విజయం సాధించారు. ఈ ఎన్నికలో వెంకయ్య 516 వోట్లు సాధించగా గోపాలకృష్ణ గాంధీకి 244 వోట్లు వచ్చాయి. ప్రతిపక్ష అభ్యర్థిపై 272 వోట్ల తేడాతో వెంకయ్య జయభేరి మోగించినట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. 13వ ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు ఈ నెల 11న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ పదవీ కాలం 10తో ముగియనున్నది. ఈ ఎన్నికకు ముందు వెంకయ్య నాయుడు వ్యక్తికి లేదా పార్టీకి వ్యతిరేకంగా తాను పోటీ చేయడం లేదని, కేవలం ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నానని చెప్పారు. తాను పార్టీలకు అతీతమైన వ్యక్తినని కూడా ఆయన చెప్పారు. ఒక రాజ్యసభ సభ్యుడే రాజ్యసభ ఛైర్మన్ కావడం ఇదే ప్రథమం. వెంకయ్య విజయంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా బిజెపి పాలిత, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. సమర్థుడికే పట్టం కట్టారని అంతా అభినందిస్తున్నారు.

వెంకయ్య నాయుడు 1942 జూలై 1న నెల్లూరు జిల్లాలోని చవటపాలెం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో రంగయ్య, రమణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన 1978లో తొలిసారిగా ఉదయగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. 1980 నుంచి శాసనసభలో బిజెపి శాసనసభా పక్ష నేతగా వ్యవహరించారు. 1983లో మళ్లీ అదే స్థానం నుంచి రెండవ పర్యాయం శాసనసభ్యుడుగా ఎన్నికై 1985 వరకు కొనసాగారు. వెంకయ్య నాయుడు 1996 నుంచి 2000 వరకు బిజెపి జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. 1998, 2004, 2010లో రాజ్యసభ ఎంపిగా పని చేశారు. 2002లో బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 2004 ఎన్నికల్లో ఓటమి తరువాత అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. 2014లో నరేంద్ర మోడీ మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలు చేపట్టారు. దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధిలో వెంకయ్య నాయుడు కీలక పాత్ర పోషించారు. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తొలి తెలుగు వ్యక్తిగా వెంకయ్య నాయుడు నిలిచారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన వెంకయ్య నాయుడి ప్రస్థానమంతా చాలా ఆసక్తిగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆయనకు ఆభరణం మాట. చక్కటి మాటలతో ఆయన ఎవరినైనా మంత్రముగ్ధులను చేయగలరు. ఏ అంశాన్నయినా విశ్లేషించగలరు. విద్యార్థి దశ నుంచి తనలో మొలకెత్తిన నాయకత్వ లక్షణాలను పొదివిపట్టుకున్న ఆయన అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే రెండవ అత్యున్నత పదవిని అందుకున్నారు. సొంత ప్రతిభతో పాటు తాను ఎంతో నమ్ముకున్న పార్టీని చివరి వరకు అంటిపెట్టుకునే ఉన్నందుకే ఆయనను ఈ అదృష్టం దక్కిందని చెప్పాలి.

ప్రతికూల పరిస్థితులను సైతం తనకు అనుకూలంగా మార్చుకునే వెంకయ్య నాయుడు రాజకీయాల్లో అజాత శత్రువనే చెప్పాలి. సమయస్ఫూర్తి, వాగ్ధాటి ఆయన సొంతం. లౌక్యం, మాటకారితనం, కష్టపడి పని చేసే తత్వం ఆయనను ఈ స్థాయికి తీసుకువెళ్లాయి. విశాఖపట్నంలో న్యాయవాద విద్య అభ్యసించేటప్పుడు జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొని విద్యార్థి నేతగా మారారు. ఉద్యమంలో అరెస్టయి తొలిసారి జైలుకు వెళ్లిన ఆయన తరువాత జయప్రకాశ్ నారాయణ్ (జెపి) ప్రారంభించిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలో విద్యార్థి సంఘర్షణ సమితి పేరుతో కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి జైలుకు వెళ్లారు. తొలిసారి 1977లో జనతా పార్టీ తరపున ఒంగోలు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1978లో ఇందిర ప్రభావం తీవ్రంగా ఉన్న రోజుల్లోనే ఆయన నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి గెలుపొందారు. ఎన్టీఆర్ హయంలో కూడా రెండవసారి విజయం సాధించారు. 1987 డిసెంబర్ 31 నుంచి నాలుగు రోజుల పాటు విజయవాడలో జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో 45 నిమిషాల పాటు వెంకయ్య చేసిన ప్రసంగం నాటి అగ్ర నేతలు ఎబి వాజ్‌పేయి, ఎల్‌కె అద్వానీలను అమితంగా ఆకర్షించింది. దీనితో ఆయనకు జాతీయ రాజకీయాల్లో ప్రవేశం దొరికినట్లయింది. ఆ తరువాత ఆయన జాతీయ నేతగా వివిధ పదవులు నిర్వహించారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు బిజెపి జాతీయ అధ్యక్షుడిగా పని చేశారు. వాస్తవానికి ఆయనకు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవాలనే ఆలోచన లేదు. ఆయన అదే మాటను ఇప్పటికి చాలా సార్లు చెప్పారు కూడా. పార్టీలోను, ప్రభుత్వంలోను తాను ఇప్పటికే చాలా పదవులు చేపట్టానని, తనకు పదవులపై ఆశ లేదని, కాని క్రియాశీలక రాజకీయాలలో కొనసాగాలని అనుకుంటున్నానని వెంకయ్య పదే పదే చెప్పారు కూడా. కాని ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్ షా ఒత్తిడితో ఆయన ఈ పదవి చేపట్టడానికి అంగీకరించారు.

తాజా ఎన్నికతో వెంకయ్య నాయుడు దక్షిణాది నుంచి ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన ఏడవ ప్రముఖుడు అయ్యారు. ఇంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వివి గిరి, బిడి జత్తి, ఆర్ వెంకటరామన్, కెఆర్ నారాయణన్ ఈ పదవిని నిర్వహించారు. ఉప రాష్ట్రపతే పార్లమెంట్ ఎగువ సభ రాజ్యసభకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. వాస్తవానికి వెంకయ్య నాయుడు నేపథ్యం బిజెపి అయినప్పటికీ ఆయనకు వివాదరహితునిగా పేరు ఉన్నది. వెంకయ్య నాయుడు అన్ని పార్టీలతో సత్సంబంధాలు ఉన్న నేత. ఈ దృష్ట్యా వెంకయ్య నాయుడు సంక్లిష్ట సమయాలలో రాజ్యసభలో కార్యకలాపాలు సాఫీగా సాగేలా చూడగలరని నమ్మవచ్చు.

భారతదేశంలో బతకలేమా ?

కె. బాలేశ్వర్‌రావు : 9440009471

- అంతర్జాతీయ కార్మిక చట్టాలు పనిచేయవు ?
- జైల్లో వేస్తారని భయం భయంతో మానసిక క్షోభ
- ఇంకెంత కాలం బానిస బతుకులు
- ఇంకెన్నీ సంవత్సరాలు పరాయి దేశంలో బ్రతకాలి
- ఎండమావులు అవుతున్న వలస బతుకులు

తెలంగాణ పల్లెల్లో... బ్రతుకుదెరువుకరు వయ్యింది... సహజ సంపదలు... భూసంస్కరణ చట్టాలు... ఆదివాసీ చట్టాలు... పంచవర్ష ప్రణాళికలు.. గరీబి హటావో... దళితులకు మూడెకరాల భూమి... ఎన్ని అమలు పర్చినా... సామాన్య ప్రజల జీవితంలో చెప్పుకోదగ్గ మార్పు రాలేదు..? ఏ పల్లెకు వెళ్ళి చూసినా... దాదాపు 60 నుంచి 70 శాతం వలసలే... పట్టణాల వలసలు... గల్ఫ్ దేశాలకు వలసలే ప్రథమ స్థానంలో నిలిచింది. వీటన్నింటిని మించి బ్రతకడం కోసం మౌళిక సదుపాయాలు కల్పించాలి. కావాల్సిన సాగు నీరు... పండించిన పంటకు గిట్టుబాటు ధర... కాయిలా పడిన పరిశ్రమలు పునఃరుద్ధరించడం వల్ల ఉపాధి లభిస్తే ఆత్మహత్యలు... వలసలు ఆగుతాయి. కాని పాలకులు ఆ దిశలో ఆలోచించడం లేదు. వారిలో చిత్తశుద్ధి కరువయ్యింది... బతుకు తెరువుకోసం గల్ఫ్ దేశాలకు వలసవెళ్లిన వారు అక్కడ అనేక కష్టాలు పడి మరణిస్తుంటే కనీసం శవాలు కూడా దేశానికి తిరిగి రావడం లేదు. శవాలను తెచ్చుకునేందుకు ఇక్కడున్నోల్లు కూడా చావాల్సిన పరిస్థితి నెలకొంది. మెదక్ మండలం బూర్గుపల్లి గ్రామంలో అరవై రోజుల క్రితం సౌదీ అరేబియాలో మరణించిన మర్కిలి పోచయ్య శవం కోసం ఆ కుటుంబం తల్లడిల్లిపోతుంది. ఇలాంటి మర్కిలి పోచయ్యలు ఎంతో మంది ఏడారి దేశంలో పడరాని పాట్లు పడుతూ చచ్చిపోతున్నారు. ఈ

పల్లెల్లో ఒకప్పుడు మంచిగా బతికింద్రు... భూమి ఉన్న లేకున్నా... ఆ సంపద అందరిది అయ్యింది. 1991 లో వచ్చిన నూతన ఆర్థిక విధానాల ఫలితంగా అప్పటి వరకు అరకొరకగా సాగుతున్న కులవృత్తులు, కుటీర పరిశ్రమలు, వ్యవసాయ రంగం మీద ఆధార పడి బతుకుతున్న ప్రజలను రెక్కలు విడిచి అడుకున్నేలా చేసింది. భూమికి సాగునీరు లేకపోవడం, నిరుద్యోగం వల్ల తాము పుట్టి పెరిగిన ప్రాంతాల్లో నుండి ముఖ్యంగా మెదక్ జిల్లా నుండి వేలాది మంది ముంబాయి, షోలాపూర్, భీవండి, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలకు వలస వెళ్ళారు. అలాగే గల్ఫ్ దేశాలకు కూడా వలస పోయే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ అంతటా ఇదే పరిస్థితి నెలకొంది.

ఏజెంట్ల మోసాలు : గల్ఫ్ దేశాలకు పంపిస్తామని ఏజెంట్లు ఆశ చూపి... అక్కడ నెలకు యాభై వేల నుండి లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చని మాయా మాటలు చెప్పి... విజిటింగ్ వీసాకు 2 నుంచి 3 లక్షల వరకు, కంపెనీ వీసా అయితే 5 లక్షలకు పైగానే ముందు వసూళ్ళు చేస్తున్నారు. ముందు



డబ్బులు ఇచ్చి... వాళ్ళ చుట్టూ తిరిగి మోసపోయిన వారు ఎందరో ఉన్నారు. ఒకవేళ అన్ని అనుకూలించి వెలితే అక్కడ దిగిన తర్వాత వచ్చింది విజిటింగ్ వీసా అని తెలుస్తుంది. దాంతో షాక్ కు గరువుతున్నారు. మానసిక ఒత్తడిలకు లోనవుతున్నారు. వచ్చే ముందు తమ ఊర్లో ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పు గుర్తుకు వచ్చి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూ... ఇంటికి వెలితే అప్పులు, భార్యా పిల్లలను పోషించుకోలేమని... రోధి స్తూ అక్కడ పోలీసు అధికారుల కంట పడకుండా దూరప్రాంతాల్లో భయం భయంగా బతుకుల్ని అడ్డా కూలీలుగా పనిచేస్తున్నారు. పనిచేసే క్రమంలో జరు గుతున్న ప్రమాదాలకు, అసాధ్య మరణాలకు అక్కడి ప్రభుత్వం, కాంట్రాక్టర్లు (కపిల్) బాధ్యత వహించడం లేదు. తోటి స్నేహితులు, బంధువులు ప్రమాదం జరిగి రక్తం మడుగుల్లో పడి ఉన్న వాళ్ళను ఆసుపత్రికి తీసుకువెళ్ళే పరిస్థితి లేదు... ఎందుకంటే వారు వీసా అనుమతి లేకుండా ఉండడమే కాకుండా... కాలపరిమితి ముగిసిపోవడంతో... గోరమైన దుస్థితి దాపురిస్తా ఉంది. ఎక్కువ మాట్లాడితే జైల్లో వేస్తారని... బహిరంగ శిక్షలు వేస్తారని... అక్కడి నుంచి వీలైనంత తొరగా వెళ్ళిపోయి హృదయ విధారమైన పరిస్థితులను ఎన్నింటినో అక్కడ భారతీయులు చవిచూస్తా ఉన్నారు.

అంతా మోసమే...? : కంపెనీ వీసా మీదా వెళ్ళే వారు అక్కడికి వెళ్ళే దాకా వారు ఏం పని చేయాలో చెప్పరు? జీతం వివరాలు చెప్పరు? తీరా అక్కడికి వెళ్ళిన తర్వాతా వాళ్ళు చేసే పనికి వాళ్ళకు అందుతున్న జీతాలకు సంబంధం ఉండదు రోజుకు 12 గంటలు యాభై నుండి 60 డిగ్రి సెంటిగ్రేడ్‌ల ఎండ వేడి మీదా పనిచేస్తూ వాళ్ళకు అందుతున్నది 10 నుంచి 15 వేల రూపాయలు మాత్రమే.



ఏడారిలో... మండుటెండల్లో... గొర్ల కాపరులు

దుబాయ్ లో ఏసి ల కింద పని... మంచి జీతం... హ్యాపిగా ఉంటుందని... గల్ఫ్ దేశాలు పోయినా మనోళ్ళ బ్రతుకులు చాలా దుర్భరంగా ఉంటున్నాయి. కొద్ది మంది అయితే ఏడారి ప్రాంతంలో గొర్లు, ఒంటెలకు కాపరులుగా పనిచేస్తా ఉన్నారు. వారికి నెల, రెండు నెలల వరకు మనుషులకు ఎటువంటి సంబంధం లేని స్థలాల్లో ఉంచుతారు. వారికి రోజు ఆహారం కింద రొట్టేలు, 2 కర్జూర పండ్లు, మూడు రోజులకు సరిపడే విధంగా ఒకేసారి ఇసారు. దేశం కాని దేశంలో మనుషులకు సంబంధం లేకుండా మానసిక వేధనను ఎంతో మంది అనుభవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది వలస పోయారు. మరికొన్ని చోట్ల నుండి స్త్రీలు వెలుతున్నారు. వారు అక్కడ సెక్స్ వర్కర్‌లుగా మారిపోయే దౌర్భాగ్యమైన పరిస్థితి ఉందని... రియాద్ లో ఉన్న తొగర పౌల్ "మేజర్‌న్యూస్ ప్రతినిధి" తో వాపోయాడు.

చచ్చిపోయినా చట్టం పనిచేయదు

గల్ఫ్ దేశంలో కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు... మరణించినప్పుడు.. అంతర్జాతీయ కార్మిక చట్టం ప్రకారం నడుచుకోవడం లేదు.. చాలా చోట్ల భవన నిర్మాణ రంగంలో టవర్స్ కన్‌స్ట్రక్షన్స్ లో మన ప్రాంత కార్మికులే పనిచేస్తా ఉన్నారు. ప్రమాదవశాత్తు పడిచనిపోయిన ఏలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. వాళ్ల భాష అరబీ నేర్చుకొని మాట్లాడిన మానవత్వంతో మాట్లాడిన పాపాన పోవడం లేదు. కంపెనీలో కార్మికుడిగా పనిచేసి చచ్చిపోయినా కనీస బాధ్యత వహించడం లేదు. కాగా డెత్‌క్లియరెన్స్ కోసం భారత్ ఎంబేసి లో అప్లికేషన్ పెట్టుకున్నా నెలల తరబడి అతీగతీ లేకుండా పోతా ఉంది. ఆ దేశంలో కార్మికులుగా పనిచేసి ప్రమాదవశాత్తు చనిపోయినా, రోడ్డు ప్రమాదంలో చనిపోయినా.. అక్కడి ప్రభుత్వం చనిపోయిన వారి మృతదేహాలను స్వగ్రామాలకు పంపకుండా... గుర్తుతెలియని శవాలు అని చెప్పి, రెండు నెలల వరకు సంబంధీకులు ఎవ్వరు రాకపోతే... అక్కడి పోలీసులే ఖననం చేస్తా ఉన్నారు. అది చూసిన తోటి కార్మికులు మానవతా దృక్పథంతో సాయం చేసి కొందరి మృతదేహాలను వారివారి సొంత గ్రామాలకు చేరదీస్తా ఉన్నారు. కాగా వీసా కాలం పరిమితిని ముగిసిన వారిని పంపించడాన్నికి ప్రతి ఐదు, ఆరు సంవత్సరాల కొకసారి అక్కడి ప్రభుత్వాలు "ఔట్" ప్రకటిస్తాయి. ఆ విధంగా ఇటీవల దుబాయ్ ప్రభుత్వం "ఔట్" ప్రకటించింది. అది అక్కడి చట్ట వ్యతిరేఖంగా ఉంటున్న వాళ్ళు ఏలాంటి జైలు శిక్ష లేకుండా వారివారి దేశాలకు వెళ్ళడాన్నికి అక్కడి ప్రభుత్వం కల్పిస్తున్న క్షమాభిక్ష... కాగా వేలాది మంది విజిట్ వీసాపై పనిచేస్తున్న వాళ్ళు ఈ వార్త విని తీసుకువచ్చిన అప్పు తీరక మానసికంగా కృంగిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు లక్ష మంది వరకు వెళ్ళినట్టు తెలిసింది. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ కు చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారు... ఒకే గదిలో 10 నుంచి 20 మందికి పైగా నివసిస్తా ఉన్నారు. గల్ఫ్ దేశాల్లో ఎంబెసీలు నామమాత్రంగానే పనిచేస్తా ఉన్నాయి... భారతీయులు అన్యాయం గురించి ప్రశ్నించడం వారి తరం కావడం లేదు...? రెండు, మూడు నెలలు పనిచేసిన డబ్బులతో టికెట్ కొనుక్కొని ఇంటికి వస్తే ఇంట్లో బాధ చూసి తట్టుకోలేక నెల రోజుల వ్యవధిలోనే చనిపోయిన వారు కోకొల్లలు...

చిన్నాభిన్నం అవుతున్న కుటుంభాలు

ఉన్న పల్లెలో సంవత్సరాల తరబడి ఉపాధి లేక... కుటుంభ పోషణ భారమై ఇతర దేశాలకు వలస వెళ్ళి... చేసిన అప్పు తీరేదాకా అక్కడే అష్ట కష్టాలు పడుతూ ఉండి... చేతులో కొంత డబ్బు పోగుచేసుకొని తిరిగి స్వగ్రా మం వచ్చే సరికి కుటుంభ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్న పరిస్థితి ప్రతి గ్రామం లోనూ ఉంది. గల్ఫ్ దేశాల నుంచి తిరిగి వచ్చిన బాధితులు స్వగ్రామంలో ఉన్న



భూములకు నీరు ఉండి... పంట పండి గిట్టుబాటు ధర వస్తే... ఉపాధి లభిస్తే... పరాయిదేశాలకు వెళ్ళి భానిస బ్రతుకులు బతకాల్సిన అవసరం ఏముంటుంది.

కులవృత్తులను కాపాడుతున్న ప్రభుత్వం

డాక్టర్ ఎండ్ల నాగేశ్వరరావు : 9440194660

- గొర్రెలతో ఆర్థికాభివృద్ధి
- కోటిన్నర గొర్రెల పంపిణీ ప్రారంభం
- ప్రతి లబ్ధిదారునికి లక్ష 25 వేలు
- గొర్రె మాంసానికి మంచి డిమాండ్
- గొల్లకుర్మలకు భరోసా

ప్రపంచీకరణ ప్రభావంతో అంతరించిపోయిన కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధన్యత కల్పిస్తున్నది. ఎన్నో ఏళ్ళుగా తమ జీవనాధారమైన కులవృత్తులపై ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో వేల సంవత్సరాల నుండి గొర్రెలు మేకలు పెంపకం ఒక వృత్తిగా కొనసాగుతుంది. ప్రతి గ్రామంలో ఈ వృత్తిని 80 శాతం పైగా యాదవ గొల్ల కురుమలకు చెందిన వారు మాత్రమే ఇందులో కొనసాగుతున్నారు. ఈ కులాలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి యాదవ వ్యక్తికి 75 శాతం సబ్సిడీతో 21 గొర్రెలు పంపిణి చేసే కార్యక్రమం మొదలుపెట్టింది ప్రభుత్వం. ఈ పథకం యాదవులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వం 7,24,890 మంది లబ్దిదారులను గుర్తించింది. వీరికి ఈ రెండేళ్ళ కాలంలో 1.52 కోట్ల గొర్రెలను పంపిణి చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 3,62,445 మందికి గొర్రెలను పంపిణి చేయనుంది. ఈ మొత్తం గొర్రెల పంపిణికి అయ్యే ఖర్చు 9011.12 కోట్లు అవుతున్నాయి. వీటిలో ప్రభుత్వం సబ్సిడీగా చెల్లించేది 6758.34 కోట్లు కాగా లబ్దిదారులు చెల్లించేవి 2252.78 కోట్ల రూపాయలు. ఒక్కొ లబ్దిదారునికి గొర్రెల పేరున ఇచ్చే విలువ 1 లక్ష 25 వేలు. ఇందులో లబ్దిదారుడు 31,250 చెల్లిస్తుండగా ప్రభుత్వం 93,750 భరిస్తుంది. ఈ గొర్రెల పంపిణికి ఇప్పటికీ ప్రభుత్వం ఆయా జిల్లా కేంద్రాలకు 700 కోట్లు విడుదల చేసింది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 1,28,35,761 గొర్రెలు, మేకలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్నటువంటి 1.25 కోట్ల గొర్రెలతో దేశంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉండబోతుంది. దీనిద్వారా ఎంతోమంది ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంది. గొర్రెల పెంపకంతో మాంసాహారం ఉత్పత్తి పెరిగే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశం నుండి ఇతర దేశాలకు వెళ్ళే మాంసానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ కలిగి ఉన్నది. మొత్తం మాంసం ఎగుమతుల్లో గొర్రెలది 5 శాతం కాగా మేకలది పదిశాతం మాత్రమే. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 2015-16 లో 31.84 టన్నుల గొర్రెల మేకల మాంసం విదేశాలకు వెళ్ళగా 2016-17 లో 238 టన్నులకు చేరింది. దీనిద్వారా సుమారు 8.99 కోట్ల ఆదాయం వచ్చినట్లు భారత వ్యవసాయ, శుద్ధిచేసిన ఆహారుత్పత్తుల ఎగుమతి మండలి తన తాజా నివేదికలో పేర్కొంది. అయితే తెలంగాణ ప్రభుత్వం పంపిణి చేస్తున్న గొర్రెల ద్వారా ఇక మన రాష్ట్రం నుండి కూడా భారీస్థాయిలోనే మాంసాహార ఉత్పత్తి జరిగే అవకాశం ఉంది. దీని ద్వారా ఇటు ప్రభుత్వానికి మరియు యాదవులకు ఆర్థికంగా లబ్ధిచేరనుంది. గొర్రెల పంపిణి పేద యాదవులు ఒక వరంగా భావించాలి. ప్రస్తుతం ఒక్క గొర్రె కొనుగోలు ధర ఐదువేలు ఉంటుంది. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 21 గొర్రెలు ఇస్తుంది. వీటిని తగు జాగ్రత్తలు పాటించి కాపాడుకోగలిగితే గొర్రెలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా రెండుసంవత్సరాల కాలంలో ఒక్కో గొర్రె కనీసం మూడు ఈతలు ఈనే అవకాశం ఉంది.



చరిత్రలో ఈరోజు

ఆగస్టు 6

జననాలు

1890: మల్లెల దావీదు, తెలుగు క్రైస్తవ కీర్తనాకారుడు.
1912: కొత్త రఘురామయ్య, కేంద్ర మాజీ మంత్రి
1943: కె.శివారెడ్డి, సుప్రసిద్ధ వచన కవి, అభ్యుదయ కవి,
1881: అలెగ్జాండర్ ఫ్లెమింగ్, పెన్సిలిన్ కనిపెట్టిన శాస్త్రవేత్త.
1809: అల్ఫ్రెడ్ టెన్నిసన్, ఆంగ్ల కవి.
1931: పేరాల పుల్లమాంబ, రచయిత్రి


మరణాలు

1925: సురేంద్రనాథ్ బెనర్జీ, భారత జాతీయోద్యమ నాయకుడు.

పేరాల పుల్లమాంబ


పేరాల పుల్లమాంబ గారు రచయిత్రి మరియు స్త్రీల సాహిత్య వేదిక స్థాపకురాలు. ఈమె బాపట్లలో 1931 ఆగస్టు 6వ తేదీన జన్మించారు. ఎం.ఎ. చేసి 1958లో రాజమండ్రిలోని ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకు రాలిగా చేరి 1989లో కడపలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పల్‌గా పదవీవిరమణ చేశారు. మల్లంపల్లి శర్మయ్య శిష్యరికంలో సంస్కృ తం నేర్చుకుని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, కనపర్తి వరలక్ష్మి, నాయని కృష్ణమూర్తి, తురగా జానకిరాణి, పేరాల భరతశర్మ, పిల్లుట్ల హనుమం తరావు వంటి ప్రముఖ రచయితలతో కలిసి రచనలు చేశారు. మనము మన మనస్సు, సమస్యలను ఎదుర్కోండి, ది రెడ్ అనే ఆంగ్ల కథలను తెలుగులో అనువదించారు. శ్రీశ్రీ సాహిత్యంలోని సాంప్రదాయం, చలం స్త్రీలకు చేసిన మేలు, విశ్వనాథ రచన శిల్పం వంటి రచనలు రాశారు.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్



పెన్సిలిన్ ఇంజక్షన్ పేరు విననివారు ఉండరు. సర్వ రోగ నివారిణిగా పెన్సిలిన్ను ఇప్పటికీ తిరుగేలేదు. ఇట్టి పెన్సిలిన్‌ను కనుగొన్నవాడు అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగష్టు 6, 1881-మార్చి 11, 1955). 1928లో ఈ బాక్టీరి యాలజిస్టు పెన్సిలిన్ కనుక్కొని లోకానికి గొప్ప ఉపకారం చేసిన వాడయ్యాడు. ఈయన స్కాట్లండుకు చెందినవాడు. లండనులోని మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. అక్కడే కొంతకాలం పాటు బాక్టీరియా లను నిరోధించే పదార్థాలపై పరిశోధనలు చేశాడు. అక్కడ నుంచే ఆర్మీ మెడికల్ కార్ప్‌కి వెళ్లి, మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918లో మళ్ళీ సెయింట్ మేరీ మెడి కల్ కాలేజీకి వచ్చి వేశాడు. ఆంటీ బయాటిక్స్ మీద పరిశోధనలు మాత్రం విడువకుండా చేసేవాడు. ఫలితంగా 1928లో పెన్సిలిన్‌ను రూపొందించగలిగాడు.

ఆల్ఫ్రెడ్ టెన్నిసన్



అల్ఫ్రెడ్ టెన్నిసన్ (ఆగష్టు 6, 1809 - అక్టోబరు 6, 1892) బ్రిటన్‌కు చెందిన అత్యంత ప్రసిద్ధి చెందిన ఆంగ్ల కవి. ఆంగ్ల భాషలో షేక్స్‌పియర్ తరువాత ఎక్కువగా ఉదహరించబడిన వ్యక్తి టెన్నిసనే.1 టెన్నిసన్ రచనలు ఎక్కువగా సంప్రదాయ పౌరాణిక విషయాలపై వ్రాసినవి. ఇన్ మెమోరియం అనేది ఒక్కటి మాత్రం ఈ కోవకు చెందనటువంటి రచన. ఇన్ మెమోరియాన్ని సెరిబ్రల్ హేమరేజ్ కారణంగా మరణించిన అతని స్నేహితుడు మరియు సోదరికి కాబోయే భర్త అయిన ఆర్థర్ హాలమ్ స్మృతి చిహ్నంగా వ్రాసినాడు. ఐడిల్స్ ఆఫ్ ద కింగ్ అనునది టెన్నిసన్ రచనలలో బహు ఖ్యాతి వహించినటువంటిది. ఇందులోని కవితలన్నీ కింగ్ ఆర్థర్ కథలే! ఈ సంపుటిని విక్టోరియా రాణి భర్త అయిన అల్బర్ట్ రాకుమారునికి అంకితమిచ్చాడు. టెన్నిసన్ నాటకాలు కూడా వ్రాయడానికి ప్రయత్నించాడు కానీ ఇతను వ్రాసిన నాటకాలు తన జీవితకాలములో కూడా అంతగా ఆదరణ పొందలేదు. టెన్నిసన్ నిష్పాదించిన (లేదా వ్రాసిన) చాలా పంక్తులు ఆంగ్ల భాషలో సాధారణ వాడుకలుగా స్థిరపడినాయి.



జియో ఫోన్‌కు వాట్సాప్ ప్రత్యేక వెర్షన్?

న్యూఢిల్లీ : జియో నుంచి ఫీచర్ ఫోన్ వస్తుండడంతో చాలా మంది దాని పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే, ప్రకటన వెలువడిన నాటితో పోలిస్తే ప్రస్తుతం దానిపై అంతకంతకూ ఆసక్తి తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. నెట్ బ్రౌజింగ్, ఫోన్ కాల్స్ అందుబాటులో ఉండే ఈ ఫోన్‌లో అందరికీ చేరువైన వాట్సాప్, ఫేస్‌బుక్ యాప్స్ లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం. దీనితో జియో ఆ దిశగా దృష్టి సారించింది. కొత్తగా తీసుకువస్తున్న జియో ఫోన్‌లో పని చేసే విధంగా వాట్సాప్ కొత్త వెర్షన్‌ను తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం జియో తీసుకువస్తున్న ఒఎస్‌లో వాట్సాప్ వినియోగించే అవకాశం లేదు. దీనితో ఈ ఫోన్‌లోనూ వాట్సాప్ పని చేసే విధంగా కొత్త వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందు కోసం జియో ఫేస్‌బుక్‌తో సంప్రదింపులు జరుపుతోంది. అయితే, ఈ చర్చలు ప్రస్తుతం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని, సాంకేతికంగా ఇది ఒక సవాల్ అని జియోకు చెందిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలో తీసుకురాబోయే జియో ఫోన్‌లో వినియోగదారులకు కావలసిన అన్ని ప్రాథమిక ఫీచర్లు అందుబాటులోకి రానున్నాయి. మరొక వైపు ఈ ఫోన్‌కు సంస్థ ఈ నెల 15 నుంచి బీటా టెస్టింగ్ నిర్వహించనున్నది. సంస్థ 24 నుంచి ప్రీ బుకింగ్స్ ప్రారంభించి సెప్టెంబర్‌లో పూర్తి స్థాయిలో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానున్నది.

'రూటు' దేలిన నేరగాళ్లు

- అటు సైబర్ నేరాలు ఇటు హ్యాకింగ్‌లు
- ఆన్‌లైన్‌లలో అనర్థాలపై అప్రమత్తత ఏదీ?
- ఏటా 40 శాతం నేరాలు పెరుగుతున్న వైనం
- ఆన్‌లైన్ వ్యాపారం పేరిట భారీగా మోసాలు



హైదరాబాద్,(న్యూస్-నెట్‌వర్క్)ః దేశంలో సైబర్ నేరాలు ఏటా 40 శాతం పెరుగుతున్నట్టు అధికారులు అంచనా వేశారు. గత రెండు మూడేళ్లుగా నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందని వారు చెబుతున్నారు. సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిపోర్టింగ్ మెకానిజమ్ లేకపోవడం, సైబర్ నేరాలను గుర్తించే మెకానిజం లేక పోవడమే ఇందుకు కారణమని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. అలాగే టెక్నాలజీ రంగంలో పెరుగుతున్న అభివృద్ధి ఓవైపు చాలెంజ్ చేస్తుండగా మరో వైపు ప్రజల్లో అవగాహన లేమి కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. ఒకప్పుడు ఒకే ఊరిలో తరచూ వరుస దొంగతనాలు జరిగితే దొంగలు బాబోయ్ దొంగలు అంటూ బెంబేలెత్తిపోయేవారు. అలాగే ఇటీవల కాలంలో దేశంలో సైబర్ నేరాలను పరిశీలిస్తే హ్యాకర్లు బాబోయ్ హ్యాకర్లు అనక తప్పేలా లేదు. నేరస్తులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మోసాలకు పాల్పడుతున్నారు. కంప్యూటర్ యుగంలో సైలెంట్ సైబర్ నేరాలు చోటు చేసుకుంటున్నాయి. కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక విప్లవంలో చోరమహాశయులు కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. వెరసి విలువైన సమాచారం, కీలకమైన రహస్యాలను చేజిక్కించేకునేందుకు వెబ్‌సైట్లలోకి చొరబడుతున్నారు. ఇటీవల కాలంలో ప్రముఖ కంపెనీలకు చెందిన పేరుతో లక్షలాది రూపాయలు హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు దండుకున్న విషయం విధితమే. పేరుగాంచిన కంపెనీల పేర్లను తారుమారు చేసి నిరుద్యోగులను నిలువునా మోసగించారు. ఇటీవల కాలంలో ఆ ఆర్మీ అధికారికి ఫేస్‌బుక్ ద్వారా ఓ యువతి వలవేసి దేశానికి చెందిన సైనిక రహస్యాలను దక్కించుకునే యత్నాలు చేసిన విషయం తెలిసిందే. ఇలా దేశం లోని కీలక వెబ్‌సైట్లకు హ్యాకర్ల నుంచి ముప్పు పొంచివుంది. ఈ నేపథ్యంలో దేశంలోని కీలక వెబ్‌సైట్లను కష్టకాలం వచ్చిపడింది. ఉగ్రవాదులు వెబ్‌సైట్లపై దాడీ ప్రారంభించారు. హ్యాకర్లను రంగంలోకి దింపారు. బాంబు దాడులే కాదు, కిడ్నాప్‌లు, హత్యలు కాల్పులకు తెగబడటం సారధారణ విషయం. అయితే భారతదేశ ఐటి రంగంపై యుద్ధం చేయడం మాత్రం ప్రత్యేక విషయం. భారత్ వెబ్‌సైట్లలోనికి అక్రమంగా చొరబడి అక్కడి విషయాలను సంగ్రహించడమే కాకుండా అందులో అనసవరపు విషయాలను జొప్పిస్తున్నారు. ఇలాంటి హ్యాకింగ్‌తో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాగా హ్యాకింగ్ బెడద అన్నది భారతదేశంలోనే కాదు అగ్రదేశాలల్లో సైతం హ్యాకింగ్ బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కీలకమైన సైనిక దళాలు, దేశ భద్రత వంటి కీలకమైన అంశాలకు సంబంధించిన ముఖ్య రహస్యాలను హ్యాకర్లు తస్కరించడం జరుగుతోంది. హ్యాకింగ్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ హ్యాకర్లు మరింత రెచ్చిపోతున్నారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హ్యాకింగ్‌కు పాల్పడుతూనే వున్నారు. గతంలో కంప్యూటర్ వినియోగించే సమయంలో రక్షణ కోసం వాడే పాస్‌వర్డ్స్, ఇతరాత్ర జాగ్రత్తలు ఎలా ఉంటాయో వాటిని కనుగొని వెబ్‌సైట్లలోకి చొరబడే అవకాశాలున్నాయి. హ్యాకింగ్‌లో ఆరితీరేని వారు ఇతరుల వెబ్‌సైట్లలోకి సులభంగా వెళుతున్నారు. ఇందుకోసం ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీలను వారు ఉపయోగిస్తున్నారు. తొలినాళ్లలో హ్యాకింగ్ అన్నది నేరంగా పరిగణించేవారు కాదు. ఇదేదో సరదాకు చేసిన పనిగా, అకతాయిల పనిగా భావించేవారు. అయితే దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో చొరబడటం, వేరొకరి విలువైన సమాచారాన్ని తస్కరించడం, లేదా వ్యాపార రహస్యాలను బట్టబయలు చేయడం, ఆయా కంపెనీల పేరిట పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలను దారి మళ్లించడంలాంటి నేరాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో కంప్యూటర్ రంగంలోని నిపుణులతో పాటు ప్రభుత్వాలు సైతం హ్యాకింగ్ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే వివిధ దర్యాప్తు సంస్థలు ప్రత్యేకంగా హ్యాకర్ల ఆచూకీ తెలుసుకుని కఠినంగా శిక్షించేందుకు సమాయత్తమవు తున్నాయి. ఈ నేపథ్యంలో హ్యాకర్లను శిక్షించేందుకు కొన్ని కొత్త చట్టాలు సైతం రూపొందించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హ్యాకర్లు సమాచారాన్ని తెలుసుకుని శిక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో హ్యాకర్ల భరతం పట్టేందుకు ఆయా దేశాలు ప్రత్యేక నిఘా వర్గాలను రంగంలోకి దింపాయి. అలాగే దర్యాప్తు ఏజెన్సీలు సైతం హ్యాకర్ల వేట సాగిస్తున్నాయి. 1990వ దశకంలో ఇంటర్‌పోల్, ఎఫ్‌బిఐ, ఎజిబి, సిఐఎ, ఎం15, యునైటెడ్ నేషన్స్ వింగ్ వంటి అనేక నిఘా విభాగాలు సైబర్ నేరాలపై దృష్టిసారించాయి. అదేవిధంగా నేరం జరిగిన అనంతరం నిందితుల కోసం గాలించడం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్న దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రోగ్రామ్ క్రాక్ కాకుండా ఉండేందుకు ప్రత్యేక తరహాలు, పాస్‌వర్డ్స్ ముందే రూపొందించుకోవాలి, అలాగే సాధారణ మైన పదాలు, సంఖ్యలు ఉంటే త్వరగా హ్యాకింగ్‌కు గురవుతున్నాయని నిఘా వర్గాల వారు వె ల్లడిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో కొని మోసపోయామంటూ 1700 కేసులు నమోదు

మీడియాకు వెల్లడించిన ఢిల్లీ పోలీసులు: పండగ సీజన్‌లో ఆన్‌లైన్‌లో పలు రకాల ఆఫర్లు వూరిస్తున్నాయి. తక్కువ ధరల్లో విలువైన వస్తువులంటూ వినియోగదారులను ఆకర్షించేస్తున్నాయ్. ఎంత వద్దనుకున్నా కొనుగోళ్లు చేసేయాలంటూ మనసు తొందర పెడుతోంది. కాని తొందర పడొద్దు..! ఆన్‌లైన్‌లో మంచి ఆఫర్లు, తక్కువ ధరలు అంటూ వస్తున్న ప్రకట నల్ని నిశితంగా పరిశీలించాలని హెచ్చరిస్తున్నారు ఢిల్లీ పోలీసులు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో ఇలా ఆఫర్ల పేరుతో మోసం చేశారంటూ ఢిల్లీ పోలీసుల వద్ద ఏకంగా 1700 మందు కేసులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని నోయిడా పోలీసులు వెల్లడిస్తూ ఆన లైన్ వ్యాపారులతో తస్మాత్ జాగ్రత్త.. అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఓ ఆన్‌లైన్ దుకాణంలో ఐఫోన్ అతి తక్కువ ధరేకే ఉండటంతో ఓ వ్యక్తి దానికి డబ్బులు చెల్లించి బుక్ చేశాడు. కాని ఎంతకీ ఆర్డర్ డెలివరీ కాలేదు. దీంతో వచ్చి అతడు పోలీసులను ఆశ్రయించి కేసు నమోదు చేశాడు'

నాసిరకం విత్తనాలు సరఫరా చేసిన సర్కార్ సంస్థ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నకిలీ విత్తనాల ఉత్పత్తిదారులపై కఠినచర్యలు తీసుకుంటామని ఒకవైపు టీఆర్ఎస్ ప్రభుత్వం, మరోవైపు సర్కారు సంస్థే రైతులకు నాసిరకం విత్తనాలను రైతులకు కట్టబెట్టింది. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (టీఎస్ఎస్‌డీసీ) సబ్సిడీపై సరఫరా చేసిన సోయాబీన్,

- **ఆశించినస్థాయిలో మొలకెత్తని సబ్సిడీ విత్తనాలు**
- **నకిలీ విత్తనాలకు కేరాఫ్‌గా మారిన ప్రైవేట్ సంస్థలు**
- **పలు సంస్థలపై కేసులు నమోదు... అయినా మారని పరిస్థితి**

జీలుగ విత్తనాలు నాసిరకమని సాక్షాత్తూ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలోని డీఎన్ఏ లేబొరేటరీ నిర్ధారించడం నివ్వెరపరుస్తోంది. వాస్తవానికి సోయాబీన్, జీలుగ విత్తనాల్లో 80 నుంచి 95 శాతం వరకు మొలక రావాలి. కానీ వికారాబాద్ జిల్లా తాండూరులో సేకరించిన సోయాబీన్ విత్తనా న్ని డీఎన్ఏ లేబొరేటరీలో పరీక్షించగా, కేవలం 56 శాతమే మొలక వచ్చాయి.

ప్రైవేటు కంపెనీలు సరఫరా చేసిన విత్తనాల్లో కూడా ఎక్కువగా నాసిరకానివే ఉన్నట్టు డీఎన్ఏ లేబొరేటరీలో నిర్ధారణ అయింది. పోలీసులు, వ్యవసాయాధికారులు బృందాలుగా ఏర్పడి రాష్ట్రంలోని పలు దుకాణాలు, కంపెనీల గోదాముల నుంచి విత్తన నమూనాలు సేకరించారు. ఇప్పటివరకు సేకరించిన నమూనా విత్తనాలు 5,594 కాగా అందులో 3,830 విత్తనాలను డీఎన్ఏ లేబొరేటరీలో పరీక్షించారు. అందులో 122 విత్తనాలు నాసిరకమని తేలింది. అందులో అత్యధికంగా 92 విత్తన నమూనాలు పత్తివే ఉన్నాయి. నాణ్యమైన విత్తనాలైతే 95 శాతానికి పైగా మొలకెత్తుతాయి. అయితే రైతులకు విక్రయించినవాటిలో అత్యధికం 55 నుంచి 70 శాతంలోపే మొలకలుంటున్నాయి. ప్రభుత్వం తూతూమంత్రంగానే విత్తన కంపెనీలపై కేసులు


ఖరీఫ్‌లో 2.5 లక్షల క్వింటాళ్ల వరి, 63,800 క్వింటాళ్ల మొక్కజొన్న, 64 వేల క్వింటాళ్ల జీలుగ, 2.40 లక్షల క్వింటాళ్ల సోయాబీన్ విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా ఇప్పటివరకు 43 వేల క్వింటాళ్ల సోయాబీన్ విత్తనాలు, 39 వేల క్వింటాళ్ల జీలుగ విత్తనాలు సరఫరా చేశారు. సోయాబీన్ విత్తనాలను 33 శాతం సబ్సిడీతో, జీలుగ విత్తనాలను 50 శాతం సబ్సిడీతో సరఫరా చేశారు. వీటిని టెండర్లు, ప్రైవేటు విత్తన కంపెనీల ద్వారా సేకరించి రైతులకు విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసింది. నిబంధనల ప్రకారం టెండర్లు పిలవకపోవడం, నాణ్యమైన విత్తనాలను సరఫరా చేశారా? లేదా? అన్న అంశంపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే సోయాబీన్, జీలుగ విత్తన నమూనాల్లో కొన్నిచోట్ల నాసిరకం విత్తనాలు వెలుగుచూశాయి. ప్రభుత్వమే ఇలాంటి విత్తనాలు సరఫరా చేస్తే ఇక ప్రైవేటు కంపెనీలు సరఫరా చేసే ఇతర విత్తనాలపై నమ్మకం ఎలా కలుగుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

నిరుద్యోగం నుంచి బయటపడుతున్న అమెరికా



వాషింగ్టన్ : గడచిన 16 ఏళ్లతో పోలిస్తే అమెరికాలో నిరుద్యోగిత రేటు బాగా తగ్గినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు ఉన్న ఆర్థిక మందగమనం ఇప్పుడు లేదని, కొత్త కొలువులు పెరుగుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనితో దేశ ఆర్థిక వ్యవస్థపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయని వారు అభిప్రాయ పడ్డారు. జూలైలో అమెరికా ఆర్థిక వ్యవస్థ వ్యవసాయేతర రంగంలో 2,09,000 ఉద్యోగాలు పెరిగాయని వారు తెలియజేశారు. ఇది మార్కెట్ అంచనాల కంటే అత్యధికమని అమెరికా కార్మిక శాఖ వెల్లడించింది. అంతకు ముందు మే, జూన్ నెలల్లో ఉద్యోగిత పెరుగుదల శాతం అధికంగానే ఉందని కార్మిక శాఖ తెలిపింది. జూన్ నెలలో 4.4 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు జూలై వచ్చేసరికి 4.3 శాతానికి పడిపోయిందని కార్మిక శాఖ తెలియజేసింది. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ పురోగతి ప్రాభవం ఇతర దేశ ఆర్థిక వ్యవస్థలపై కూడా బలంగానే ప్రభావం చూపించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

10న ఎల్జీ కొత్త ఫోన్ విడుదల



న్యూఢిల్లీ : ఎల్‌జీ కొత్త స్మార్ట్ ఫోన్ ఎల్‌జి క్యూ6 మరి ఐదు రోజుల్లో భారత మార్కెట్‌లోకి వచ్చేస్తోంది. ఈ నెల 10న ఎల్‌జి క్యూ6 స్మార్ట్ ఫోన్‌ను భారత్‌లో లాంచ్ చేయాలని ఆ కంపెనీ నిర్ణయిం చింది. ఈ విషయాన్ని సంస్థ ట్విట్టర్ ద్వారా ఒక ఫోటో పోస్టు చేస్తూ తెలియజే సింది. ఎక్స్‌క్లూజివ్‌గా అమెజాన్‌లోనే ఈ ఫోన్ అందుబాటులోకి రానున్నది. తొలుత ఈ ఫోన్‌ను కంపెనీ ఈ ఏడాది జూలైలో పోలాండ్‌లో లాంచ్ చేసింది. ఆస్ట్రో బ్లాక్, ఐస్ ప్లాటినమ్ రంగుల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. కంపెనీ టీజ్ చేసిన పోస్టర్ ప్రకారం భారత్‌లో దీని ధర సుమారు రూ. 19,900గా ఉండబోతున్నదని తెలుస్తోంది. ఈ ఫోన్ తరువాత ఎల్‌జి వి30 స్మార్ట్ ఫోన్‌ను కూడా బెర్లిన్‌లో ఈ నెల 31న లాంచ్ చేయబోతుంది. ఆరు అంగుళాలతో ఆ ఫోన్ వస్తోంది. అన్ని ఎల్‌జీ ఫోన్లలో కల్లా దీనికే అతిపెద్ద స్క్రీన్ ఉండబోతున్నది. ఎల్‌జి క్యూ6 ఫీచర్లు : 5.5 అంగుళాల స్క్రీన్, 2160/1080 పిక్సెల్ రిజల్యూషన్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 435 ఎస్ఒసి, 3జిబి ర్యామ్, 32జిబి ఇంటర్నల్ స్టోరేజ్, 13 ఎంపి రియర్ కెమెరా, 5 ఎంపి సెల్ఫీ కెమెరా, ఆండ్రాయిడ్ 7.1.1 నోగట్, 3000 ఎంఎహెచ్ బ్యాటరీ.

సరికొత్త వేరియంట్‌తో వచ్చేసిన ఒప్పో ఎఫ్ 3

న్యూఢిల్లీ : చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ మేకర్ ఒప్పో ఎఫ్ 3 స్మార్ట్ ఫోన్‌లో సరికొత్త వేరియంట్‌ను ఇండియాలో విడుదల చేసింది. ఎప్పో ఎఫ్ 3ని మే నెలలో గోల్డ్, బ్లాక్ కలర్ వేరియంట్లలో భారత్‌లో విడుదల చేసింది. ఇప్పుడు రోజ్ గోల్డ్ వేరియంట్‌లో ఆకట్టుకునేలా ఉన్న మొబైల్‌ను మార్కెట్‌లోకి సంస్థ తీసుకువచ్చింది. ధర రూ. 19,990. ఫ్లిప్‌కార్ట్, కంపెనీ ఆఫ్‌లైన్ స్టోర్ల నుంచి కూడా ఈ మొబైల్‌ను కొనుగోలు చేసుకోవచ్చు.

ఎఫ్ 3 ఫీచర్లు: 5.5 అంగుళాల ఫుల్ హెచ్‌డి 2.5 డి కర్వ్డ్ డిస్‌ప్లే, 4జిబి ర్యామ్, ఫింగర్ ప్రింట్ సెన్సార్, 13 ఎంపి రియర్ కెమెరా, ముందు వైపు 16 ఎంపి డ్యూయల్ కెమెరా, ఆండ్రాయిడ్ 6.0 మార్ష్‌మాలో ఒఎస్, 64 జిబి ఇన్‌బిల్ట్ మెమొరీ, 128 జిబి వరకు పెంచుకునే వెసులుబాటు, 3200 ఎంఎహెచ్ నాన్-రిమూవబుల్ బ్యాటరీ.

మరోసారి వివాదంలో అమెజాన్



వాషింగ్టన్ : ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా వస్తువుల మీద దేవుళ్ల చిత్రపటాలు, జాతీయ జెండా ముద్రించి వివాదాలోకి ఎక్కిన ప్రముఖ ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థ అమెజాన్ మరొక సారి వివాదానికి తెర తీసింది. ఏకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ట్వీట్లను టాయిలెట్ పేపర్లపై ముద్రించి వివాదం సృష్టించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వివాదాస్పద ట్వీట్లను అమెజాన్ టాయిలెట్ పేపర్లపై ముద్రించింది. వాటిపై ట్రంప్ ముఖం కూడా ఉంది. ప్రస్తుతం ఈ ట్రంప్ టాయిలెట్ పేపర్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయట. శుక్రవారానికి ఈ ట్రంప్ టాయిలెట్ పేపర్లు అయిపోవడంతో మరిన్ని తయారు చేయిస్తున్నట్లు సమాచారం. సింగిల్ రోల్ ధర 9.99 డాలర్లు. దీనిపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. అగ్ర రాజ్య అధ్యక్షుడని గౌరవం కూడా లేకుండా ఇలా కించపరుస్తారా అంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. అంతే కాదు. ట్రంప్ ముఖం ఉన్న టాయిలెట్ రోల్ స్టాకర్‌ను కూడా అమెజాన్ ఉత్పత్తులుగా పెట్టింది. అయితే, దీనిపై ఇప్పటి వరకు అమెజాన్ స్పందించలేదు. వాటిని వెబ్‌సైట్ నుంచి తొలగిస్తుందో లేదో వేచి చూడవలసి ఉంది. గతంలో అమెజాన్ భారతీయులు పవిత్రంగా పూజించే లక్ష్మీదేవి, వినాయకుడి బొమ్మలను డోర్‌మ్యాట్‌లపై ముద్రించి హిందువుల మనోభావాలను దెబ్బ తీసింది. ఆ ఘటన తరువాత అమెజాన్ మళ్లీ భారత జాతీయ పతాకాన్ని, మహాత్ముడి ముఖచిత్రాన్ని చెప్పులపై ముద్రించి వివాదంలో చిక్కుకుంది. అమెజాన్‌పై విదేశాంగ మంత్రిత్వశాఖ అప్పట్లో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠినమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని మంత్రిత్వశాఖ హెచ్చరించింది.


అమెరికాలోని ఓ పట్టణాన్ని కొనేసిన గంజాయి కంపెనీ

గంజాయి ప్రియులకు ఆతిథ్య కేంద్రంగా మార్చే వ్యూహం



కాలిఫోర్నియా : అమెరికాకు చెందిన ఒక గంజాయి కంపెనీ కాలిఫోర్నియా ఎడారి పట్టణం మొత్తాన్ని కొనుగోలు చేసింది. అక్కడ గంజాయి పండించి దానిని కన్నాబిస్ (గంజాయి) ఆతిథ్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు మరిజువానా కంపెనీ అయిన అమెరికన్ గ్రీన్ పేర్కొంది. నిప్టన్ పట్టణంలో 80 ఎకరాలను తమ నియంత్రణలోకి తీసుకున్నామని, అందులో ఓల్డ్ వెస్ట్-స్టైల్ హోటల్, అందమైన ఇళ్లు, కార్వన్ పార్క్, కాఫీ షాప్ ఉన్నట్లు సంస్థ తెలియజేసింది. కాలిఫోర్నియా, నెవడాకు మధ్య ఉన్న గోల్డ్ రష్ పట్టణాన్ని కన్నాబిస్ ఫ్రెండ్లీ హాస్పిటాలిటీ డెస్టినేషన్‌గా మార్చనున్నట్లు సంస్థ తెలిపింది. ఇక్కడ గంజాయిని విక్రయిస్తామని సంస్థ తెలియజేసింది. ఈ పట్టణ ప్రస్తుత యజమాని నెలకొల్పిన సోలార్ ఫామ్స్‌ను క్రమంగా విస్తరిస్తామని సంస్థ తెలిపింది. కాగా, ఈ పట్టణానికి సంబంధించిన డీల్ ఎంతకు కుదిరిందన్నది వెల్లడించేందుకు ప్రస్తుత ఓనర్ రోగ్జానే లంగ్ నిరాకరించారు. అయితే, గత ఏడాది దీనిని 5 మిలియన్ డాలర్లకు అమ్మకానికి పెట్టారు.

టాటా మోటార్స్ మాజీ ఎగ్జిక్యూటివ్ ఆత్మహత్య



ముంబయి : ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ టాటా మోటార్స్ మాజీ ఎగ్జిక్యూటివ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముంబయిలోని పరేల్ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ సిబల్ తన అపార్ట్‌మెంట్ 15వ అంతస్తు నుంచి దూకి చనిపోయారు. టాటా మోటార్స్‌లో ప్రశాంత్ సేల్స్ విభాగానికి జనరల్ మేనేజర్‌గా పని చేశారు. ఆయన గత ఏప్రిల్‌లో ఉద్యోగం నుంచి తప్పుకున్నారు. అయితే, శుక్రవారం ఉదయం ప్రశాంత్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. ప్రశాంత్ గది నుంచి సూసైడ్ నోట్‌ను వారు స్వాధీనం చేసుకున్నారు. కాగా, సంస్థ తనను ఉద్యోగం నుంచి తొలగించడంతో డిప్రెషన్‌కు గురై ఆత్మహత్య చేసుకున్నారని ప్రశాంత్ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే, టాటా మోటార్స్ ప్రతినిధులు మాత్రం ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారని, ఉద్యోగం నుంచి తొలగించలేదని స్పష్టం చేస్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో టాటా మోటార్స్ 1000 మంది ఉద్యోగాలకు కోత విధించింది. మరికొందరికి వాలంటరీ రిటైర్‌మెంట్ అవకాశాన్ని కల్పించింది.



పది రూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయి

ఆర్‌బిఐ ప్రాంతీయ డైరెక్టర్



హైదరాబాద్ : పది రూపాయల నాణేలు చెల్లడం లేదు అంటూ వస్తున్న వదంతులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) హైదరాబాద్ రీజనల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యన్ స్పష్టం చేశారు. పది రూపాయల నాణేలు చలామణి అయ్యేలా చూడాలని ఆయన బ్యాంకు అధికారులను ఆదేశించారు. పది రూపాయల నాణేలు చెల్లడం లేదని, ఎవరైనా తీసుకోకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ విషయంపై ఏదైనా బ్యాంకులో సమస్యలు ఏర్పడితే ఆర్‌బిఐకి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

స్మార్ట్ వాచ్ నుంచే నేరుగా కాల్స్



కాలిఫోర్నియా : ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీదారు యాపిల్ తాను తదుపరి తీసుకురాబోయే స్మార్ట్ వాచ్‌లో కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నది. ఇకపై ఫోన్ అవసరం లేకుండానే స్మార్ట్ వాచ్ నుంచే నేరుగా కాల్స్‌ను చేసుకునే వెసులుబాటు అందు బాటులోకి రానున్నట్లు సమాచారం. ఇందు నిమిత్తం స్మార్ట్ వాచ్‌లో ఎల్‌టిఇ చిప్స్‌ను అమర్చనున్నారు. ఇప్పటి వరకు యాపిల్ స్మార్ట్ వాచ్‌లకు ఐఫోన్‌ను అనుసంధానం చేస్తేనే సందేశాలు పంపడం గానీ, డైరెక్షన్లను పొందడం గానీ వీలు ఉంటున్నది. యాపిల్ తయారు చేయబోయే ఈ తరహా వాచీలకు ఇంటెల్ కార్పొరేషన్ ఎల్‌టిఇ మోడెమ్స్‌ను సరఫరా చేయనున్నది. దీనిపై అటు ఇంటెల్ గానీ, యాపిల్ నుంచి గానీ ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడకపోవడం గమనార్హం.

వాట్సాప్‌లో సరికొత్త స్టేటస్ ఫీచర్



న్యూఢిల్లీ : ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ మరొక సరికొత్త ఫీచర్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఇటీవల వాట్సాప్‌నకు సంబంధించిన అనేక కొత్త ఫీచర్ల సంగతులు బయటికి వచ్చాయి. వీడియో కాల్‌లో ఇమేజ్ ఇన్ మోడ్, స్టిక్కర్లు పంపుకునే సౌలభ్యం, టెక్ట్స్ కొత్త ఎఫెక్ట్స్ జోడించేలా ఫీచర్లు వంటివి కొన్ని పరిశీలన దశలో ఉండగా మరికొన్ని త్వరలో అందుబాటులోకి రానున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ తరహాలో వాట్సాప్‌లోనూ రంగురంగుల బ్యాక్‌గ్రౌండ్‌తో స్టేటస్ పెట్టుకోవచ్చు. ఇందులో ఫేస్‌బుక్ తరహాలో ఫాంట్ ఎమోజీలను ఉపయోగిండం, బ్యాక్‌గ్రౌండ్ మార్చుకోవడం వంటి ఫీచర్లను అందుబాటులోకి తీసుకురాబోతోంది. ప్రస్తుతం ఈ ఫీచర్ పరిశీలన దశలో ఉంది. ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.17.291లో ఈ కొత్త ఫీచర్‌ను జోడించినట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతానికి ఇది ఎంపిక చేసిన కొందరు వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉందని సమాచారం. స్టేటస్‌లో ఏదైనా టెక్ట్స్ రాసిన తరువాత నచ్చిన కలర్ బ్యాక్‌గ్రౌండ్ పెట్టడం, ఫాంట్ స్టైల్ మార్చడం, ఎమోజీలను జోడించడం వంటివి ఈ ఫీచర్ ద్వారా చేయవచ్చు.

పేటీఎంలో ఐఫోన్ ఎస్‌ఇ ధర తగ్గింది



న్యూఢిల్లీ : ప్రస్తుతం భారత్‌లో దొరుకుతున్న ఆపిల్ స్మార్ట్ ఫోన్లలో అత్యంత సరసమైన ఫోన్ ఏదైనా ఉందా? అంటే అది ఐఫోన్ ఎస్ఇనే. ఈ స్మార్ట్ ఫోన్ 32జిబి మోడల్‌ను ప్రస్తుతం పేటీఎం ఆన్‌లైన్ రిటైల్ స్టోర్‌లో రూ. 22,990కే విక్రయిస్తోంది. అంతే కాకుండా అదనంగా రూ. 3 వేల క్యాష్‌బ్యాక్‌ను ఈ ఫోన్‌పై పేటీఎం ఆఫర్ చేస్తోంది. దీనితో ఐఫోన్ ఎస్ఇ ధర ఫైనల్‌గా రూ. 19,990కి దిగివచ్చింది. అసలు పేటీఎం మాల్‌లో ఐఫోన్ ఎస్ఇ ధర రూ. 27,200. ఈ ప్రొడక్ట్‌ను కార్ట్‌లో యాడ్ చేసుకున్న అనంతరం ప్రోమో కాడ్‌ను ఆధారితంగా క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చని పేటీఎం సూచించింది. ప్రోమో కోడ్‌ను వాడుకుని, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను పొందే కస్టమర్లకు క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ అందుబాటులో ఉండదట. ఆశ్చర్యకరంగా ఈ హ్యాండ్‌సెట్‌పై రూ. 9 వేల బైబ్యాక్ గ్యారంటీని కూడా పేటీఎం మాల్ ఆఫర్ చేస్తోంది. ఐఫోన్ ఎస్‌తో పాటు ఐఫోన్ 5ఎస్ నుంచి ఐఫోన్ 7 ప్లస్ వరకు ఉన్న పలు ఐఫోన్లపై క్యాష్‌బ్యాక్, ఫ్లాష్ ఆఫర్లను పేటీఎం మాల్ ప్రకటించింది.

ఐఫోన్ ఎస్ఇ ఫీచర్లు : 4 అంగుళాల రెటీనా డిస్‌ప్లే, ఆపిల్ ఎ9 ఎస్ఒసి, 12 ఎంపి రియర్ కెమెరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్.

కష్టాల్లో స్నాప్‌డీల్

వరుసగా గుడ్‌బై చెప్పేస్తున్న సీనియర్లు



న్యూఢిల్లీ : ఇ-కామర్స్ సంస్థ స్నాప్‌డీల్‌కు మరి ఇద్దరు సీనియర్ ఉద్యోగులు గుడ్‌బై చెప్పేశారు. సంస్థపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ గంజ్, టెక్నాలజీ (డేటా ప్లాట్‌ఫామ్) వైస్ ప్రెసిడెంట్ అరవింద్ హేడ తమ పదవులకు రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇప్పటికే ప్రొడక్ట్ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ దేశాయ్, ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్ విరాజ్ చటర్జీ, ఐటి హెడ్ గౌరవ్ గుప్తా కంపెనీ నుంచి వెళ్లిపోగా ఇటీవల ఎంసిజి బిజినెస్ హెడ్ దిగ్విజయ్ ఘోష్, జనరల్ మెర్కండైజ్ బిజినెస్ హెడ్ రాహుల్ జైన్ రాజీనామా చేశారు. తాజాగా రాహుల్ గంజ్, అరవింద్ హేడ కూడా సంస్థకు గుడ్‌బై చెప్పడం స్నాప్‌డీల్‌కు పెద్ద ఎదురుదెబ్బేనని భావిస్తున్నారు.

ఆవకాయ ఫ్లేవర్‌తో కండోమ్‌లు

లండన్: కండోమ్ కంపెనీలు వినియోగదారులు ఆకట్టుకోవడానికి కొత్త కొత్త ఎత్తులు వేయడం, వినూత్నంగా ప్రచారం చేయడం చూస్తూనే ఉంటాం. తాజాగా ఓ బ్రాండెడ్ కంపెనీ దిమ్మతిరిగిపోయే ఫ్లేవర్‌తో కండోమ్‌లను రూపొందించింది. కండోమ్‌లకు స్పైసీని యాడ్ చేస్తూ.. 'మ్యాన్‌ఫోర్స్' కంపెనీ ఆవకాయ ఫ్లేవర్ కండోమ్‌లను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ కండోమ్‌లను విడుదల చేస్తున్నట్టు ఇలా సోషల్ మీడియాలో ప్రకటించిందో లేదో అలా వీటిపై జోకుల మీద జోకులు వెల్లువెత్తుతున్నాయి. స్పైసీ కండోమ్స్‌కు మరింత స్పైసీ కామెంట్స్ పెట్టి నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. మొత్తానికి కంపెనీ ఊహించినట్టుగానే ఈ కండోమ్‌లకు సోషల్ మీడియాలో ఫుల్ పబ్లిసిటీ లభిస్తోంది.

వజ్రకు యాప్ బుకింగ్‌పై రూ.25 రాయితీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః వజ్ర బస్సుల్లో ప్రయాణానికి మొబైల్ యాప్ ద్వారా టికెట్‌లు బుక్ చేసుకునే ప్రయాణికులకు రూ.25 రాయితీ లభించనుంది. తొలి నాలుగు బుకింగ్‌లకు ఇది వర్తిస్తుంది. శనివారంనుంచి ఈ రాయితీ లభించనున్నట్లు ఆర్టీసీ ఎండీ జీవీ రమణారావు తెలిపారు. ఆర్టీసీలో నగదు రహిత సేవలను పెంపొందించేందుకు ఈ ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని కూకట్‌పల్లి, మెహదీ పట్నం, ఎల్‌బీనగర్ తదితర ప్రాంతాల్లోని కాలనీల నుంచి వరంగల్, నిజామాబాద్‌లకు వజ్ర మినీ ఏసీ బస్సులను నడుపుతున్న సంగతి తెలిసిందే. మేలో ప్రవేశపెట్టిన ఈ బస్సులు ఆశించిన స్థాయిలో ఆదరణకు నోచుకోకపోవడంతో ఇప్పటికే అనేక రకాల మినహాయింపులను ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది.

నగరంలోని 600 కాలనీలకు సదు పాయం లభించే విధంగా వీటిని ఏర్పాటు చేశారు. తొలిసారి యాప్ బుకింగ్‌లను ప్రవేశ పెట్టినా ప్రయాణికులు ఆ సేవలను పెద్దగా వినియోగించుకోలేదు. దీంతో గ్రౌండ్ బుకింగ్ లకు అవకాశం కల్పించారు. తాజాగా యాప్ బుకింగ్‌లలో మొదటి నాలుగు ప్రయాణాలకు రూ.25 చొప్పున రాయితీని ప్రవేశపెట్టారు. త్వరలో డ్రైవర్ వద్దనే నగదు చెల్లించి టికెట్ తీసుకొనే పద్ధతిని అందుబాటులోకి తేనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

రూ. 27.76 కోట్లు మంజూరు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. శుక్రవారంనాడు ఈ రెండు గ్రామాల్లో పర్యటించిన సీఎం కేసీఆర్.. ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్న విషయం విదితమే. కేశవరం గ్రామాభివృద్ధి కోసం రూ. 12.26 కోట్లు, లక్ష్మాపూర్ గ్రామాభివృద్ధి కోసం రూ. 15.50 కోట్లు పాలనాపరమైన మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. ప్రభుత్వం. జీవో విడుదలపై ఆ రెండు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిరసనలొద్దు

- సహాయ చర్యల్లో పాల్గొనండి
- కార్యకర్తలకు రాహుల్ పిలుపు
- తనా కారుపై దాడికి దిగింది బీజేపీయేనని ఆరోపణ
- పిరికిపందల చర్యలకు భయపడేది లేదు
- దాడికి పోత్సహించిన వాళ్లు ఆ ఘటనను ఎలా ఖండిస్తారు?
- ఘటనలో బీజేపీ నేతను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- తన వాహనంపై జరిగిన దాడికి స్పందించిన రాహుల్

న్యూఢిల్లీ: గుజరాత్‌లో తన వాహనంపై జరిగిన దాడికి కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని ఆ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమాలకు బదులు గుజరాత్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు వెళ్లిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ కారుపై శుక్రవారం దాడి జరిగిన విషయం తెలిసిందే. తన కారుపై దాడికి దిగింది బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలేనని రాహుల్ ఆరోపించారు. ఈ ఘటనను ఖండిస్తూ ప్రధాని మోడీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదా? అని అడిగిన ప్రశ్నకు రాహుల్ సమాధానమిస్తూ.. నాపై దాడికి పోత్సాహించిన వాళ్లు ఆ ఘటనను ఎలా ఖండిస్తారు? అంటూ ఎదురు ప్రశ్నించారు. మోడీ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ రాజకీయాలు ఇలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. శుక్రవారం బనాస్‌కంఠా జిల్లా ధానేరా పట్టణంలో రాహుల్‌గాంధీ కారుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో వాహనం అద్దం పగిలిపోయింది. ఈ ఘటనలో బీజేపీ యువజన నేతను ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా గుజరాత్‌లో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై జరిగిన దాడిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్‌రూపాణి ఖండించారు. దురదృష్టకరమైన దాడిగా అభివర్ణిస్తూ దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వం డీజీ ర్యాంకు హోదా కలిగిన అధికారిని విచారణ అధికారిగా నియమించిందని, ఘటనకు సంబంధించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయ్ రూపాణి ఘటనానంతరం ట్వీట్ చేశారు. వరద ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాల పరిశీలనకు వచ్చిన



కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ వాహనంపై శుక్రవారం రాళ్లదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రాహుల్ కారు అద్దాలు పగిలిపోగా ప్రత్యేక భద్రత దళం(ఎస్పీజీ) వెంటనే అప్రమత్తమవటంతో ఆయన ఎలాంటి గాయాల్లేకుండానే క్షేమంగా బయటపడ్డారు. పిరికిపందల చర్యలకు తాను భయపడనని రాహుల్ అన్నారు. అటు కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఘటనలపై మండిపడింది. బీజేపీ గూండాలే ఈ దాడికి పాల్పడ్డారని విమర్శించింది. కాంగ్రెస్ విమర్శలను బీజేపీ తిప్పికొట్టింది. రాహుల్ అవకాశవాద రాజకీయాలకు విసిగి ప్రజలే దాడి చేశారని పేర్కొంది. అంతకు ముందు రూపానీ రాహుల్ పర్యటను ఉద్దేశించి కఠిన పరిస్థితుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్కడా అని ప్రజలు రాహుల్ నిలదీస్తారని, పార్టీ కోసం రాహుల్ కృషి చేస్తుంటే గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సేదతీరుతున్నారని ట్వీట్ చేశారు.

చర్చలతోనే పరిష్కారం

- ఉగ్రవాదం, మతవిద్వేషాలు సమసిపోవాలి
- 21వ శతాబ్దం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది
- చర్చల ద్వారానే సవాళ్లను అధిగమించవచ్చు
- ఆలోచనలను పంచుకోవడం వల్ల సమస్యలు సమసిపోతాయి
- ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది
- ప్రకృతిని ఓ వరంగా భావించాలి
- సంవాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో మోడీ



న్యూఢిల్లీ: ఉగ్రవాదం, మతవిద్వేషాలు, ఇతర సమస్యలకు పరిష్కారం కావాలంటే అది చర్చల ద్వారానే సాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. శనివారం సంవాద్ రెండో ఎడిషన్ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడారు. 21వ శతాబ్దం ఎన్నో అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. ఉగ్రవాదం నుంచి పర్యావరణ మార్పుల వరకు.. పాత పద్ధతి అయిన చర్చల ద్వారానే ఈ సవాళ్లను అధిగమించడం సాధ్యమవుతుందని మోడీ అన్నారు. పురాతన భారతీయ సంప్రదాయం ప్రకారం ఎటువంటి కఠిన సమస్యలైనా కేవలం చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. చర్చలు జరిపి ఒకరి ఆలోచనలను మరొకరితో పంచుకోవడం వల్ల సమస్యలు సమసిపోతాయని మోడీ చెప్పారు. రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, భక్త ప్రహ్లాద వంటి పురాణ పాత్రలను ఉదాహరణగా చూపారు. పర్యావరణ పరిరక్షణ గురించి ఆయన మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రకృతిని అందరూ ఓ వరంగా భావించాలని, అలా అనుకోకుండా పర్యావరణానికి హాని కలిగిస్తే.. దాని ప్రభావం తిరిగి మనమీదే పడుతుందని అన్నారు.

అమ్మపాలే అమృతం

- ప్రత్యేక కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమశాఖ అవగాహన
- అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పుట్టిన ప్రతి బిడ్డకు అమ్మపాలపై రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 1 నుంచి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా కలిగే పోషకాలపై ప్రత్యేక అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో బుధవారం నాడు అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మపాల వారోత్సవాలను షాద్‌నగర్-ఫరూఖ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ బాలింతలకు అమ్మపాలు అమృతం, ముర్రుపాలు దివ్య ఔషధం అంటూ అవగాహన కల్పించారు. తల్లిపాలు, పౌష్టికాహారం ఇస్తే అయిదేళ్ల లోపు శిశు మర ణాలను 19 శాతం వరకు అరికట్టే అవకాశం మనచేతుల్లోనే ఉంది. ఈ విషయాన్ని చిన్నపిల్లల వైద్యులు, గైనకాలజిస్టులు స్పష్టం చేస్తున్న విషయాలను అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులకు వివరించారు. అమ్మపాల కంటే మించింది మరొక్కటి లేదని, ఆరునెలల పాటు క్రమం తప్పకుండా తల్లిపాలు, బిడ్డకు పట్టిస్తే 13 శాతం శిశువు మరణాలను నివారించొచ్చని పేర్కొం టున్నారు. తల్లిపాలు, పౌష్టికాహారం లేక మన దేశంలో శిశు మరణాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, అమ్మపాల అవశ్యకత, అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఆగస్టు మొదటి వారం వరల్డ్ బెస్ట్ ఫీడింగ్ వారంగా నిర్వహిస్తున్నారు.

మొదటి గంట 20 శాతం తల్లులు దూరం

దాదాపు 20 శాతం మంది తల్లులు మొదటి గంటలోపు పాలు ఇవ్వడం లేదని, 6 నెలలలోపు పిల్లలకు పాలు ఇవ్వని తల్లుల సంఖ్య 50 శాతం వరకు ఉందని వైద్యులు పేర్కొంటు న్నారు. ఆరునెలల తరువాత తల్లిపాలతో పాటు పౌష్టిహారం అందని పిల్లల సంఖ్య 56 శాతం వరకు ఉందని వివరించారు. తల్లిపాలు లేకపోవడం వల్ల 3 నుంచి 5 లక్షల మంది శిశువులు చనిపోతున్నారని, 19 శాతం మరణాలను కేవలం తల్లిపాలు, పౌష్టికాహారంతో నివారించొచ్చని సూచించారు. ప్రతి బిడ్డకు తల్లి రెండేళ్ల వరకు తల్లిపాలు ఇవ్వాలి, కానీ అలా కొంత మంది తల్లులు ప్రయత్నించడం లేదని, దీంతో అనారోగ్యాల పాలవుతు న్నారని వివరించారు.

పుట్టిన గంటలోపు ముర్రుపాలతో రోగ నిరోధక శక్తి పుట్టిన గంటలోపు వచ్చే ముర్రుపాలు ఇస్తే బిడ్డకు రోగని రోధక శక్తి ఏర్పడి ఆరోగ్య రక్షణకు వ్యాక్సిన్‌గా



పనిచేస్తోందని చెబుతున్నారు. తల్లి పాలలో 300 నుంచి 400 విటమిన్స్ ఉంటా యని, ఇంత కంటే బలవర్ధకమైనది ఏదీ ఉండదని వైద్యులు తెలిపారు. పుట్టిన గంటలో కేవలం 20 శాతం మంది పిల్లలు మాత్రమే తల్లిపాలు తాగుతున్నట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

సీజేరియన్ అయితే

ఆస్పత్రుల్లో డెలవరీల్లో 40 శాతం సీజేరియన్ అవుతున్నాయి. సీజేరియన్ అయిన బిడ్డలను తల్లివద్దకు వెంటనే చేర్చడం లేదు. దీంతో తల్లికి గంటలోపు వచ్చే ముర్రుపాలు బిడ్డకు పట్టే అవకాశం దక్కడంలేదు. పుట్టిన పిల్లలలో 40 శాతం మంది పిల్లలు పుట్టిన వెంటనే తల్లిపాలకు నోచు కోవడం లేదు. పుట్టిన వెంటనే తల్లి ఐసీయులో ఉంటే, బిడ్డ ఇంక్‌బెటర్‌లో ఉంటున్నారు. మరికొన్ని ఘటనల్లో బిడ్డలు బరువు తక్కువ, నెలలు నిండక పుట్టడంవల్ల కూడా తల్లిపాలకు నోచుకోవడం లేదని వైద్యులు పేర్కొంటున్నారు.

పాలు ఇస్తే... తల్లీ బిడ్డకు ఆరోగ్యం

పుట్టిన బిడ్డకు రెండేళ్ల పాటు తల్లిపాలు, పౌష్టికాహారం తప్పని సరిగా ఇవ్వాలి. ఇలా ఇవ్వడంవల్ల తల్లీ బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటార ని వైద్యులు పేర్కొంటున్నారు. ఆరు నెలల పా టు తల్లిపాలు తప్ప ఆవు, బర్రె, డబ్బాపాలను ఇవ్వకూడదు. పాలు ఇస్తే బ్రెస్ట్ కేన్సర్, గర్భా శయ కేన్సర్, రక్తహీనత, ఎముల బలహీ నత నుంచి రక్షణ, అధిక బరువు వంటి సమస్యలు తల్లులకు దూరంగా ఉంటాయి. తల్లిపాలు సహజ గర్భనిరోదక శక్తిగా పనిచేస్తోందని, పాలు ఇచ్చినన్ని రోజులు గర్భం వచ్చే అవకాశాలు తక్కు వగా ఉంటాయి. గర్భిణీ సమయంలో ఎక్కువ బరువు ఉంటుంది. ప్రస వం తర్వాత పాలు ఇచ్చే తల్లులకు కొవ్వు కరిగే అవకాశం ఉంటాయి. తల్లిపాలు ఇవ్వని మహి ళలకు బెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదముంటుందని గైనకాలజిస్టులు పేర్కొంటున్నారు.

త్వరలోనే గద్వాలకు 'భగీరథ' నీళ్లు

పనులను పర్యవేక్షించిన ఇఎన్‌సీ

పథకాన్ని ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన మిషన్‌భగీరథ ప్రాజెక్టు ద్వారా త్వరలోనే గద్వాల సెగ్మెంట్ లోని అన్ని ఆవాసాలకు సురక్షిత మంచినీటిని అందిస్తామని గ్రామీణ తాగునీటని సరఫరా ఇంజనీర్-ఇన్-ఛీఫ్ బి. సురేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే సెగ్మెంట్ లోని కొన్ని ఆవాసాలకు భగీరథ నీటిని అందిస్తున్నామన్నారు. శనివారంనాడు మిషన్ భగీరథ గద్వాల సెగ్మెంట్‌లో ఈ.ఎన్.సి క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. ముందుగా గద్వాల జిల్లా రాజోలి దగ్గర సిపిడబ్ల్యూ స్కీంలో భాగంగా నిర్మించిన ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. ఈ పథకాన్ని త్వరగా భగీరథలో ఇంటిగ్రేట్ చేయాలని అధికారును ఆదేశించారు. అనంతరం కోరుకొండయ్య గుట్ట మీద నిర్మిస్తున్న జీఎల్‌బిఆర్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి జూరాల ప్రాజెక్టు దగ్గర నిర్మిస్తున్న 70 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. నీటి శుద్ధీకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. గద్వాల సెగ్మెంట్ కు సంబంధించిన భగీరథ ఇంజనీర్లు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులతో అక్కడే సమీక్షా సమావేశం నిర్వహించారు. తక్కువ సమయంలోనే వాటర్ ట్రీట్ మెంట్ పనులను నాణ్యతతో పూర్తి చేశారని భగీరథ ఇంజనీర్లు, వర్క్ ఏజెన్సీ ప్రతినిధులను అభినందించారు. ఇదే పట్టుదలతో పనిచేసి చివరి ఆవాసంలోని ఇంటికి కూడా తాగునీటిని అందించాలని సూచించారు. కష్టపడి పనిచేస్తున్న ఇంజనీర్లను ప్రోత్సహించడంలో గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఎప్పుడూ ముందుంటుందన్నారు. క్వాలిటీ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సెగ్మెంట్ లో జరుగుతున్న ఇంట్రా విలేజ్ పనుల స్థితిని ఈ.ఎన్.సి తెలుసుకున్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఓహెచ్ఎస్ఆర్, అంతర్గత పైప్ లైన్



పనులకు కావాల్సిన మెటీరియల్ ను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలన్నారు. ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లో నిర్వహించిన హరిత హారంలో పాల్గొన్న ఈ.ఎన్.సి, భగీరథ నిర్మాణాల దగ్గర పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు ఈ పర్యటనలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కృపాకర్ రెడ్డి, ఎస్.ఈ లు చిన్నారెడ్డి, జగన్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందా?!

- అందుకేనా సీఎం కేసీఆర్ అసహనం
- దూకుడుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్
- చలో నేరెళ్ల ఘటనతో ఆత్మరక్షణలో అధికారపార్టీ
- మీరాకుమార్ హాజరుతో జాతీయ మీడియా ఫోకస్
- జాతీయ స్థాయికి నేరెళ్ల ఘటన

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ అసహనం చూస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ బలపడిందా? అన్న చర్చకు దారితీసింది. బుధవారంనాడు సీఎం మీడియా సమావేశంలో కాంగ్రెస్‌పార్టీపై అక్కసు వెళ్లబోసుకోవడం ప్రస్తుతం తెలంగాణాలోని రాజకీయపార్టీలతో పాటు ప్రజల్లో విస్తృతస్థాయిలో రాజకీయ వేడి పుట్టింది. దాదాపు రెండుగంటల పాటు సీఎం కాంగ్రెస్‌పార్టీ, ఆ పార్టీ రాష్ట్ర, అధిష్టాననేతలనుద్దేశించి ఆయన ప్రయోగించిన పదజాలం ఆయనలోని అభద్రతభావాన్ని తెలియజేస్తోందన్న విమర్శలు రాజకీయవర్గాల్లో వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌పార్టీ పిశాచిపార్టీ అన్న కేసీఆర్, నాటి నుంచి నేటి వరకూ ఆపార్టీ తెలంగాణ పాలిట నెంబర్‌వన్ విలనంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌నాయకత్వం క్షుద్రరాజకీయాలు చేస్తోందన్న ఆయన, వారికి రాజకీయమే చేయడం రాదంటూ దెప్పిపొడిచారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామంటే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిలో పనిగా సాగునీటి ప్రాజెక్టులపై వేసిన కేసుల విషయాన్ని ప్రస్తావించారు. మిషన్ భగీరథ నుంచి మొదలుకుని భూసేకరణ వరకు, జీవో నెంబర్ 123ని చట్టం చేసిన తరువాత హైకోర్టులో పిల్ వేసిన వైనాన్ని వివరిస్తూ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంపై నిప్పులు చెరిగారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామంటే, కోర్టులో కేసు వేసి అడ్డుకున్నారన్న ఏకైక కారణంతోనే కేసీఆర్ అంతలా అసహనాన్ని వ్యక్తం చేశారనుకోవడానికి వీల్లేదని రాజకీయపరిశీలకులు విశ్లేషిస్తున్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణను కోర్టునాశ్రయించడం ద్వారా కాంగ్రెస్ అడ్డుకుంటే, చట్టపరంగా ఆసమస్యను పరిష్కరించుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ, ఉద్దేశ్యపూర్వకంగా కాంగ్రెస్‌ను కేసీఆర్ టార్గెట్ చేయడం వెనుక రాష్ట్రంలో క్రమేపీ ఆపార్టీ బలోపడుతోందన్న కారణమై ఉండవచ్చునని అంటున్నారు. ఇటీవల కాంగ్రెస్‌పార్టీ వరుస కార్యక్రమాలతో దూకుడుగా వ్యవహరిస్తోంది. దాంతో అధికారపార్టీ నాయకత్వం ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తోంది. ప్రధానంగా నేరెళ్ల దళితులపై పోలీసుల థర్డ్‌డిగ్రీ ప్రయోగాన్ని ప్రజల్లో ఎండగట్టడంలో కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం సక్సెసయింది. ఈసంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ అగ్రనేతలు ఒకరి తరువాత మరొకరు నేరెళ్లకు వెళ్లి బాధిత దళిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. నేరెళ్లలోబాధిత కుటుంబాలను కలిసిన అనంతరం టీ-పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టివిక్రమార్క నేతృత్వంలో అందుబాటులో ఉన్న కాంగ్రెస్‌నేతలు గాంధీభవన్‌లో సమావేశమై దళితులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దళితుల కుటుంబాల తరుపున గళం వినిపించేందుకు జూలై 31వతేదీన ఛలో నేరెళ్ల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఛలో నేరెళ్ల ఘటనకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను ఆహ్వానించి కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, అధికారపార్టీని ఇరకాటంలోకి నెట్టింది. ఛలో నేరెళ్ల కార్యక్రమానికి మీరాకుమార్ హాజరుకావడంతో జాతీయమీడియాసైతం ఈఅంశంపై ఫోకస్ చేసింది. దీంతో నూతంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దళితుల హక్కులను పాలకులు కాలరాస్తున్నారన్న సంకేతాలు దేశవ్యాప్తంగా వెళ్లాయన్న అక్కసుతోనే కేసీఆర్, కాంగ్రెస్‌పార్టీని టార్గెట్ చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

సంగారెడ్డిలో రాహుల్ బహిరంగసభ సక్సెస్ తరువాత కాంగ్రెస్‌పార్టీ క్యాడర్‌లో కొత్త జోష్ కనిపిస్తోంది. గత మూడు ఏళ్లుగా ఎప్పుడూలేనివిధంగా అధికారపార్టీ నేతలు చేస్తున్న విమర్శలను ధీటుగా తిప్పికొట్టేందుకు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. కాంగ్రెస్‌నాయకత్వంపై ఇటీవల రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖలమంత్రి కేటీఆర్ చేసిన విమర్శలను అగ్రనేతలంతా ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టడం, ఆవెనువెంటనే నేరెళ్ల ఘటనపై అన్నిపార్టీలకంటే వేగంగా స్పందించడం ద్వారా రాష్ట్రంలో క్రమేపీ కాంగ్రెస్ బలపడుతోందన్న వాదనలు రాజకీయవర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇదెంతమాత్రం రుచించని అధికారపార్టీ నాయకత్వం, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందంటున్నారు.

11న ఢిల్లీకి కేసీఆర్

వెంకయ్య ప్రమాణస్వీకారానికి హాజరు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఈనెల 11న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. భారత ఉప రాష్ట్రపతిగా తెలుగు తేజం వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారానికి సీఎం హాజరుకానున్నారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా మరో మారు ప్రధానమంత్రి నరేంద్రమోడీతోభేటీ అవనున్నారు. తెలంగాణాలో 'రైతుల పెట్టుబడి పథకం' అమలును దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని ఇటీవల మోడీ భేటీ సందర్భంగా సీఎం కోరిన విషయం తెలిసిందే!. అయితే ఈ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని మోడీకి సీఎం అందించనున్నారు. వీరితో పాటు కేంద్ర ఆర్థికమంత్రిని కలిసి తెలంగాణాలో చేపట్టిన మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథను జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరనున్నట్లు సమాచారం. దీనితో పాటు బీడీ, గ్రానైట్ పరిశ్రమను సైతం జీఎస్టీ నుంచి మినహాయించాలని కోరనున్నారు.

వెంకయ్యకు సీఎం అభినందన...

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎం.వెంకయ్యనాయుడును ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. తెలుగువాడైన వెంకయ్య ఉపరాష్ట్రపతిగా గెలుపొందడం రాష్ట్రా అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : నాయిని

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రజలను చైతన్యవంతులను చేయడానికి యువత విస్తృాఎతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నారాయణగూడలోని జాహ్నవి మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ కట్టు-హెల్మెట్ పెట్టు అనే ర్యాలీని హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్లకార్డులు చేతబట్టి కళాశాల నుంచి సుందరయ్య పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ.. వాహనాల్లో వెళ్లేవారు ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు

మొదటి పేజీ తరువాయి

జీఎస్టీ అమలుపై కేసీఆర్ అసంతృప్తి

వ్యక్తంచేశారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై 12 శాతం జీఎస్టీ విధించడంపై అసంతృప్తి వెలిబుచ్చారు. ప్రాజెక్టులపై పన్నుల వల్ల తెలంగాణతో పాటు అన్ని రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధానికి లేఖ రాయాలని నిర్ణయించారు. విధానం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఏక పక్ష విధానానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అన్ని ఆన్ గోయింగ్ ప్రాజెక్టలకు జిఎస్టీని వర్తింప చేయటం వల్ల కేవలం తెలంగాణ కే కాకుండా అన్ని రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం కేసీఆర్ అభిప్రాయ పడ్డారు. గతంలో జరిగిన కౌన్సెల్ సమావేశాల్లో కూడా ఈ విషయం లేవనెత్తారు. నీటి పారుదల, మంచినీటి పథకాలు, గృహ నిర్మాణం, రహదారుల నిర్మాణం లాంటి కార్యక్రమాలకుని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈ నాలుగు అంశాలపై ని 18 నుంచి 12 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్సుకు కూడా జిఎస్‌టిని 12 శాతం వర్తింపజేయాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రం వ్యతి రేకించింది. ఈ విషయంపై సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఆన్ గోయింగ్ ప్రాజెక్టలకు దీనిని వర్తింపజేయటం అన్యాయం అన్నారు. జూలై ఒకటికి ముందు ప్రారంభించిన ప్రాజెక్టలకు వర్తింపేజీయటం వల్ల రూ.19 వేల కోట్ల నష్టం జరుగుతుందని సీఎం అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రమే కాక అన్ని ఈ నష్టం ఎదుర్కుంటాయన్నారు. దీనిని జాతీయ సమస్యగా సీఎం పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత తీసుకున్న నిర్ణయం కావటం వల్ల అమలు కష్టం అన్నారు. ప్రాజెక్ట్ ల వ్యయాన్ని బడ్జెట్‌లో పొందు పరచాల్సి ఉంటుందని, అది ఇప్పుడు సాధ్యం కాదని సీఎం అన్నారు. వర్తింపు వల్ల అంచనా వ్యయాలు పెరుగుతాయని, దీనిని ఇప్పుడు బడ్జెట్‌లో పొందుపర్చలేమని సీఎం తెలిపారు. కాబట్టి కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సీఎం డిమాండ్ చేశారు. లేకుంటే దీనిపై న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.

మళ్లీ అధికారం మాదే!

హైదరాబాద్ కూడా ప్రపంచదేశాలను ఆకట్టుకుంటున్నదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో తెలంగాణ రాష్ట్రం ముందున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. అనేక విప్లవాత్మక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని ఆయన తెలిపారు. అతి తక్కువ కాలంలోనే తెలంగాణ నెంబర్‌ఒన్ రాష్ట్రంగా అవతరించిం దన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్నమంచి పనులు రాష్ట్ర ప్రజలను అమితంగా ఆకర్షిస్తున్నాయని, ఆ పనులే మమల్ని మళ్లీ గెలిపిస్తాయని కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల గురించి తాము ఏమీ ఆందోళన చెందడం లేదు అని, మాకు ఎదురవుతున్న అన్ని అవరోధాలను అధిగమిస్తామన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను విస్తృాఎతంగా పెంచుతున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. దేశంలోనే చాలా వైబ్రెంట్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రతి రంగానికి అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్రంలో సృష్టిస్తున్నట్లు ఆయన చెప్పారు. భారతీయ టెక్నాలజీకి హైదరాబాద్ గేట్వేగా మారుస్తామన్నారు. తెలంగాణలో ఉన్న సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. టీహబ్ దేశంలోనే వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న స్టార్ట్-అప్ అని మంత్రి తెలిపారు. ఐటీ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటును మించిందని ఐటీశాఖ సెక్రటరీ జేయేష్ రంజన్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, పరిశోధనలకు హైదరాబాద్ కీలక నగరంగా నిలిచిందన్నారు. దేశంలోని మిగితా రాష్ట్రాలకు తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

ఢిల్లీ రోడ్లను చూసి ముచ్చటపడ్డ మంత్రి కేటీఆర్ : దేశ రాజధాని ఢిల్లీ తరహా రహదారులను తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కూడా చూడాలని ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం నుంచి ఢిల్లీలో పర్యటిస్తున్న ఆయన తన గదిలోంచి ఢిల్లీ రహదారులను చూసి ముచ్చటపడ్డ ఆయన వెంటనే ఓ ట్వీట్ చేశారు. నా గదిలోంచి కనిపిస్తున్న ఢిల్లీ. హైదరాబాద్‌లో నేను చూడాలని కలగంటున్నది ఇదే. స్వచ్ఛమైన రహదారులు, చక్కటి జంక్షన్లు, అందమైన ఉద్యానవనాలు. నాకు తెలుసు మీరు నన్ను ట్రోల్ చేస్తారని అని ట్వీటారు. సంబంధిత చిత్రాలు పోస్ట్ చేశారు్చ

ఉప రాష్ట్రపతిగా వెంకయ్య

771 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 98.21 శాతం పోలింగ్ నమోదైనట్టు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. వ్యక్తికి లేదా పార్టీకి వ్యతిరేకంగా తాను పోటీ చేయట్లేదని, కేవలం ఉపరాష్ట్రపతి పదవికి మాత్రమే పోటీచేస్తున్నానని ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడు అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. ఎన్నికల్లో ఓటు వేసేందుకు వెంకయ్యనాయుడు శనివారం ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలకు అతీతమైన వ్యక్తినని, దేశంలోని మెజార్టీ పార్టీలు తనకు మద్దతిస్తున్నాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా తాను గెలుస్తానన్న నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లోని ప్రతి సభ్యుడికి తాను తెలుసని, అందుకే ఎన్నికల కోసం ప్రచారం కూడా చేయలేదని చెప్పుకొచ్చారు.

ప్రభుత్వంపై ప్రజలలోఉన్న భ్రమలు తొలగిపోయాయి!



మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులను తాము చేశామంటు చెప్పుకోవడం టిఆర్ఎస్ నేతలకు అలవాటయిపోయిందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు. శనివారం హన్మకొండ డిసిసి కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభు త్వంపై మండిపడ్డారు. మూడు సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం మినహా సాధించింది ఏమి లేదన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలచే రాజీనామాలు చేయించి ఎన్నికలకు వెళ్లే దమ్ము అధికార పార్టీ నేతలకుందా అని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ గ్యాస్ ప్లాంట్‌ను తాము అధికారంలో ఉన్నపుడు మంజూరు చేయిస్తే దానిని టిఆర్ఎస్ పార్టీ తీసుకువచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాకు తెలంగాణ ప్రజల మనసులలో సుస్థిర స్థానం ఉందన్నారు. తమపై ఎవరెన్ని విమర్శలు చేసిన వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వస్తామన్నారు. టి జెఎసి నేతలపై టిఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు.

తటస్థులు మేధావులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, ఇవి శ్రీనివాసరావు, బట్టి శ్రీనివాస్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఖాళీ అవుతున్న కామ్రేడ్లు

- **రాష్ట్రంలో ఉనికి కోసం వామపక్షాల ఆరాటం**
- **ఖమ్మం, నల్గొండ జిల్లాలలోను బలహీనపడ్డ క్యాడర్**
- **కామ్రేడ్లను కుంగదీస్తున్న వరుస ఓటములు**
- **ప్రధాన పార్టీలకు తోక పార్టీలుగానే మిగులుతున్న వామపక్షాలు**
- **పార్టీలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టని అగ్ర నాయకత్వం**

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపి, చరిత్రలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న వామపక్ష పార్టీలు ప్రస్తుతం రాష్ట్రంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఒకనాటి సిపిఐ అనేక పార్టీలుగా విడిపోయి అస్థిత్వం కోసం తిరిగి కూటమిగా ఏర్పడినప్పటికి ప్రజల నుండి ఈ పార్టీలకు ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను తెలంగాణ ప్రాంతంలో గెలిచిన ఎమ్మెల్యేలతోనే పార్టికి చట్ట సభలలో ప్రాతినిధ్యం ఉండేది. ప్రత్యేక, సమైక్య ఉద్యమాల నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీలు తీసుకున్న స్టాండ్ ఆ పార్టీలకు పెద్ద మైనస్‌గా మారింది. ఉద్యమాలతో ప్రజలు రోడ్ల పై ఉంటే ఆ పార్టీ నేతలు మాత్రం ప్రజలకు దూరంగా ఉన్నారు. కేవలం ఇళ్ల పట్టాలకు సంబంధించిన ఉద్యమాలు మినహా పెద్దగా మరే ఉద్యమాలు నిర్మించిన దాఖలాలు పార్టీలకు లే కపోవడం గమనార్హం. కేవలం పార్టీల మనుగడకే అలా ఒక రోజు, రెండు రోజులు మాత్రమే తూతూ మంత్రంగా నిర్వహించడం ఆ తరువాత మళ్లీ పట్టించుకోకపోవడంతో వామపక్షాలపై ప్రజలలో నమ్మకం సన్నగిల్లుతోంది. పార్టీలకు అంతో ఇంతో బలం ఉన్న ఖమ్మం, న ల్లగొండలలోను రోజు రోజుకు బలహీనపడుతున్నాయి. సిద్ధాంతాల ప్రాతిపాదికన రాజకీయాలు చేసే కమ్యూనిస్టు పార్టీలు కూడా స్వార్థాల కోసం ప్రజల ప్రయోజనాలను బలిపెడుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో విఫలమవుతున్న కామ్రెడ్లు

రాష్ట్ర విభజనకు ముందు సమైక్య రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించిన కామ్రెడ్లు తర్వాతి కాలంలో మాత్రం ప్రజా పోరాటాలు చేయడంలో విఫలమవుతున్నారు. 1999–2004 మధ్య కాలంలో నాటి చంద్రబాబు సర్కారుకు చుక్కలు చూపించారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ చేసిన ఉద్యమం, అణగదొక్కేందుకు సర్కారు చేసిన ప్రయత్నంలో జరిగిన కాల్పులలో లో పార్టీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. ప్రపంచ బ్యాంకు జీతగాడిగా ఆయనన ముద్ర వేసిన కామ్రెడ్లు నిరంతరం ప్రజల మధ్యే ఉన్నారు. కామ్రెడ్ల ఉద్యమాలను తమకు అనుకూలంగా మలుచుకున్న కాంగ్రెస్‌పార్టీ వామపక్షాలతో జతకట్టి 2004 సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసింది. సిపిఐ7, సిపిఎం 9 స్థానాలలో విజయం సాదించాయి. ఈ మధ్య కాలంలో పార్టీకి లభించిన అతిపెద్ద గెలుపు ఇదే. ఇక ఆ తరువాత వైఎస్ సర్కారుపై పోరాటాలు చేసినప్పటికి వామపక్షాలు పెద్దగా పుంజుకోలేదు సరికదా తమ బలాన్ని రోజు రోజుకి కోల్పోయి ఉనికి కోసం ఆరాట పడాల్సిన పరిస్థితికి వచ్చాయి. రాష్ట్ర విభజన అనంతరం పార్టీలు రెండు రాష్ట్రాలకు ప్రత్యేక శాఖలు ఏర్పాటు చేసుకున్నప్పటికి ప్రజా క్షేత్రంలోకి వెళ్లడంలో విఫలమవుతన్నాయి.

స్వప్రయోజనాల కోసమే అగ్రనేతల ఆరాటం

వామపక్ష పార్టీల నాయకులను సిద్దాంతాలను నమ్ముకుని రాజకీయాలు చేసేవారిగా అందరు గౌరవిస్తారు. కానీ కమ్యూనిస్టులకు ఒకపుడు కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లాలో నేతలు మాత్రం వారి స్వప్రయోజనాల కోసం పార్టీని బలి పెట్టారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో సిపిఐ అగ్రనేతగా ఉన్న ఓ మాజీ ఎమ్మెల్సీ పార్టీ పేరుతో కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారని ఖమ్మం సిపిఐ నేతలే ఆరోపిస్తున్నారు. ఆయన వ్యవహారశైలి వల్ల మొత్తం పార్టీకే తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి ఆయన తనయుడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా ఆయన మాత్రం సిపిఐలో ఉన్నారు. ఖమ్మం జిల్లా అంటేనే సిపిఎం నేతలు తమ సొంత ఇలాఖాగా భావించే వారు. ప్రస్తుతం పార్టీ అగ్రనేతగా కొనసాగుతున్న వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కార్పోరేట్ వర్గాలతో కుమ్మక్కయి పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టడంతో ఇప్పటికి పార్టీ కోలుకునే పరిస్థితులు లేకుండా పోయాయి. పార్టీ నిర్వహిస్తున్న వ్యాపారాలన్ని ఆయన కనుసన్నలలోనే జరుగుతున్నాయి. బూర్జువా పార్టీల నేతలలో ఉన్న స్వార్థబుద్ధి కమ్యూనిస్టు నేతలకు కూడా అంటుకోవడంతో పార్టీ క్యాడర్ జీర్ణించుకోలేక తలో దారిన వెళుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాస్తో కూస్తో ఉనికిలో ఉన్న మూడు ప్రధాన వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం,న్యూడెమొక్రసిలు మాత్రమే అక్కడక్కడ తమ ఉనికి కోసం సభలు సమావేశాలు నిర్వహిస్తున్నాయి.

వరుస ఎన్నికలలో దారుణ పరాజయాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన అన్ని ఎన్నికలలోన వామపక్ష పార్టీలు దారుణంగా ఓడిపోతున్నాయి. పార్టీకి కంచుకోట లాంటి ఖమ్మం కార్పోరేషన్ ఎన్నికలలో కేవలం నాలుగు స్థానాలకే వామపక్షాలు పరిమితమయ్యాయి. గ్రేటర్ వరంగల్‌లో ఒక్కస్థానంతో తృప్తి చెందితే గ్రేటర్ హైదరాబాద్‌లో కనీసం ఖాతా కూడ తెరవలేకపోయాయి. తెలంగాణ ఉద్యమానికి మద్దతునిచ్చిన సిపిఐ ఈ ప్రాంతంలో బలపడేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. కానీ టిఆర్ఎస్ ఆ అవకాశం ఇవ్వలేదు.

రాష్ట్రంలో మినీ ఎన్నికలుగా భావించిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో వామపక్షాలు దారుణ పరాభ వాన్ని చవిచూశాయి. పార్టీకి పట్టు ఉన్న





నల్లగొండ, ఖమ్మం స్థానంపై ఆశలు పెట్టుకుని భారీగా ప్రచారం నిర్వహించాయి. తొమ్మిది వామపక్ష పార్టీలు ఉమ్మడి అభ్యర్థిని బరిలో దింపి పోరాడినప్పటికి ఫలితం దక్కలేదు. పైకి కలిసినట్టు నటిస్తున్న నేతలు లో లోపల మాత్రం ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. వామపక్షాల కలియక సాధ్యం కాదని సామాన్య ప్రజలకు కూడ అర్థమవుతుంది. వరంగల్, మెదక్ పార్లమెంటు, నారాయణఖేడ్ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో కూడ దారుణ ఓటములు తప్పలేదు. ప్రతి ఎన్నికలలోను వరుసగా ఓటములు ఎదరవుతుండడంతో క్యాడర్ కూడ ఇతర పార్టీల వైపు చూస్తోంది.

ఖమ్మం ఇటీవల జరిగిన వలసలు పార్టీకి ఆందోళన కలిగించేవే. జిల్లాలో వందలాది మంది ఎంపిటిసిలు, పాల్వంచ జడ్పిటిసి వంటి కీలక నేతలు కూడ టిఆర్ఎస్‌లోకి జంప్ అయ్యారు. నల్లగొండ జిల్లాలో కేవలం దేవరకొండ నియోజకవర్గానికి పరిమితమయిన సిపిఐ అక్కడ కూడా టిఆర్ఎస్ ను ఎదుర్కొని నిలబడలేకపోతుంది. ఒకపుడు సిపిఎం పార్టీకి సంబంధించి నల్లగొండ జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న నోముల నర్సింహయ్య వంటి నేతలు గ్రూపుల గొడవతో ఇతర పార్టీలలోకి మారడం సిపిఎంకు పెద్ద లోటు. ఇక ఖమ్మం జిల్లాలోని పాలేరు అసెంబ్లీ స్థానానికి త్వరలో జరిగే ఉప ఎన్నిక పెద్ద సవాల్‌గా మారింది. గెలుపు సంగతి తరువాత కనీస ఓట్లనైనా సాదించాలని వామపక్ష పార్టీలనేతలు ప్రయత్నిస్తున్నారు. కర్ణుడి చావుకి వంద కారణాలన్నట్లు... తెలంగాణలో వామపక్షాలు బలహీనపడడం వెనుక కూడ అనేక కారణాలు కనిపిస్తున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే కొద్ది రోజులలో తెలంగాణలో కూడ వామపక్షాలు ఉండేవట అని చెప్పుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి.


ప్రాజెక్టులకు కాంగ్రెస్ అడ్డుపడుతోంది

వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి



మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలో నిర్మించే ఉదండాపూర్ జలాశయం నిర్మాణానికి జరుగుతున్న భూసేకరణను కాంగ్రెస్ పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖమంత్రి లక్ష్మా రెడ్డి మండిపడ్డారు. ఈ పార్టీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులకు తక్కువ పరిహారం అందించారని.. ఇప్పుడు తెరాస ప్రభుత్వం ఎక్కువ పరిహారం అందిస్తోందని మంత్రి తెలిపారు. భూసేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నా కాంగ్రెస్ నేతలు వారిని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి, వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను సైతం స్వీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గతేడాది నిమ్స్‌లో నాటిని మొక్కలు వందశాతం పెరిగాయని మంత్రి తెలిపారు. మహ బూబ్ నగర్ జిల్లాలో ఇప్పటికే 50 లక్షల మొక్కలు నాటామని.. వర్షాభావ పరిస్థితుల్లో నెమ్మదించినా.. జిల్లాలో రెండు కోట్ల మొక్క లు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు.

సూర్యాపేటలో హరితహారంపై నిర్లక్ష్యం



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమం జిల్లాలో ఆచరణలో ఆసక్తిని చూపడం లేదు. ఓ వైపు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు మొరపెట్టుకుంటున్నారు. పెన్‌పహాడ్ మండలం అనిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటేందుకు ఉపాధిహామీ కూలీలు గుంతలు తీశారు. ఆయా గుంతల్లో నాటేందుకు తెచ్చిన మొక్కలను నాటకుండా అలానే ఒక్కో గుంతలో రెండు నాలుగు మొక్కలు వేసి వాటిని పాతకుండా వదిలివేశారు. దీంతో మొక్కలు ఎండి, ఇన్నాళ్ల శ్రమవృథాగా పోతోందని పలువురు పేర్కొంటున్నారు.


అక్రమాలకు పాల్పడిన ఎమ్మార్వోపై వేటు



ఖమ్మం, మేజర్‌న్యూస్ : కొంతమంది ప్రభుత్వ అధికారులు డబ్బు కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. సర్కారీ భూములను కాపాడాల్సిన అధికారులు కాసులకు కక్కుకుర్తి పడి ఏకంగా అడిగి వారికి ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేయించి జేబులు నింపుకొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి పేరిటి రిజిస్టషన్ చేసిన ఎమ్మార్వోపై వేటు పడింది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల తహశీల్దార్ మాధవి అధికార దుర్వినియోగానికి పాల్పడటంతో ఆమెపై వేటు వేశారు. మండలంలోని రాజు పాలెం గ్రామానికి చెందిన ఐదెకరాల ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ఆమెతో పాటు గ్రామ వీఆర్వో ఎంవీఎస్ చారీని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ లోకేష్ కుమార్ శనివారం ఆదేశాలు జారీచేశారు.

గొర్రెలు రీ సైక్లింగ్ కాకుండా కఠిన చర్యలు


వరంగల్ రూరల్ కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్ర మంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ రూరల్ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1924 యూనిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. మిగిలిన 2000 యూనిట్లను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తామన్నారు. జిల్లా వాతావరణానికి అనువుగా అనంతపురం జిల్లాకు చెందిన గొర్రెలు ఉంటున్నాయని మొదటి విడతలో సరిపోను గొర్రెలు అందుబాటులో ఉన్నాయన్నారు. మిగిలిన వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకుని ఇతర రాష్ట్రాలలో కొనుగోలు చేస్తామన్నారు. గొర్రెల మేత కోసం సరిపోను విత్తనాలు అందుబాటులో ఉంచామన్న ఆయన అక్కడక్కడ ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను కూడా వాటి మేత కోసం యాదవులకు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో జెడిఏ అశోక్, జాయింట్ కలెక్టర్ వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర ఉత్కంఠ మధ్య పొన్నం దీక్ష

- **పోలీసుల కనుసన్నల్లో దీక్ష శిబిరం**
- **అనుమతి నిరాకరణతో ఇంటి వద్దే ఆమరణ దీక్ష**
- **కార్యకర్తల నినాదాలతో వెనుదిరిగిన పోలీసులు**
- **సంఘీభావం తెలిపిన అన్ని ప్రతిపక్షాలు, ప్రజలు**
- **దుమారం లేపిన జానారెడ్డి వ్యాఖ్యలు**
- **రాష్ట్రంలో అహంకార పాలన కొనసాగుతోంది : జానారెడ్డి**
- **కెసిఆర్ సోయిలేక మత్తులో ఉండి కాలెజి ప్రకటించావా: జీవన్‌రెడ్డి**
- **ఏ క్షణం ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి : మృత్యుంజయం**



కరీంనగర్–సూర్యప్రధానప్రతినిధి : కరీంనగర్ జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ శనివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఉదయం తల్లి దీవెన తీసుకొని 10.15 గంటలకు దీక్ష ప్రారంభమైంది. పొన్నం ప్రభాకర్‌కు జిల్లా అధ్యక్షుడు కటకం మృత్యుంజయం పూలమాల వేసి ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు. శుక్రవారం రాత్రినుండే జిల్లా కేంద్రంలో పొన్నం దీక్ష తీవ్ర ఉత్కంఠకు తెరలేపింది. పొన్నం నివాస సమీపంలో సుమారు 250 మంది పోలీసులను మోహరించారు. పొన్నం తన నివాసంలో దాదాపు 200 మంది కార్యకర్తలతో ఇంటిలోనే ఉండి తాళాలు వేసుకున్నారు. దీక్షకు అనుమతి కావాలని పెట్టుకున్న దరఖాస్తును ప్రభుత్వం శాంతిభద్రతల పేరుతో తిరస్కరించగా, ఏ సమయంలోనైనా హౌస్ అరెస్టు చేసే పరిస్థితి ఉందనే సమాచారం తెలియడంతో పోలీసులు వ్యూహాలకు చెక్ పెడుతూ వినూత్నంగా వేదికను ఇందిరాచౌక్ వద్ద కాకుండా తన నివాసం వద్దనే దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజలకు ఇబ్బందవుతుందని దీక్షను విరమించాలని సిఐలు సదానందం, మహేష్ కోరగా అక్కడున్న కార్యకర్తలు పోలీస్ గో బ్యాక్, కెసిఆర్ డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు చేసేదేమి లేక దీక్ష శిబిరంనుండి వెళ్లిపోయారు. అనుక్షణం ఎసిపి, డిఎస్‌పి, సిఐల కనుసన్నల్లోనే ఈ దీక్ష కొనసాగింది. జిల్లా నలుమూలలనుంచి వందలాదిగా కాంగ్రెస్ శ్రేణు లు, పొన్నం అభిమానులు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున దీక్ష శిబిరాన్ని చేరుకొని తమ సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ శాసనసభ పక్షనేత కె. జానారెడ్డి మధ్యాహ్నం 2గంటల సమయంలో దీక్ష శిబిరా నికి చేరుకొని పొన్నం ప్రభాకర్‌కు తన సంఘీభావాన్ని ప్రకటించారు.

కెసిఆర్ అహంకారంతో పాలిస్తున్నాడు : జానారెడ్డి, జీవన్‌రెడ్డి

ముఖ్యమంత్రి కెసిఆర్ అహంకారంతో పాలన కొనసాగిస్తున్నాడని కాంగ్రెస్ నేతలు జానారెడ్డి, జీవన్‌రెడ్డిలు అన్నారు. పొన్నంకు సంఘీభావం తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో హింసకు తావు లేకుండా, గాంధేయ మార్గంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని వారు తీవ్రంగా ఆక్షేపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కెసిఆర్ వలె ప్రవర్తిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ప్రజల ఆకాంక్ష నెరవేరేది కాదని, అహంకారపూరితంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రతిపక్ష పార్టీలను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు కనపడుతున్న ప్రతి అభివృద్ధి కాంగ్రెస్ చేసినదే అనే విషయాన్ని కెసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో శాసనసభ్యులందరిచేత రాజీనామా చేయించి తమ తడాఖ చూపించామని, అప్పుడు మీ బలమెంతో తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రావడంలో కాంగ్రెస్ అగ్రభాగంలో ఉందనే విషయం మరవకూడదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 2014 ఆగస్టు 5న జిల్లాకు వచ్చి కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చి తనకు జన్మనిచ్చిన గడ్డ మెదక్‌కు కాలేజీని మంజూరు చేయించుకొని 750 కోట్ల రూపాయలు విడుదల చేసుకున్నారని, అంతకముందే కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ మంజూరుకు ప్రతిపాదనలు పంపినా, పట్టించుకోకపోవడం చూస్తుంటే కరీంనగర్ ప్రజలపై అతనికి మమకారం ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. కరీంనగర్‌కు వైద్య కళాశాల ఇస్తారా లేదా ఏదో ఒకటి తేల్చి చెప్పాలని, లేకుంటే రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్సేనని, అప్పుడు కరీంనగర్‌లో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేస్తామని ఉద్ఘాటించారు. కరీంనగర్‌కు వైద్య కళాశాల మంజూరు చేస్తామని ప్రకటించినప్పుడు నీకు సోయి లేదా, మత్తులో ఉండి మాట్లాడావా అని ముఖ్యమంత్రిని నిలదీసారు. జిల్లాకు మెడికల్ కళాశాల తేలేని చేతకాని మంత్రి ఈటల రాజేందర్ తాను మాత్రం ప్రైవేట్ వైద్య కళాశాలను తెచ్చుకొని వ్యాపారం చేయడం సరైన పద్దతేనా అని ఆరోపించారు.

కాంగ్రెస్ శ్రేణులను డైలామాలో పడేసిన జానారెడ్డి వ్యాఖ్యలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తొలిసారి కరీంనగర్ పర్యటనకు వచ్చిన సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పేదవారి ఆరోగ్యంకోసం మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. సంఘీభావం తెలపడానికి వచ్చిన జానారెడ్డి వ్యాఖ్యాలు కాంగ్రెస్ శ్రేణులను డైలామాలో పడేసాయి. దీక్ష ప్రారంభమై కొన్ని గంటలు గడవకముందే దీక్ష పూర్తవుతుందనే నమ్మకం తనకు లేదని, కరీంనగర్‌లో ఉన్న జాతీయ రహదారి, వరద కాలువ, జిల్లాలోని అభివృద్ధి అంతా తనవల్లనే జరిగాయని అనడంతో అందరు నివ్వెరపోయారు. అంతే కాకుండా ఆమరణ నిరాహార దీక్షను నిరంతర నిరవధిక దీక్షగా మార్చుకోవాలని, జిల్లాకు మెడికల్ కళాశాల రాకుంటే ప్రభాకర్ ఆత్మ క్షోభిస్తుందని అనడంతో అంద రూ ఒక్కసారిగా ఖంగుతిన్నారు. గ్రామ గ్రామాన దీక్ష శిబిరాలు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సూచించారు. అక్కడున్న కార్యకర్తలు, ప్రజలు కెసిఆర్ ఏజెంటా లేదా కాంగ్రెస్ నాయకుడా అని చర్చింకుకోవడం కొసమెరుపు.

నేడు మంత్రి జి. జగదీష్‌రెడ్డి పర్యటన



సూర్యాపేట, మేజర్‌న్యూస్: ఎస్సీఅభివృద్ధి, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సూర్యాపేట పట్టణంలోని పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు సమాచారం.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి



ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అధికారులను జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ ఆదేశించారు. స్థానిక కలెక్టరు కార్యాలయంలో శనివారం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టరు డా॥ భాస్కర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యస్‌హెచ్ 216 గుండు గొలను నుండి కొవ్వూరు రోడ్డు పనులు సంవత్సర కాలంగా సక్రమంగా జరగకపోవడంపై అధికారులను కలెక్టరు ప్రశ్నించారు. కాంట్రాక్టర్లతో పనిచేయించలేదు, చేయని కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోలేదు, ఇలా అయితే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి యస్ఇ నిర్మలను కలెక్టరు ఆదేశించారు. నరసాపురం మైనర్ పోర్టుపనులు కూడా ముందుకు సాగకపోవడంపై కలెక్టరు ఆగ్రహం వ్యక్తంచేశారు. జిల్లాలో పోలవ రం నిర్వాసితులకు అందజేసిన ప్యాకేజీలను ఎవరెవరికి ఏఏమేర సొమ్ములు, భూములు, ఇళ్ళస్థలాలను ఇచ్చినదీ లబ్ధిదారుల వారీగా డేటా నమోదు చేయాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో పట్టణ పేదల గృహనిర్మాణ పథకంలో పేదలకు గృహాలు నిర్మించి ఇచ్చేందుకు లబ్ధిదారులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా షాపులు, గృహాలు తదితర వాటికి ఆక్రమణలకు గురైతే జంగారెడ్డి గూడెం ఆర్‌డిఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టరు డా॥ భాస్కర్ తెలపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు, అదనపు జాయింట్ కలెక్టరు యంహెచ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఓ పిచ్చి తుగ్లక్ : పొన్నం ప్రభాకర్



కరీంనగర్, మేజర్‌న్యూస్ కేసీఆర్ ఓ పిచ్చి తుగ్లక్. ఆయనకు పిచ్చి పట్టింది అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. పాత కేసీఆర్‌ను అవుతానని పదే పదే చెబుతున్నారని, అంటే.. గల్ఫ్ ఏజెంట్‌గా మారి దొంగ పాస్‌పోర్టులతో ప్రజలను మోసం చేస్తారా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు కోసం శనివారం నుంచి తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కొండగట్టులోని ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. సీఎం దగ్గర మాట్లాడే దమ్ములేని ఈటల రాజేందర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా నిరశన దీక్షకు పొన్నం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నా పోలీసులు ఇప్పటికీ దీక్షకు అనుమతి ఇవ్వలేదు. దీంతో కరీంనగర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. సిరిసిల్లలో దళితులపై దాడిని కాంగ్రెస్ ప్రశ్నిస్తే సీఎం కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని పీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్ అన్నారు.

ప్రజలు నవ్వుకుంటున్నారు : మర్రి శశిధర్‌రెడ్డి

రాష్ట్రమంతా పర్యటించి ప్రతిపక్షాల బండారం బయటపెడతానన్న సీఎం కేసీఆర్ ప్రకటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కోర్టులను ఆశ్రయించైనా అడ్డుకుంటామని తేల్చిచెప్పారు.

మల్లన్న సేవలో మంత్రి శిద్ధా దంపతులు



శ్రీశైలం, మేజర్‌న్యూస్ : శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారిని శుక్రవారం రాత్రి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం చేసుకున్నారు. శనివారం తెల్లవారు జామున స్వామి, అమ్మవార్ల మహా మంగళ హారతి సేవలో పాల్గొని రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శిద్ధా దంపతు లకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగపరచుకోండి



నరసాపురం, మేజర్‌న్యూస్ : బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సూచించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బిసి రుణాల్ని 2 వ వార్డు పొన్నపల్లికి చెందిన పొన్న పల్లి సొసైటీకి ట్రక్ అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఆర్థిక పరిపుష్టికి టిడిపి ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు అందజేస్తుందన్నారు. నియోజకవర్గంలో 501 మందికి రూ. 2 కోట్ల 14 లక్షలు రుణాలు ఇప్పటివరకు అందించామని ఎమ్మెల్యే బండారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎఎంసి చైర్మన్ రాయు డు శ్రీరాములు, నాయకులు బర్రె ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్ది రాజు, కొపనాతి కృష్ణ, సొసైటీ సభ్యులు బొడ్డు నాగరాజు, ముప్పతి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కమింగా కాల్‌లిస్ట్‌లో ప్రముఖుల ఫోన్ నంబర్లు

మల్టీ నేషనల్ కంపెనీలకు డ్రగ్స్ సరఫరా



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : డ్రగ్స్ కేసు వ్యవహారం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్ మైక్ కమింగాను సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. చంచలగూడ జైల్లో ఉన్న అతడిని సిట్ అధికా రులు శనివారం అదుపులోకి తీసుకుని మూడు రోజులపాటు ప్రశ్నించనున్నారు. కమింగా కాల్ లిస్టులో ప్రముఖుల ఫోన్ నంబర్లు ఉన్నట్లు సమాచారం. ఈ విచారణ ఆధారంగా మరికొందరికి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. నెదర్లాండ్స్‌కు చెందిన కమింగా నగరంలోనే నివాసం ఉంటు న్నాడు. అతడు హైదరాబాద్ యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడ్డాడు. ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలకు సలహాదారుగా పనిచేస్తున్న కమింగా చాలామంది సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు డ్రగ్స్ సరఫరా చేసినట్టు తెలుస్తోంది. ఈ కేసులో కొంతమంది సినీ నటులకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కమింగా కాల్ లిస్టు లో సుమారు 1500 మంది సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల ఫోన్‌నంబర్లు ఉన్నాయని తెలుస్తోంది. మల్టీ నేషనల్ కంపెనీలకు డ్రగ్స్ సరఫరా చేయడంలోను కమింగా కీలక పాత్ర పోషించాడని భావిస్తున్నారు.

చేనేత మగ్గంతో సెల్ఫీ దిగుదాం

చేనేత టెక్స్‌టైల్స్ కార్యదర్శి ఐఎస్ నరేష్


విజయవాడ, సూర్యబ్యూరో : ప్రధానమంత్రి పిలువు మేరకు ప్రతి ఒక్కరం చేనేత, ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని చేనేత, టెక్స్‌టైల్ కార్యదర్శి, మరియు కమిషనరు ఐ శ్రీనివాస శ్రీ నరేష్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయంలో శనివారం విలేఖర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీ నరేష్ మాట్లాడుతూ విశిష్టమైన మన బారతీయ సంస్కృతికి ప్రతీకలు మన చేనేత వస్త్రాలు. అపురూపమైన నైపుణ్యతతో, సృజనాత్మకతతో చేనేత పారిశ్రామికులు అహర్నిశం కష పడి తయారు చేసే ఇంద్రధనస్సులే మన చేనేత వస్త్రాలన్నారు. యువత చేనేత వస్త్రాలను ప్రోత్సహించాల్సి వుందన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో చేనేత మగ్గంతో సెల్ఫి వేదికను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫోటోలు దిగి వాటిని సామాజిక మాధ్య మాల్లో ప్రచారం కల్పించాలని కోరారు. భారతదేశ చరిత్రలో స్వదేశీ ఉద్యమం అంకురార్పణ కావించబడిన దినంగా 1905 ఆగస్టు7 ప్రఖ్యాతిని పొందింది. ఆరోజు నుండి విదేశీ వస్త్రాలు బహిష్కరణ కావించబడినవి. ఆ స్ఫూర్తిని మననం చేసు కుంటూ మన ప్రధానమంత్రి మోది 2015 ఆగష్టు నుండి ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవం జరుపవలసినదిగా పిలుపునిచ్చారు. విజయవాడలో పెద్దఎత్తున నిర్వహించ బోతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో చేనేత వస్త్రాల గురించి అవగాహన కల్పించుటకు ఆగస్ట్ 7న హ్యాండ్లూం వాక్‌ను స్వరాజ్ మైదానం నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు దాదాపుగా వేయ్యి మందితో విజయవాడలో నడక కార్యక్రమంలో మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా 13 జిల్లాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

- ప్రజలు ఆహ్లాదంగా సేదతీరే సదుపాయాలు కల్పించాలి
- మొక్కలను నాటి సుందరంగా తీర్చిదిద్దండి
- పాఠశాల విద్యార్థుల్లో పచ్చదనంపై చైతన్యం
- హరిత, సుందరీకరణ సంస్థ సమీక్షలో సీఎం చంద్రబాబు






వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత నివ్వాలని, పట్టణాల్లో ప్రజలు సేదతీరేందుకు ఆహ్లాద వాతావరణం ఏర్పర్చాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత హరిత, సుందరీకరణ సంస్థ పనితీరు, భవిష్యత్తు కార్యక్రమాలను సమీక్షించారు. సుందరీకరణ, హరిత వాతావరణ సృష్టిలో స్థానికులను, పాఠ శాల విద్యార్థులలో పచ్చదనం ద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, మొక్కలు నాటే అంశాల్లో చైతన్యం నింపాలని ముఖ్యమంత్రి అధికారులను కోరారు. స్థానిక సంస్థలను, సంక్షేమ సంఘాలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలు ఎంతవరకు పెరిగాయి? పచ్చదనం ఎంత శాతం వృద్ధి చెందింది? మన కృషి ఫలించింది?అనే అంశాలపై తరచూ సమీక్షిస్తూ తదనుగుణ, తదనంతర కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నగరాలు, పట్టణాల్లో సుందరీకరణ, పచ్చదనం సృష్టిలో మహిళలను భాగస్వాములను చేయాలని కోరారు. ఉద్యాన వనాల సృష్టిలో కార్పోరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని, సంయుక్తంగా నిర్వహించే విధానాలను పాటించాలన్నారు. నగరాలు, పట్టణాల సుందరీకరణతో ఒక ఆహ్లాదవాతావరణం నెలకొంటుందని, మానసికోల్లాసం కలుగుతుందని, పర్యాటక అభివృద్ధికి మార్గం ఏర్పడుతుందని సీఎం అన్నారు. మొక్కలు నాటే పరిస్థితి నుంచి చెట్ల నాటే దశకు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిదని, పర్యావరణ పరిరక్షణకు హరితవనాల సృష్టికి సాంకేతికతను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. వృక్ష నిధి (ట్రీ బ్యాంకు) ఏర్పాటు చేసి చెట్లను కాపాడాలని ముఖ్యమంత్రి కోరారు. యధాతథంగా పెకిలించి తీసుకువచ్చిన వృక్షాలను మరోచోట నాటేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. చెట్లను కొట్టేయడానికి వీల్లేదని, పెకిలించి తీసుకు వచ్చి నాటే అవకాశం ఉంటే తప్పక వాటిని కాపాడి తీరాల్సిందేనన్నారు. కాన్సెప్ట్ పార్కుల రూపకల్పన, అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత హరిత, సుందరీ కరణ సంస్థ (ఎ.పి.యు.జి.బి.సి) సూచనలు, సలహాలను ఇవ్వాలని కోరారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలో సంస్థకు జోనల్ కార్యాలయాల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ముఖ్య మంత్రికి వివరించారు. బహిరంగ ప్రదేశాలు, ఖాళీ ప్రదేశాలు, కాల్వ ఒడ్డు ప్రాంతాలు, నదీముఖద్వారాలు, జలవనరుల ప్రాంతాలు, రహదారుల పక్క ప్రదేశాలు, రహదారి మధ్య ప్రదేశాలు, సంస్థల ప్రాంగణాల్లో పచ్చదనం సృష్టిం చడం, సుందరీకరించడం తమ సంస్థ లక్ష్యాలని వివరిస్తూ ఇప్పటిదాకా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత హరిత, సుందరీక రణ సంస్థ సేవలు పొందుతున్న జాబితాలో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డిఏ), పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలు, దేవాలయాలు, టిటిడి, జల వనరుల శాఖ, విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులు, జాతీయ రహదా రులు, పట్టణ ప్రాంత అభివృద్ధి సంస్థలు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఉన్నాయని అధికారులు వివరించగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఇప్పటి దాకా తమ సంస్థ రాష్ట్రంలో 145 పార్కుల సుందరీకరణ చేపట్టిందని, అలాగే జలవనరుల ముఖద్వారాలు 26, రహదారులు, రహదారుల మధ్య ప్రదేశాలు, ట్రాఫిక్ కూడళ్లు తదితర 352 ప్రదేశాల్లో సుందరీకరణ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అరవై ఎనిమిది చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాలు, 5 కొండ ప్రాంతాల్లో వివిధ రకాల ఫల, పుష్ప మొక్కలు నాటిందనిసంస్థ అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 23 దేవాలయాల్లో, 11 విశ్వ విద్యాల యాల్లో, 12 వైద్యశాల్లో, 8 జాతీయ రహదారుల పక్కన సుందరీ కరణ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మొత్తం 650 కార్య క్రమాల మీద దృష్టి పెట్టామని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో సమగ్ర సుంద రీకరణ, మొక్కలు నాటే నమూనాల రూపకల్పన, శిక్షణ, సామర్థ్య అభివృద్ధికి ప్రాధాన్యత నివ్వాలని సీఎం సూచించగా అధికారులు వివరణ ఇచ్చారు. విశాఖ, విజయవాడ, శ్రీకాళహస్తిలలో కేంద్రీయ మొక్కల పెంపక కేంద్రాలున్నాయని, అలంకరణ మొక్కలు, పొదల మొక్కలు, ఖర్జూర జాతి మొక్కల అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని పురపాలక సంఘాలలో ప్రధాన రహదారి మధ్య సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుచేసి మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి కోరారు. తిరుపతి అవిలాల చెరువు, తిరుమలలో ల్యాండ్ స్కేప్ అభి వృద్ధి ఏర్పాట్లు, అందుకుబ ఋహత్తర ప్రణాళిక తయారు చేశామని, ఈ అంశంలో టీటీడీకి సహకారం అందజేస్తామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఉద్యాన వన ఉత్పత్తులు, సేవలు తదితర సమాచారం కోసం గో గ్రీన్ ఏపీ పేరుతో సంస్థ ఒక యాప్‌ను తయారు చేసింది.

యాప్ ని డౌన్ లోడ్ చేస్తే అది సమగ్ర సమాచారం ఇచ్చే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. కాగా రాష్ట్రంలో 20 పార్కులలో ప్రయోగాత్మకంగా ఔట్ డోర్ ఫిట్ నెస్ కేంద్రాలు, ఆటవస్తువుల ఏర్పాటు చేయాలని సంస్థ సంకల్పాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. డ్రోన్ల ద్వారా మొక్కల జాబితా సేకరించాలని, ఏఏ ప్రాంతాలలో ఎంతెంత పచ్చదనం ఉందీ అంచనా వేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఎక్కడెక్కడ మొక్కలు నాటాలి, ఎక్కడ పచ్చదనం తేవాలో నిర్ధారణకు రావాలని ఆయన సూచించారు. కాగా శివధర్ సోమ రాసిన ఏన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ జర్నీ, స్టార్టప్ స్టోరీ అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ఆవిష్కరించారు.

కాపులకు న్యాయం చేసేందుకు నివేదిక



విజయవాడ, సూర్యబ్యూరో : కావులకు న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి వీలైనంత త్వరలో నివేదిక తెప్పించాలని పనిచేస్తుంటే ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ముద్రగడ పద్మనాభం తీరు ఉందని మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ చెప్పారు. స్థానిక సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం యొక్క పాద యాత్రపై అనుసరిస్తున్న తీరు వింతగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వీలై నంత త్వరలో నివేదికను తెప్పించి మంత్రి వర్గంలో చర్చించి అసెంబ్లీ తీర్మానం ద్వారా చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తున్నారన్నారు. ఈ సమయంలో పాద యాత్ర అంటూ ప్రజలను ఇబ్బంది పెట్టడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వాన్ని ముద్రగడ లక్ష్యంగా చేసుకుని జగన్ చెప్పిన్నట్లు చేస్తున్నారన్నారు. జగన్ ప్లీనరిలో కావుల కోసం ఒక మాట మాట్లాడలేదన్నారు. ముద్రగడ జగన్ ఆడించినట్లు ఆడుతున్నారన్నారు. ప్రభుత్వంతో కలసి ఒక మంచి పని చేస్తుంటే దానికి వ్యతిరేకంగా లేఖలు రాస్తారన్నారు. 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కావుల కోసం అడగని వ్యక్తి ఈరోజు ప్రశ్నిస్తున్నారన్నారు. మంత్రిగా పనిచేసి ఎం.పీగా పనిచేసిన సమయంలో గుర్తుకురాని కావుల విషయంపై ఈ రోజు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కావుల పట్ల నిబద్ధతతో ఉన్నారన్నారు. పాదయాత్ర కోసం అనుమతి తీసుకోమంటే తీసు కోరు. మంచి పనిచేస్తున్న ముఖ్యమంత్రికి లేఖ రాసి ఆపాయింట్‌మెంట్ తీసు కుని విషయంపై చర్చించాలన్నారు. బి.సీ కమీషన్ వద్ద కూడా ఆపాయింట్ మెంట్ తీసుకుని మాట్లాడాలని ముద్రగడకు సూచించారు.

మీ కుటుంబానికి తరతరాలుగా పదవీకాంక్ష

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావ్



విజయవాడ, సూర్యబ్యూరో : ఎరుకుల గుడిసెలను తగులబెట్టిన సంస్కృతి మీ కుటుంబానిది, హైదరాబాద్ సెక్రటేరియట్‌లో చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దిం చేయాలని 350 మంది రాయలసీమ గుండాలకు బుర ఖాలు ధరించి దాడి చేయిం చిన ఘనత మీ తండ్రిది. పదవీ కాంక్ష మీ కుటుం బానికి తరతరాలుగా వస్తోందని, ప్రతిపక్ష నాయకుడు జగన్‌ను ఉద్దేశించి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కిమిడి కళావెంకట్రావ్ విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒక పార్టీకి నాయకత్వం వహించే వాళ్లు మాట్లాడే మాటల్లాగా ఉండటం లేదని, అధికారం పక్షాన్ని పాలసీలపైన నిలదీయాలన్నారు. రైతుల సంక్షేమం, ఇరిగేషన్ ప్రాజెక్టులు వంటి అంశాలపై ప్రభుత్వం పనులను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఉపయోగపడే మంచి విమర్శలు చేయవచ్చు కదా అని అన్నారు. నరికేస్తాం, ఖూనీలు చేస్తాం అంటూ మాట్లాడే మీరు రాజకీయం ఏమి చేస్తారు, ప్రజా సమస్యలపై ఎపడు స్పందిస్తారని కళావెంకట్రావ్ ప్రశ్నించారు. మీకు పరివర్తన రాదు, పదవీ కాంక్ష మీ కుటుంబానికి తరతరాలుగా వస్తోంది. ప్రజలకు జగన్ మనస్తత్వం స్పష్టంగా అర్ధమవుతుందన్నారు. ఇలాంటి వ్యక్తులకు రాజకీయ వ్యవస్థలో స్థానం లేదని కళావెంకట్రావ్ పేర్కొన్నారు.


రెండేళ్లలో 500 కోట్ల వ్యాపార లక్ష్యం

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

విజయవాడ, సూర్యబ్యూరో : జిసిసి ద్వారా రాబోయే రెండు సంవత్సరాల్లో రు.500 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖామంత్రి నక్కాఆనంద్‌బాబు అన్నారు. స్థానిక మురళీపార్చున్ హోటల్ లో శనివారం నన్నారి షర్బత్ టెట్రాఫ్యాక్, త్రిఫలా షర్బత్ ట్రెట్యాప్యాక్‌ని మంత్రి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన నూతన ఆంధ్రప్రదేశ్ లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న గిరిజన సహకార సంస్థ (జిసిసి) యొక్క సాలీనా టర్నోవర్ 3 సంవత్సరాల క్రితం రూ. 90 కోట్ల ఉండగా గత ఏడాది రు. 247 కోట్ల మేర లక్ష్యాలను సాధించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రు. 317 కోట్ల టర్నోవర్ లక్ష్యం దిశగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న 25 లక్షల గిరిజనులకు ప్రత్యంగానో, పరోక్షంగానో జిసిసి ద్వారా సేవలందిస్తున్నాం. ముఖ్యంగా గిరిజనుల అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ పంటలను వారికి తగు గిట్టుబాటు ధరలను చెల్లించి కొనుగోళ్లు చేసి, వాటిని ప్రాసెస్ చేసి మార్కెట్లో అమ్మకాలు చేయడంలో దేశం మొత్తంలోనే గిరిజన సహకార సంస్థల్లోనే అగ్రగామిగా నిలిపాము. అరకు కాఫీ అంతర్జాతీయంగా పేరు తీసుకునివచ్చి బ్రాండు అంబాసిడర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలి చారని, ఆయన కృషి ఫలితమే రైతుల ఆదాయాన్ని మూడింతలు చేయ గలిగామన్నారు. గత 3 ఏండ్లుగా జిసిసి లాభాల్లో నడుస్తున్నది. కొత్త ఉత్పత్తులు మార్కెట్లో ప్రవేశపెట్టడం, కొత్త వ్యాపారులు చేపట్టటం, తద్వారా టర్నోవర్ పెంచుకుని లాభాలు గడించటం, తిరిగి ఆ లాభాలతో గిరిజనులకు మరింత గిట్టుబాటు ధరలను చెల్లించడం జరుగుతున్నది. సంస్థ చేపట్టే అన్ని కొత్త వ్యాపార ప్రక్రియల్లో స్థానిక గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఇంతవరకు కాఫీ పంట సేకరణలోనూ, కొత్త పెట్రోలు బంకుల ఏర్పాటు లోనూ, ఇతర కార్యక్రమాల్లోనూ 200 మంది స్థానిక గిరిజన యువకులకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికను ఉపాధి కల్పిచామని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా " గిరిజన్ " బ్రాండ్ల పేరుతో అమ్ముతున్న ఉత్పత్తులు, సహజమైనవిగా, నాణ్యమైనవిగా పట్టణ ప్రాంతాల్లో ఎంతో గుర్తింపు పొందుతున్నాయి. ఈ ఉత్పత్తులు అమ్మకాలు సాలీనా రు. 8 కోట్ల నుండి రు.25 కోట్లకు చేరుకున్నాయి. రాబోయే 2 సంవత్సరాల్లో ఈ టర్నోవర్ రు. 50 కోట్లకు చేరవగలదని ఆశించడమైనది. మార్కెట్లో ఇపడున్న దేశ, విదేశ సంస్థల పోటీని తట్టుకోవడానికి ఎన్నో కొత్త ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్లో ప్రవేశపెట్టామన్నారు. ఈ ప్రయత్నంలో ప్రవేశపెట్టి "అరకువేలి కాఫీ" గౌ. భారత ప్రధానమంత్రి వర్యుల నుండి, దేశ, విదేశ ప్రముఖుల నుండి ప్రశంసలు పొందడం జరిగింది. ప్రారంభ దశలోనే నూతన నన్నారి షర్బత్ ప్యాక్‌లను, త్రిఫల్ షర్బత్‌కు రు. 35 లక్షల విలువైన కొనుగోలుకు ఆర్డర్లు రావడం గిరిజన ఉత్పత్తుల పట్ల ప్రజలలో ఉన్న డిమాండుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎమ్‌డి రవీంద్రనాథ్ మాట్లాడుతూ జిసిసి పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలపై ఈ వరకే ఆగ్ మార్క్ సర్టిఫికేషన్, ఆర్గానిక్ సర్టిఫికేషన్, ఎఫ్ఎస్ఎస్ఎఐ సర్టిఫికేషన్‌లను పొందియున్నది. ఇప్పుడు ప్రతిష్టాత్మక ఐఎస్‌వొ 9001:2015 సర్టిఫికేషన్ లభించియున్నది. జిసిసి రాబోయే రోజుల్లో మరిన్ని నాణ్యమైన నూతన ఉత్పత్తులను మార్కెట్లో ప్రవేశపెట్టి తద్వారా తన వార్షిక టర్నోవర్‌ను, లాభాలను పెంచుకుని దేశంలోని గిరిజన సహకార సంస్థలన్నింటిలో అగ్రగామిగాను, మార్గదర్శిగాను నిలుస్తుందనడంలో ప్రతిఒక్కరి కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్ఎల్ఏ కె. సర్వేశ్వరావు, కార్యదర్శి పద్మ, విజిలెన్స్ డైరక్టర్ గిరిజాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



త్వరలోనే ఎకో టూరిజం : మంత్రి శిద్దా



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్ : త్వరలోనే ఎకో టూరిజం ప్రారంభిస్తామని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. శనివారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకొని మండలంలోని తుమ్మలబైలు సమీపంలోని ఎకో టూరిజాన్ని మంత్రి శిద్దా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేటగాళ్లను నల్లమల్ల అటవీప్రాంతంలోకి రాకుండా చూడాలని బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్లకు జంతువులను వేటగాళ్లబారిన పడకుండా కాపాడాలని సూచించారు. ఎఫ్‌డి శరవణన్ మంత్రికి అటవీ ప్రాంతం గురించి బేస్‌క్యాంపులో 150 మంది సిబ్బంది పనిచేస్తున్నారని, వీరికి బ్యాంక్ ద్వారా జీతాలు అకౌంట్‌కు పంపించడం జరుగు తుందని, ఎకో టూరిజాన్ని యాత్రికుల సందర్శనార్థం ఓపెన్‌టాప్ జీప్సీ వాహనంలో రూ. 800తో 6 మంది యాత్రికులు సంద ర్శించవచ్చునని, కాలినడకన 6 కి.మీ ఒక్కొక్క యాత్రికునివద్ద రూ.100 , ఆర్చరీ వ్యక్తికి 5 బాణాలకు రూ.100లు రేటు ఉంటుందని మంత్రికి వివరిం చారు. నల్లమల్ల అటవీప్రాంతంలో 11 బేస్‌క్యాంపులున్నాయని, అవి రోళ్లపెంట, సామ, కుదప, దేవదూడు, చిన్నమంతనాల, పెద్దమంతనాల, పులి బోను, పెద్దారుట్ల, చిన్నారుట్ల, ఎకో టూరిజం, ఎదరుపడెలు ఉన్నాయని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శిద్దారాఘవరావు వెంట డిఎఫ్ఓ బి.జయచంద్రారెడ్డి, ఆత్మకూరు డి.ఎఫ్.ఓ సెల్వం, డి.ఆర్.ఓ ప్రసన్న జ్యోతి, అటవీ సిబ్బందిలు ఉన్నారు.

ఎన్నికల సంఘం సుమోటోగా స్పందించాలి

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, సూర్యబ్యూరో : ప్రతి పక్షనాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన వ్యాఖ్యలపై గత రెండు రోజులుగా ప్రజల్లో చర్చ జరుగుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కాల్చి చంపిన ఫరావాలేదనిపిస్తోంది. నడి రోడ్డు పై కాల్చి చంపిన పరావలేదని నంద్యాల ఉప ఎన్నికల బహిరంగసభలో మాట్లాడటం వల్లన ఎన్నికల సంఘం సుమోటోగా స్పందించాలని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విజయవాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. మహనీయుడు డా॥బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ప్రజాప్రతినిధ్యం చట్టం ప్రకారం సెక్షన్ 125 చాలా స్పష్టంగా చెవుతోంది. భిన్నవర్గాల మధ్య సామాజిక వర్గాల మధ్య, కులం, మతం, జాతిల మధ్య ద్వేషభావాలను పెంపొందించడానికి ప్రయత్నించడం, రెచ్చకొట్టే వ్యాఖ్యలు చేయడం శిక్షర్హం అవుతుంది. ఇటువంటి చర్యలకు 3 సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానా లేదా రెండు శిక్షలకు పాత్రులవుతారు. భారతీయ శిక్ష్మస్మృతి 503, సెక్షన్ 107 చాలా స్పష్టంగా చెవుతోంది. నేరం చేయడం, నేరానికి ప్రేరేపించడం లేదా మద్దతు ఇవ్వడం వ్యక్తిని, వ్యక్తలపై ప్రభావం చెయ్యడం, ఉద్దేశ్యపూర్వకంగా ప్రేరేపించడం కూడా శిక్షర్హం. డా॥అంబేద్కర్ ప్రసాదించిన హక్కులు మన కళ్ల ముందున్నాయి. ఎన్నికల సంఘం సుమోటాగా స్పందించాలని కోరుతున్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి నంద్యాల ఎన్నికల బహిరంగసభలో వ్యాఖ్యలు ఎన్నికల సంఘానికి, ప్రజల ముందు తీసుకువస్తున్నారు. గతంలో ప్రతిపక్ష నాయకులుగా పనిచేసిన వుచ్చుంపల్లి సుందరయ్య, నందమూరి తారక రామారావు, ప్రతిపక్ష నాయకుడిగా 10 సం౦ త్సరాలు పనిచేసి చంద్రబాబు నాయుడు అంతా హుందాగా పాత్రను పోషిం చారు. అమరావతి రాజధాని నిర్మిస్తునందుకు 4 కేజీలు బియ్యాన్ని 5 కేజీలకు పెంచినందుకు దేనికి అని దేవినేని ప్రశ్నించారు. గోదావరి జలాలు అనుసంధా నానికి పట్టిసీమకు అడ్డుపడ్డారు. సుమారు 27 టిఎమ్‌సిల గోదావరి జలాలతో పశ్చిమగోదావరి మట్టి, కృష్ణా డెల్టాకు పట్ట సమకాలు 13 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. జల యజ్ఞాన్ని ధనయజ్ఞం చేసి పనులన్ని వదిలేస్తే ఆ పనులను చేపట్టి పూర్తి చేస్తుంటే తట్టుకోలేకపోతున్నావ్, ప్రతి పక్ష నాయకుడిగా హుందాగా వ్యవహరించకుండా అభివృద్ధి చేస్తునందుకు చంపిన ఫరావాలేదని వ్యాఖ్యలు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలు అడిగారన్నారు. 13500 కోట్లతో ఫ్యాక్టరీ పెడుతున్నందుకు చంపమంటారా. 40 ఏళ్ల కాలంలో వులివెందల, కడపజిల్లా రాజకీయాలతో మీ తాత వైఎస్ రాజారెడ్డి చేసిన పాపాలను వుణికి వుచ్చుకొన్నావ్ మీఅమ్మ విశాఖపట్నంలోను, మీ బాబాయ్ కడప ఎమ్ఎల్‌సి ఎన్నికలలో ఓడిపోయారు. ప్రజలు తీర్పు చెప్పావు మర్చిపోయావా. ఇంత పౌరుషమైన వ్యాఖ్యలు ఏ ప్రతిపక్ష నాయకుడు చెయ్యలేదు. వాస్తవాలు ప్రజలకు తెలియజెయ్యాల్సి వుందని దేవినేని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు వైఎస్ఆర్ పార్టీ సమాధానం చెప్పాల్సి వుందని దేవినేని వ్యాఖ్యానించారు. ఇళ్ల నిర్మాణ సర్వేలో 14.50 లక్షల ఇళ్లు కట్టకుండా రు. 4వేల కోట్లు ప్రజల సొమ్ము దిగమింగిన పాపాలు బయటకు వస్తున్నా యన్నారు. దశాబ్దకాలం అవినీతి పాపాలు బయటకు వస్తున్నాయన్నారు. ఐఎ యస్ అధికారిణి శ్రీలక్ష్మిని, నిమ్మగడ్డ ప్రసాద్‌లను కటకటాల పాలు చేసిన ఘనత మీది. ప్రతి శుక్రవారం జగన్‌మోహన్‌రెడ్డి కోర్టు హాజరు అవుతున్నారు. 43 వేల కోట్ల రూపాయలు అవినీతి కేసులో 12 ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసుల్లో ఎ1 ముద్దాయి గావున్న దొంగే.. దొంగ.. దొంగ అని అరుస్తున్నడన్నారు.

విజయ సాయిరెడ్డి ఎ2 ముద్దాయిని రాజ్యసభ్యునిగా పంపితే, ఆయన ఢిల్లీలో పోలవరం పనుల ఆపటానికి రాజ్యసభలో మాట్లాడుతున్నారు. ప్రక్క రాష్ట్రాల వారికి తప్పుడు సమాచారం ఇస్తున్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ కేసులు వేయిస్తు న్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకులకు వ్యతిరేకంగా కేసులు పెడుతున్న అంద రికి తెలుసు. ఒక ప్రక్క రైతులు, ఇతర పార్టీల నాయకులు పోలవరంలో జరుగుతున్న అభివృద్ధిని అభినందిస్తుంటే మీరు ప్రాజెక్టులుగా అడ్డంకుగా నిలుస్తున్నారు. లోక్‌సత్తా జయప్రకాశనారాయణ, సిపి నారాయణ వంటి వ్యక్తులు, ప్రజలు, రైతులు ప్రాజెక్టు పనులు ప్రత్యక్షంగా చూశారు.

2018 నాటికి పోలవరం పూర్తి చెయ్యాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేలమంది ఇంజనీర్లు పని చేస్తుంటే, టిడిపి ప్రభుత్వాన్ని అందరు అభినందిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ ఆత్మ కెవిపి రామచంద్రరావులు ఢిల్లీలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యు నల్, కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. జగన్ వ్యాఖ్యలపై టిడిపి స్పందించి ఫిర్యాదు చేస్తుందని తెలిపారు.

మరణం లేని మహా దర్శకుడు దాసరి

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి



విజయవాడ, సూర్య బ్యూరో : మరణం లేని మహా దర్శకుడు దాసరి నారాయణరావు అని ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. దాసరి అటు చిత్ర పరిశ్రమ, ఇటు రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. మహానటి సావిత్రి సాహిత్య, సాంస్కృతిక కళాపీఠం, సంక్షేమ సంఘం, విజయవాడ కళాపీఠం, సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో దాసరి నారాయణరావు విగ్రహాన్ని, మహానటి సావిత్రి బుక్ ఆఫ్ రికార్డ్స్-2017 పుస్తకాన్ని సినీనటి వాణిశ్రీతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదు ర్కొంటున్న ఎన్నో సమస్యలపై దాసరి సినిమాలు తీశారని అన్నారు. కళామ తల్లిని గౌరవించిన దాసరి విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు తీసిన 151 చిత్రాలకు గుర్తుగా 151 మంది కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సాయం


చిత్తూరు జిల్లా కలెక్టర్ పి.ఎస్. ప్రద్యుమ్న

చిత్తూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మదనపల్లె-పుంగనూరు రోడ్డు ప్రమాదం ఈడీగపల్లి దర్గా సమీపంలోని సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన తీరును పోలీస్ అధికారుల నుండి చిత్తూరు జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్ బాబు అడిగి తెలుసుకున్నారు. అనంతపురంలో ప్రముఖ ఎన్జీవో ఆర్.డి.టి. సంస్థ కార్యక్రమాల్లో పాల్గొని తిరుగుప్రయణంలో పాండిచ్చేరి వెళుతూ మదనపల్లె - పుంగనూరు రోడ్డు యాతాలవంక సమీపంలో ఈ ఉదయం జరిగిన ప్రమాదంలో మొత్తం నలుగురు స్పెయిన్ దేశస్తులు, ఒక డ్రైవర్ మొత్తం 5 మంది చనిపోయారని, అందులో 3 మృతదేహాలు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో, 2 డెడ్ బాడీస్ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని, పోస్టుమార్టం నిర్వహిస్తున్నారని, గాయపడిన మరో 9 మందిని మెరుగైన చికిత్సకోసం బెంగళూరు కొలంబియా ఆసియా ఆస్పత్రికి తరలించడం జరిగిందని అధికారులు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్నకు, ఎస్పీ రాజశేఖర్ బాబుకు వివరించారు. వెంటనే మృతదేహాలకు వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించేలా డిసిహెచ్‌ను, సబ్ కలెక్టర్, డిఎస్పీ లను కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని, సంఘటనలో చనిపోయిన నలుగురు స్పెయిన్ దేశస్తుల పూర్తి వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఢిల్లీ లోని స్పెయిన్ దేశ ఎంబసీకు పంపుతామని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. ఆర్డీటి సంస్థ వారితో సమన్వయం చేసుకుని నిబంధనల మేరకు మృతదేహాలను వారి బంధువులకు అప్పచెప్పాలని రెవిన్యూ, పోలీస్ అధికారులను కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. చికిత్స పొందుతున్న 9 మంది క్షతగాత్రుల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని డిసిహెచ్ డాక్టర్ సరళను కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న అధ్యక్షతన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ప్రస్తుతం యాక్సిడెంట్ జరిగిన ప్రాంతం ప్రమాదకరమని హెచ్చరిక బోర్డు పెట్టారు. పోలీస్, ఆర్‌బి అధికారులు ఇంకా



మెరుగైన చర్యలు మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే ఈ రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధాకరం అని ఎస్పీ రాజశేఖర్ బాబు అన్నారు. జిల్లాలో రోడ్డు సేఫ్టీపై అవగాహనా కార్యక్రమాలను ఉద్యమంలా చేపట్టనున్నట్లు ఎస్పీ రాజశేఖర్ బాబు వెల్లడించారు.

నాణ్యతా ప్రమాణాల ఉత్పత్తులకు ఆదరణ



విజయవాడ, సూర్య బ్యూరో : నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులకు ఎంతో ఆదరణ ఉంటుందని ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చుర్స్ జనరల్ మేనేజర్ మాధవ శర్మ, అశోక్ లేలాండ్ రీజనల్ మేనే జర్ దివాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నిర్మలా లాజిస్టిక్స్‌కు చెందిన ప్రవీణ్‌రెడ్డికి 20 గురు బిఎస్ 4 ట్రక్స్ ఫస్ట్ బ్యాచ్ వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటెలిజెంట్ ఎక్జాస్ట్ గ్యాస్ రీ సర్క్యులేషన్ టెక్నాలజీతో అశోక్ లేలాండ్ రూపొందించిన ఈ ఉత్పత్తులను ఏప్రిల్ 2017 లో ఆవిష్కరించినట్లు చెప్పారు. అశోక్ లేలాండ్ గురు ట్రక్కులు అత్యధిక ఇంధన సామర్థ్యంతో కూడిన ఐఈజీఆర్ టెక్నాలజీతో రూపొందించినట్లు చెప్పా రు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అశోక్ లేలాండ్ సంస్థకు చెందిన ఆటో మోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ సంస్థ 30 సర్వీస్ కేంద్రాలను పలు ప్రాంతా లలో కలిగి ఉందని తెలిపారు.



కలర్స్

LIFE IS A RAINBOW

సూర్య
features@suryaa.com

స్నేహమేరా జీవితం! స్నేహమేరా శాశ్వతం!!

స్నేహమేరా జీవితం.....స్నేహమేరా శాశ్వతం అన్నాడో కవి. కలకాలం నిలిచిపోయేది స్నేహమని,సృష్టిలో తీయనైంది స్నేహమేనని ఎందరో కవులు పేర్కొన్నారు. ప్రస్తుతం నిస్వార్థభరితమైన స్నేహం ..స్వార్థ పూరితంగా మారి పోయింది. కాదు కాదు.. నాగరికుడు స్నేహం పేరు చెప్పి.. తన స్వార్థ ప్రయోజనాలను తీర్చుకుంటున్నాడు. దీంతో పవిత్రమైన స్నేహానికి కళంకం అపాదిస్తున్నాడు. అందుకే స్నేహం గొప్పతనాన్ని లోకానికి చాటేందుకు యుఎస్ కాంగ్రెస్ 1935లో ఆగస్టులో వచ్చే మొదటి ఆదివారాన్ని అధికారికంగా ఫ్రెండ్‌షిప్ డేగా ప్రకటించింది. మొదట ఈ ఆచారం అమెరికాలో జాతీయ స్నేహ దినోత్సవంగా ప్రారంభమైంది. క్రమక్రమంగా అది అంతర్జాతీయ స్థాయి సంబరంగా మారింది. నిజానికి కొన్నింటికి ప్రత్యేక ప్రస్తావన అవసరంలేదు. అందులోనూ అందమైన స్నేహాలకి. అయినా ఎన్నో రకాల రోజులు ప్రత్యేకంగా ఏర్పరుచున్నట్టే దీనినీ ఆచరిస్తున్నారు. శ్రావణ పూర్ణిమ రోజు మణికట్టుకు కట్టే రాఖీతో అన్నా చెల్లెళ్ల బంధాన్ని ఏర్పరచుకున్నట్టూ, బలోపేతం చేసినట్టూ ఫ్రెండ్షిప్ డే నాడు ప్రత్యేక ఫ్రెండ్షిప్ బ్యాండ్లు ధరించడం ఫ్యాషనైంది.స్నేహం బ్యాండ్లు భారతదేశం, నేపాల్ మరియు దక్షిణ అమెరికా ప్రాంతాల్లో బాగా ప్రాచుర్యం పొందాయి. అంతే కాదు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం చిన్నారులకు పెద్ద క్రేజీగా మారింది. ఉదయాన్నే లేచిన చిన్నారులు తమ స్నేహితులను కలవడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారు. పేరు, పేరున తమస్నేహితులను గుర్తుంచుకొని వారందరికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టాలని ఆశపడతారు .





ఎలా వచ్చిందంటే?..

అమెరికా ప్రభుత్వము 1935 ఆగస్టు మొదటి శనివారము ఓ వ్యక్తిని చంపింది. అతని మరణ వార్త విని ఆమరుచటి రోజు అతని స్నేహితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనకు స్పందించిన అమెరికా ప్రభుత్వము వీరి స్నేహానికి గుర్తుగా అప్పటి నుంచీ ఏటా ఆగస్టు మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవముగా ప్రకటించినట్లు చరిత్ర చెబుతోంది. చాలా దేశాలు జులై 20ని స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటాయి. అలాగే మహిళా స్నేహ దినోత్సవాన్ని ఆగస్టు మూడవ వారం, ఇండియాలో మాత్రం సెప్టెంబర్ 3 వ ఆదివారము జరుపుతారు.

యుగయుగాల అనురాగ బంధం...

రక్త సంబంధాలకూ, బీరకాయ పీచు బంధుత్వాలకూ, చత్వారపు చుట్టరికాలకూ అతీతంగా ఉండేది స్నేహం. నిజానికి వాటన్నిటికన్నా అందమైనదీ, అపురూపమైనదీ, అద్భుతమైనదీ, అత్యున్నతమైనదీ స్నేహమే. ఇటువంటి ఎన్నో విశేషణాలు జోడించి స్నేహాన్ని వర్ణించడానికి చేసిన ప్రయత్నంలో ఎన్నెన్నో కథలు, కవితలు రూపొందాయి. కానీ స్నేహానికి వివరణలు, వర్ణనలు, తాఖీదులు, హామీలు అవసరం లేదు. ఎందుకంటే స్నేహం మనసుకు సంబంధించిన విషయం. అనుభూతులకు నెలవు. అనుభవాలకు కొలువు. ఈ సృష్టి ఉన్నంతకాలం నిలిచేది ఒక్క స్నేహమే. ఆదిదేవుళ్లు సృష్టి, స్థితి, లయకారకాలను కచ్చితంగా అమలుపరిచేది తమ స్నేహబంధంతోటే... జగన్మాతలు ముగ్గురూ స్నేహంగా ఉండబట్టే రాక్షస సంహారం గావించబడి లోకాలన్నీ శాంతించినాయి. ద్వాపరయుగంలో లేమికి నిర్వచనంగా చెప్పబడే కుచేలుడు ఇచ్చిన పిడికెడు అటుకులతో అతని స్నేహితుడైన శ్రీకృష్ణుడు అతనికి బంగారు పట్టణాన్నే బహూకరించి స్నేహం విలువను ఈ లోకానికి తెలియజేశాడు. మహాభారతంలో రారాజు ధుర్యోధనుడు, కర్ణుడు మధ్యనున్న స్నేహం వెలకట్టలేనిది. స్నేహితుని కోసం తన ప్రాణాలనే పణంగా పెట్టి కర్ణుడు చరిత్రలో నిలిచిపోయాడు. రామాయణంలో కూడా శ్రీరామునికి, ఆంజనేయునికి మధ్య ఉన్న స్నేహబంధం లతలా పెనవేసుకుపోయి భక్తిబంధంగా రూపుదాల్చింది. ఇలా యుగయుగాలలో భగవంతుడు స్నేహబంధం విలువను ఏదో ఒక రూపంలో మనుషులకు సూచిస్తునే ఉన్నాడు. స్నేహబంధంతో ఇరుదేశాల మధ్య రక్తపాతాన్ని ఆపవచ్చు. కొన్ని లక్షల మంది ప్రాణాలు కాపాడవచ్చు... దేశ ఉన్నతిని కాంక్షించవచ్చు... ఇలా చెప్పు కుంటూ పోతే స్నేహబంధం ఒక నిరంతర గంగా ప్రవాహం... దానిని అదుపు చేయడం గంగ వెల్లువను కమండలంలో పట్టివుంచి నట్లవుతుంది.



స్నేహం కలకాలం నిలవాలంటే..

ఫ్రండ్షిప్ బాండ్లు కడతారు ... ఎస్.ఎమ్.ఎస్ లతో గ్రీటింగ్స్ చెబుతారు... కుదిరితే కప్పు కాఫీ, కాకుంటే కబుర్లు చెప్పుకుని సరదాగా గడుపుతారు... ఫ్రండ్షిప్ డే' ఎంజాయ్ చేయాలంటే ఎన్నెన్నో మార్గాలు! కానీ మన చుట్టూ ఉన్న స్నేహితులతో మనపెలా ఉంటున్నామో ఒక్కసారైనా మననం చేసుకుంటున్నామా? నిజమైన స్నేహం నిలవాలంటే ఏమేం పాటించాలో తెలుసుకుంటున్నామా? 'స్నేహితులు లేని మనిషి జీవితం ఒయాసిస్ లేని ఎడారిలాంటిది. ఓ వేదాంతి స్నేహాన్ని కొండగుహతో పోలుస్తాడు. దాని ముందు నిల్చొని అరిస్తే ప్రతిధ్వని వినిపిస్తుంది. మంచి మిత్రుడి స్పందన కూడా అంత సహజంగా వేగంగా ఉం టుంది. 'నీ వెంట నేనున్నా' అనే భరోసా ఇచ్చేవాడే స్నేహి తుడు. ఓటమిలో ఓదార్చేవాడు.. మన గెలుపును తన దిగా భావించి ఆనందాన్ని పంచుకునేవాడు.. సమస్యల్లో ఓ కౌన్సిలర్‌గా ఉండేవాడు.. ఏం చేయాలో తోచని స్థితిలో నీకండగా ఉన్నాననే ధైర్యాన్నిచ్చేవాడు స్నేహితుడు.

బాల్యం నుంచి ఎదిగే క్రమంలో యువతలో తలెత్తే మానసిక ఒత్తిళ్లకు స్నేహం అవసరం మరింత పెరుగుతుందని క్యాష్టర్ పరిశోధనలు నిరూపించాయి. స్నేహితులు ఒకరి నుంచి ఒకరు ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. ఒకరికొకరు ఆదర్శంగా నిలిచి మానసిక వికాసానికి తోడ్పడతారు. యువతరం స్నేహాల్లో మూడు దశలున్నాయని ఆడర్సన్ అనే మనస్తత్వవేత్త అంటాడు. మొదటి దశలో వ్యక్తిగత సంబరధం ఉండదు. కలిసి చేసే పనులపైనే ఆధారపడి ఉరటుంది. పదిహేను ఏళ్ల తర్వాత మొదలయ్యే రెండో దశ నమ్మకం పై ఆధారపడి ఉంటుంది. ఆపై సోషల్ సపోర్ట్, భద్రత ముఖ్య పాత్ర వహిస్తాయి. స్న్నేహం నిరంతరం పెరిగేలా ప్రవర్తించాలి. తెంచే ప్రవర్తనలు ఉంటే గమనించుకుని మనల్ని మనం మార్చుకోవాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోకూడదు. స్న్నేహితుడు నీకు చెప్పకుండా సినిమాకు వెళితే 'వీడు సెల్ఫిష్' అనుకోకూడదు. విమర్శించి తప్పులు సరిదద్దడం స్నేహంలో భాగమే కానీ అదపనిగా విమర్శలు చేయకూడదు. విమర్శ మనసులో ముల్లులా గుచ్చుకోకుండా, చెప్పే మాటలు సున్నితంగా ఉండేలా జాగ్రత్త పడాలి. ఒక స్నేహితుడిలోని లోపాలను మరో స్నేహితుడి వద్ద ప్రస్తావించకుండా ఉంటేనే మంచిది. మిత్రునిలోని మంచి గుణాలను కూడా ప్రకటిస్తూ ఉండడం ముఖ్యం. అలాగని నింరతరం పొగడ్తల్లో ముంచెత్తకూడదు. స్నేహితుని మాటల్లో, ప్రవర్తనలో నిగూఢ అర్థాలున్నాయోమోననే అనుమానాన్ని దరిచేరనీయకూడదు. ఉదాహరణకు నీకు బహూకరించిన పుస్తకం విలువను బట్టి 'నేనంత ముఖ్యుడిని కాననే ఈ పుస్తకం ఇచ్చాడు' లాంటి అన్వయాలను విడనాడాలి. స్నేహంలో నిజాయితీ, పారదర్శకత చాలా ముఖ్యం.

నిత్య నూతనం స్నేహ బంధం..

స్నేహబంధం నిత్య నూతనం. నమ్మకమైందీ.. సత్యమైందీ... సృష్టిలో అన్నిటికంటే మధురమైందీ. ఇరువురి వ్యక్తుల మధ్య స్నేహం సన్న జాజి తీగవంటిది. పెనవేసుకున్న కొలదీ ఆ అనుబంధం వికసి స్తుంది. పరిమళిస్తుంది. చల్లని ఆకాశంలా తళుకులీనుతుంది. నిజమే.. వినీల ఆకాశంలో వికసించేది సూర్యచంద్రులూ.. మెరిసే చుక్కలూ..! వెలుగూ వెన్నెలా జోడీ అయితే ఈ లోకానికి ఎదురేముంటుందీ...?! మంచి మిత్రుల స్నేహం కూడా అటువంటిదే. మంచి మిత్రుడెప్పుడూ తన స్నేహితుని ఆలోచనలకు మార్గదర్శే..! నేటి నవనాగరిక యుగంలో జీవితం గజిబిజిగా... రోజురోజుకూ సంక్లిష్టంగా మారిపోతోంది. ఎన్నో ఒడిదుడుకులూ వొత్తిళ్లూ.. పొద్దున్నే నిద్ర లేచింది మొదలు కాలంతో పాటు పోటీ పడాలి. నిత్యం పడుతూ లేస్తూ నడిచే మనిషికి స్నేహబంధం ఎడారిలో నీటిచెలమే మరి. బాధలు చుట్టుముట్టినపుడు, భావోద్వేగాలు పెల్లుబికినపుడూ మనసు కుదుటపడాలి. ఇటువంటి సమయంలోనే నేనున్నాననీ... భరోసానిచ్చే ఆప్తులు అవసరం. వెన్ను నిమిరే స్నేహహస్తం కావాలి. తల్లడిల్లే ఆ హృాదయానికి నెచ్చెలి ఓదార్పు ఎంతో ఊరట. అందుకే ఒక కవి అంటారు.. "స్నేహ బంధమూ ఎంత మధురమూ... చెరి గిపోదు. తరిగిపోదు.. కష్టసుఖాల్లో.. ఒకే ఆత్మ ఉంటుంది రెండు శరీరా లలో..ఒకటే పలుకుతుంది వేరు వేరు గుండెల్లో..!" స్నేహం.. నెయ్యం.. చెలిమి.. సహవాసం.. మైత్రీ...! ఇవన్నీ మానవ సంబంధాలకు ప్రతి రూపం.

మానవులకే పరిమితం కాదు...

స్నేహమనేది కేవలం మనుషులకే పరిమితం కాదు. ఈ స్నేహం రెండు పల్లెల మధ్యా ఉండాలీ... ఇరు దేశాల మధ్యా ఉండాలీ.. అప్పుడే ఐక్యత వెల్లి విరిస్తుంది. సుశాంతి వికసిస్తుంది. స్నేహ సుమాలు గుబాళిస్తాయి. అందుకే వివేకానంద 'శత్రువు ఒక్కడైనా ఎక్కువే.. మిత్రులు వందమంది ఉన్నా తక్కువే...' అని చెబుతారు. సహవాసానికి కులం లేదు. మతం



లేదు. స్థలం లేదు. భాష లేదు. లింగ బేధం లేదు. సరిహద్దులు అసలే ఉండవు. సావాస దోషం వల్ల కూడా కొన్ని సందర్భాల్లో సమస్యలు తలెత్తే పరిస్థితులుంటాయి. ఒక అధ్యయనం ప్రకారం స్నేహాలను బట్టి కూడా మన ఆరోగ్యం తీరుతెన్నులు ఉంటాయని తేలింది. ఇరవై ఏండ్ల వయస్సులో ఏర్పడిన స్నేహాలు భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సామాజిక సంబంధాలను పెంపొందించడంలో సహాయ పడతాయట. అదే ముప్పై ఏండ్లు దాటిన తర్వాత స్నేహితుల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనప్పటికీ మంచి మిత్రులుగా ఉండాలనుకునేవారు తన భావాలను తోటి స్నేహితునికి పట్టుబట్టి జొప్పించ కూడదు. ఆదేశించకూడదు. నిర్దేశించ కూడదు. ఉపదేశించ కూడదు. ఏది మంచో ఏది చెడో విపులంగా మాట్లాడాలి. సామరస్య పూర్వకంగా ముచ్చటించాలి. స్నేహపూర్వకంగానే మెలగాలి.

నిత్యం పల్లవించే గీతిక..

"ఏటిలోని కెరటాలు ఏరు విడిచి పోవు.. ఎద లోపలి మమకారం ఎక్కడికీ పోదు.." అన్నట్టు కన్నవారితో, జీవిత బంధం పెనవేసుకున్న వారితో.. తోడ బుట్టిన వారితో చెప్పుకోలేని ఎన్నో సంగతులను స్నేహితులతో పంచుకుంటాం. కష్టసుఖాలను కలబోసుకుంటుంటాం.. ఒక్కోసారి అనుకోని విధంగా దారిలో చిన్ననాటి స్నేహితులను కలుస్తాం. హఠాత్తుగా మన కనులలో కన్నీళ్లు ఉబికొస్తాయి. రెండు చేతులూ అల్లుకుంటాయి. ఇరు హృదయాలూ మధురస్మృతుల్ని నెమరేసుకుంటాయి. తెంపి వేయబడని సంబంధాల తీపి బంధం అది. ఆ రోజు స్నేహబంధంలో మమేకమైన జ్ఞాపకాలతో మనసులు రెండూ దూదిపింజలా తేలిపోతుంటాయి. స్నేహానికి ఉన్న గొప్ప సుగుణమది. అటువంటి స్నేహం నిత్యం కొత్త చివుళ్లు తొడుగుతూనే వుంటుంది. నిరంతరం స్నేహగీతిక పల్లవిస్తూనే ఉంటుంది. అదే సమయంలో తీయని మైత్రీబంధం కోసం ఎవరి ఆత్మగౌరవాన్ని వారు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఉండాలి. కొన్ని సందర్భాల్లో సర్వ సంపదలూ హరించుకు పోతాయి. అనుకోని విపత్తులొచ్చి పడతాయి. పలుకరించే మనిషే ఉండడు. అయినప్పటికీ మనిషి కాపాడుకోవలసింది తన వ్యక్తిత్వాన్నీ.. మిత్రబంధాన్నీ.. అభిమానవంతులు ఆత్మగౌరవం అందించే తేజస్సును వదులుకోరు. అటువంటప్పుడే స్నేహబంధానికి పరీక్ష. తన స్నేహితుని వెన్ను నిమిరి.. 'నీతోనే నేనున్నా..' నంటూ మిత్రుని గుండెల్లో ధైర్యాన్ని నింపాలి.



ఏ ముద్దులో ఏ వైరస్ దాగి ఉందో ?

9 నెలలు ఎంతో మురిపెంగా, జాగ్రత్తగా మోసి.. పురిటి నొప్పులను పంటి దిగువన భరించి కన్న ఒక్కగానొక్క పాప, ఇంకా పూర్తిగా కళ్ళు కూడా తెరవని పాప.. కేవలం 4 వారల వయస్సులోనే.. కన్ను మూస్తే ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో ఊహించండి. ఆస్ట్రేలియా లోని క్వీన్స్ లాండ్ కి చెందిన యువ దంపతులు 28ఏళ్ల సారా పగ్, డగ్లస్ లాంప్టన్ లు ఎంతో ఇష్టంగా ఒక పాపను కన్నారు. ముద్దుగా బొద్దుగా ఆరోగ్యంగా పుట్టిన పాపాయిని చూసి ఎంతో ఆనంద పడ్డారు. తమ బంగారు పాపకు ల్లాయిస్ లాంప్టన్ అని నామకరణం చేశారు. తల్లి సారా పగ్ ఆనందానికైతే అవధులు లేవు. నెలలు నిండినా నొప్పులు రాకపోవడంతో సిజేరియన్ చేయించుకుని మరీ కన్న బుజ్జి పాపాయిని చూస్తూ రోజులు మరిచిపోయారు తల్లిదండ్రులు.

తమ ఆనందాన్ని అందరితో పంచుకుందామని బంధుమిత్రులతో కలిసి పార్టీ చేసుకుందా మని నిర్ణయించారు. అందరినీ పార్టీకి ఆహ్వానించారు. పిలిచిన వెంటనే, బందుమిత్రు లంతా కూడా చాలా ఆనందంగా బుజ్జి పాపాయిని ఆశీర్వదించడానికి



విచ్చేశారు. చాలా ఘనంగా అందరూ కలిసి పార్టీ సెలబ్రేట్ చేసుకున్నారు. వచ్చిన వాళ్ళంతా బుజ్జి పాపా యిని చూసి.. ఎత్తుకొని ముద్దాడారు. వావ్ భలే ఉంది బుజ్జి పాపాయి అనగానే తల్లి దండ్రులకు ఇంకా ఆనందం వేసింది. అనుకున్న దానికన్నా ఎక్కువ సంతోషంతో పార్టీ ముగిసింది. అందరూ వీడ్కోలు చెప్పేసి వెళ్ళిపోయారు. తెల్లారి తండ్రి డగ్లస్ లాంప్టన్ ఎప్పటిలాగానే ఆఫీస్ వెళ్ళాడు. వచ్చాక పాపతో ఆడుకుంటూ..పార్టీ సంగతులు, ఫోటోలు గుర్తు చేసుకుని సంబరపడిపోయారు. అయితే పాప నీరసంగా ఉండడం, పాలు కూడా తాగకపోవడంతో బుజ్జగించి బజ్జోపెట్టారు. కానీ, రెండు మూడు రోజు లుగా పాపలో హుషారు ఇంకా ఇంకా తగ్గినట్టు అనిపించి ఆసుపత్రికి తీసుకెళ్ళారు. చూస్తే బరువు కూడా తగ్గినట్టు తేలింది. అన్ని పరీక్షలు చేస్తే గానీ అసలు విషయం బయట పడలేదు. పాపకి హెర్ప్స్ అనే వైరస్ సోకిందని డాక్టర్లు చెప్పడంతో దంపతులు కంగారు పడ్డారు. ఇది కేవలం జలుబు, దగ్గు ఉన్నవారు పాపని ముద్దాడడం వల్లే జరిగిందని తెలిసి నిర్ఘాంతపోయారు. డాక్టర్లు వెంటనే పాపాయికి అవసరమైన వైద్యం మొదలు పెట్టారు. కానీ, వైరస్ దాటికి కేవలం 24 రోజుల పాప అందరినీ వదిలేసి తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయింది. అసలు ఆ పార్టీ ఇవ్వకపోయుంటే పాప బతికే ఉండేదని తెలిసి పేరెంట్స్ షాక్ తిన్నారు. పార్టీ కి వచ్చినవారిలోనే ఎవరికో జలుబు, దగ్గు లేదా ఈ వైరస్ ఉందని తెలిసి నివ్వెరపోయారు. ఎవరిని మాత్రం ఏమనగలరు, తమ ముద్దుల పట్టీయే ప్రాణాలు వదిలాక ఇంకేం చేయగలరు. తమ బాధ ఎవ్వరికి చెప్పుకోలేక కుమిలిపోయారు. తమలా ఇంకెవరికీ ఈ పుత్ర శోకం రాకూడదనే నిర్ణయానికొచ్చారు. పాపాయిని ముద్దు చేయండి కానీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి. ఏ ముద్దులో ఏలాంటి వైరస్ దాగి ఉందో ఎవరికీ తెలుసు అని అందరిని జాగృాఎతం చేస్తున్నారు. పాపం ఆ తల్లిదండ్రులు ఎన్నో అనుకున్నారు, ఇంకెన్నో ప్లాన్లు వేశారు. బుజ్జి పాప మరణం తో తమ లోకమే తలకిందులయింది. తామొకటి తలిస్తే దైవం ఇంకోటి తలచిందని అన్నట్టు.. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుందాం అనుకున్నతమ బుజ్జి పాపాయి .. అర్ధాంతరంగా కళ్ళు మూయడంతో వారి జీవితంలో వెలుగులు కోల్పోయారు. అందుకే అందరు తల్లిదండ్రులకు ఈ సలహా ఇస్తున్నారు. తమలాగా ఇంకొకరు బిడ్డను పోగొట్టుకోకూడదనేదే వారి తపన.. కాబట్టి మీ పాపని కానీ, తెల్సినవాళ్ళ పాపని కానీ.. కాస్త జాగ్రత్తగా ముద్దు చేయండి.



సెప్టెంబర్ 8న మంచు మనోజ్
ఒక్కడు మిగిలాడు



మంచు మనోజ్. తాజాగా ఎల్.టి.టి.ఈ మిలిటెంట్ చీఫ్ ప్రభాకరన్ పాత్ర పోషించనున్నాడు. అజయ్ ఆంగ్రూస్ నూతక్కి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎస్.ఎన్.రెడ్డి-లక్ష్మీకాంత్ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకొన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు ఎస్.ఎన్.రెడ్డి-లక్ష్మీకాంత్ లు మాట్లాడుతూ మునుపెన్నడూ భారతదేశ చలనచిత్ర చరిత్రలో చూడని సరికొత్త కథాంశాన్ని ఒక్కడు మిగిలాడు చిత్రంతో ప్రేక్షకులు చూడనున్నారు. మంచు మనోజ్ యాంగ్రీ యంగ్ మేన్ గా ఆశ్చర్యపరుస్తాడు. ఈ చిత్రం ట్రైలర్, పాటలు త్వరలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 1990ల కాలం నాటి శ్రీలంక యుద్ధం నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్ని తప్పకుండా అలరిస్తుందన్న నమ్మకం ఉంది. ఇటీవల విడుదల చేసిన మంచు మనోజ్ ఫస్ట్ లుక్ కి విశేషమైన స్పందన వచ్చింది. హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేసిన ఈ చిత్రం సాంకేతికత పరంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడం ఖాయం. సినిమా నేపథ్య సంగీతాన్ని ప్రాగ్ లో రికార్డ్ చేయనున్నాం అన్నారు.

మంచు మనోజ్, అనీషా ఆంబ్రోస్, మిలింద్ గునాజీ, పోసాని, సుహాసిని, సూర్య, బెనర్జీ, జెన్నిఫర్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ: పి.ఎస్.వర్మ, సినిమాటోగ్రాఫర్: వి.కోదండ రామరాజు, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, స్క్రీన్ ప్లే: గోపీమోహన్, సంగీతం: శివ నందిగామ, నిర్మాత: ఎస్.ఎన్.రెడ్డి-లక్ష్మీకాంత్, దర్శకత్వం: అజయ్ ఆంగ్రూస్ నూతక్కి.

చట్టానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటా

- జూ ఎన్టీఆర్



జైలవకుశ, బిగ్ బాస్ లాంటి షూటింగ్స్ లో బిజీ గా ఉంటూ సతమతమవుతున్న యంగ్ టైగర్ ఎన్ టీ ఆర్ కు కాగ్ అధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయినట్టు వార్తలు వచ్చాయి దాంతో ఈయన స్పందిస్తూ విదేశాల్లో చేసిన సినిమాలను సేవల ఎగుమతుల కింద చూపుతూ సర్వీస్ ట్యాక్స్ ఎగవేశారన్న కాగ్ నివేదికపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. నాన్నకు ప్రేమతో చిత్రాన్ని 2015లో లండన్‌లో నిర్మించారని.. పొరుగు దేశంలో అందించిన సేవలకు భారత్‌లో సర్వీస్ ట్యాక్స్ వర్తించదని చెప్పడంతోనే తాను నిర్మాతల నుంచి ఆ ట్యాక్స్ వసూలు చేయలేదని పేర్కొన్నారు. 2016లో కాగ్ నుంచి వచ్చిన ఆదేశాలకు తమ ఆడిటర్లు స్పందించారని, ఆ తర్వాత ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, నోటీసులు అందలేదన్నారు. తాను చట్టాన్ని గౌరవిస్తూ ఎన్నో ఏళ్ల నుంచి క్రమం తప్పకుండా ఆదాయపన్ను, సర్వీస్ ట్యాక్స్ చెల్లిస్తున్నట్లు ఎన్టీఆర్ తెలిపారు. అధికారుల నుంచి ఆదేశాలు వస్తే అణాపైసాలతో సహా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తాను చట్టానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని.. బాధ్యత గల భారత పౌరుడిగా చట్టపరమైన బాధ్యతలను ఏనాడూ మరవలేదని స్పష్టం చేశారు.

➔ నాన్నకు ప్రేమతో చిత్రాన్ని 2015లో లండన్‌లో నిర్మించారని.. పొరుగు దేశంలో అందించిన సేవలకు భారత్‌లో సర్వీస్ ట్యాక్స్ వర్తించదని చెప్పడంతోనే తాను నిర్మాతల నుంచి ఆ ట్యాక్స్ వసూలు చేయలేదని పేర్కొన్నారు.

➔ తాను చట్టానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని.. బాధ్యత గల భారత పౌరుడిగా చట్టపరమైన బాధ్యతలను ఏనాడూ మరవలేదని స్పష్టం చేశారు.

బన్నివాసు నిర్మిస్తున్న వి4 మూవీస్
నెక్స్ట్ నువ్వే విడుదల




ఆదిసాయికుమార్ హీరోగా, ప్రభాకర్.పిని దర్శకుడిగా పరిచయం చేస్తూ వి4 మూవీస్ బ్యానర్‌లో ప్రముఖ నిర్మాత బన్నివాసు నిర్మిస్తున్న చిత్రం ఇటవలే షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రానికి కథకి సరిపోయె విధంగా నెక్ట్ నువ్వే అనే టైటిల్ ని ఖరారు చేశారు. హిలేరియ్స్ కామెడి థ్రిల్లర్‌గా తెర్కెక్కుతున్న ఈ చిత్రంలో వైభవి, రష్మిలు హీరోయిన్స్ గా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమి కార్యక్రమం విడుదల చేయడానికి నిర్మాత బన్నివాసు సన్నాహాలు చేస్తున్నారు. ఈరోజు ఈ చిత్రం యెక్క మెదటి లుక్ ని విడుదల చేస్తున్నారు.

కాన్సెప్ట్ చిత్రాలతో వరుస సక్సెస్‌లు సాధిస్తున్న బన్నివాసు

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ గారి బ్లెస్సింగ్స్ తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు బన్నివాసు. తన మెదటిచిత్రం సుకుమార్ దర్శకత్వంలో 100 లవ్ అనే చిత్రాన్ని చక్కటి కాన్సెప్ట్ తో క్వాలిటి చిత్రంగా సక్సెస్‌ని సాధించారు. ఆ తరువాత సుప్రీమ్‌హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా పిల్లానువ్వులేనిజీవితం అనే మరో కమర్షియల్ కాన్సెప్ట్ చిత్రంతో సక్సెస్ ని సాధించారు. మారుతి దర్శకుడిగా అల్లు శిరీష్ హీరోగా కొత్తజంట అనే కాన్సెప్ట్ తో ప్రేక్షకుల్ని అలరించాడు. ఆ తరువాత వచ్చిన నాని హీరోగా మారుతి దర్శకుడిగా భలేభలే మగాడివోయ్ చిత్రం సూపర్ బ్లాక్‌బస్టర్ చిత్రంగా రికార్డులు క్రియెట్ చేసింది. ఈ చిత్రం విజయానికి ముఖ్య కారణం కాన్సెప్ట్ కావడం విశేషం. ఇలా మంచి కాన్సెప్ట్సుతో చిత్రాలు చేస్తూ విజయాలని సాధించడంలో ఎక్సపర్ట్ బన్నివాసు.. ఇప్పుడు నెక్ష నువ్వే అనే హిలేరియ్స్ కామెడి థ్రిల్లర్‌తో విజయదశమి కానుకగా ప్రేక్షుకుల ముందుకు రానున్నారు.

ప్రభాకర్ పి. ఆదిసాయికుమార్ కాంబినేషన్... ఇప్పటికే హీరోగా తనకంటూ మంచి ఇమేజ్ ని సక్సెస్ ని సాధించిన ఆది సాయికుమార్ దర్శకుడు ప్రభాకర్.పి చెప్పిన కాన్సెప్ట్ నచ్చి ఏమాత్రం ఆలోచించకుండా అంగీకరించారు. దానికి తోడు సౌత్‌ఇండియాలో అతిపెద్ద నిర్మాణ సంస్థ ప్రారంభమైన వి4 మూవీస్ లో ఈ చిత్రాన్ని బన్నివాసు నిర్మించడం ఈ ప్రోజెక్ట్‌కి ట్రెడ్‌లో హ్యూజ్ క్రేజ్ వచ్చింది. దర్శకుడు ప్రభాకర్.పి కి బుల్లితెరపై దర్శకత్వం పై గట్టి పట్టు వుండటంతో సహజంగా అతను నటుడు కావడంతో తనకు ఏం కావాలో నటించి మరీ చెయించుకున్నాడు. ఈ చిత్రం ఆద్యంతం హిలేరియ్స్ కామెడి థ్రిల్లర్‌గా తెరకెక్కింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమి సందర్భంగా విడుదలచేస్తున్నారు.

నిర్మాత బన్ని వాసు మాట్లాడుతూ.. వి4 మూవీస్ బ్యానర్‌లో ప్రోడక్షన్ నెం1 గా తెర్కెక్కిస్తున్న చిత్రానికి నెక్ష నువ్వే అనే టైటిల్ ని ఖరారు చేశాము. ఈ చిత్రంతో ప్రభాకర్.పి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. మంచి కాన్సెప్ట్ ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చెయ్యటమే లక్ష్యంగా చేశాము. ఆదిసాయికుమార్ పాత్ర చాలా బాగుంటుంది. ఆదిసాయికుమార్ కెరీర్ లో ఇది మంచి విజయంగా నిలుస్తుంది. వైభవి, రష్మి, అవసరాల శ్రీనివాస్, బ్రహజి, రఘు మంచి పాత్రల కనిపిస్తారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్‌ప్రోడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటుంది. విజయ దశమిసందర్భంగా విడుదల చేయటాన్ని ప్లాన్ చేస్తున్నాము.. అని అన్నారు.




కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న సినిమాకి ఉన్నది ఒకటే జిందగీ టైటిల్ ఖరారు

ఎనర్జిటిక్ స్టార్ రామ్‌ను సరికొత్తగా ఆవిష్కరించిన చిత్రం 'నేను శైలజ'. కిశోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ హిట్ కాంబినేషన్‌లో మరో సినిమా నిర్మాణంలో ఉంది. 'స్రవంతి' రవికిశోర్, పి.ఆర్. సినిమాస్ సమర్పణలో స్రవంతి సినిమా టిక్స్ పతాకంపై ఈ చిత్రాన్ని కష్ణచైతన్య నిర్మిస్తున్నారు. ఇందులో అనుపమా పరమేశ్వరన్, లావణ్యా త్రిపాఠి కథానాయికలు. ఈ చిత్రానికి 'ఉన్నది ఒకటే జిందగీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇప్పటివరకూ జరిపిన షెడ్యూల్స్ లో 50 శాతం పైగా సినిమా పూర్తయింది. ఈ నెల 7న ఊటీలో షెడ్యూల్ ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ – "స్నేహం, ప్రేమ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. ఈ నెల 6న ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా ఈ చిత్రంలో ఉన్న 'ట్రెండ్ మారినా.. ఫ్రెండ్ మారదు...' అనే పాటకు సంబంధించిన 'లిరికల్ వీడియో'ను విడుదల చేయబోతున్నాం. దేవిశ్రీ ప్రసాద్ స్వరపరచిన ఈ పాటను చంద్రబోస్ రాశారు. దేవిశ్రీ ప్రసాద్ అన్ని పాటలకూ మంచి ట్యూన్స్ ఇచ్చారు. ఊటీలో జరపనున్న భారీ షెడ్యూల్ తో ఒక పాట మినహా సినిమా పూర్తవుతుంది. ఆ పాటను వచ్చే నెల ఇటలీలో చిత్రీకరిస్తాం. దసరాకి సినిమాను విడుదల చేయాలనుకుంటున్నాం" అని చెప్పారు.

త్వరలో ప్రారంభం కానున్న నేటి ఆకలిరాజ్యం

భాగ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ పతాకం పై శ్రీభాగ్య దర్శకత్వం లో మంజులా భాగ్యలక్ష్మి, ఎమ్ శ్యామల సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నేటి ఆకలి రాజ్యం'. ఆనంద్, కావ్యశ్రీ, అంజలి, జబర్దస్త్ ఆది, షేకింగ్ శేషు తదితర వారితో తమ బ్యానర్ లో వస్తున్న మా మొదటి చిత్రం ఈ నెల ఆక్షరి వారం నుండి మొదలవ్వనుంది, కృాఎషి, ఏకాగ్రత, పట్టుదలతో యువత తాము అనుకున్నది ఎలా సాధించగలరు, స్నేహ సంభందాలు మరచిపోయి కేవలం డబ్బు ప్రదానం అనుకుని బ్రతికే యువత నిజమైన స్నేహం విలువ ఏమిటో ఈ చిత్రం లో చూపించడం జరుగుతుంది, 20 మందికి పైగా సీనియర్ నటీనటులు మరియు టెక్నీషియన్స్ తో నిర్మిస్తున్నట్లు ఈ చిత్ర దర్శకుడు తెలియచేసారు. కెమెరా: రామ్ పిని శెట్టి, మాటలు: మోహన్, కథ స్క్రీన్ ప్లే, దర్శకత్వం: శ్రీ భాగ్య .



సప్తగిరి సూపర్ ఫాస్ట్‌గా సప్తిగిరి నూతన చిత్రం

నట్టి ఎంటర్టైన్మెంట్స్ ప్రై లిమిటెడ్ సంస్థలో జొన్నాడ రమణమూర్తి సమర్పణలో నటుడు సప్తగిరి మరోసారి హీరో గా హర్షవర్ధన్ దర్శకత్వంలో నిర్మాత నట్టికుమార్ తనయి నట్టి కరుణ, తనయుడు నట్టి క్రాంతి సంయుక్తంగా తెరకెక్కించబోతున్న చిత్రం 'సప్తగిరి సూపర్ ఫాస్ట్'. ఈ సినిమా షూటింగ్ శనివారం అన్నపూర్ణ స్టూడియోలో అధికారికంగా ప్రారంభమైంది. ఈ సినిమా ప్రారంబోత్సవంలో ముహూర్తపు షాట్ కు జెమినీ కిరణ్ క్లాప్ కొట్ట గా, లెజెండ్ రైటర్ దర్శకుడు విజయేంద్రప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు, బి. గోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు. ప్రారంభోత్సవానికి పూజా కార్యక్రమాలను తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ చెర్మైన్ శ్రీ నరసారెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా అతిథి విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఏ చిత్రానికైనా కథే మూల కారణం అదే ఈ సప్తగిరి సూపర్ ఫాస్ట్ లో ఉంది, ఈ కథను డైరెక్ట్ చేయడం చాలా కష్టం ఇలాంటి కష్టాన్ని చేస్తున్న దర్శకుడు హర్ష వర్ధన్ ను అభినందించాల్సిన విషయమే, నటుడు సప్తగిరిని మరో అయిదు మెట్లు పైకి తీసుకెళ్లే చిత్రం అవుతుంది అని అన్నారు. చాలా గ్యాప్ తీసుకున్న తరువాత చేస్తున్న సినిమా ఇది, విజయేంద్ర ప్రసాద్ గారి ఆమోదం పొందిన తరువాతే ఈ చిత్రాన్ని చేయడానికి నిర్ణయించుకున్నా, హై క్వాలిటీ టెక్నిషియన్స్ , హై బడ్జెట్ లతో చేస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ నెల నుంచి షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నాం అని దర్శకుడు హర్షవర్ధన్ తెలిపారు. ఇక హీరో సప్తగిరి ఈ చిత్రాన్ని నిర్మించడానికి నట్టి కుమార్ గారి తనయి తనయ ఎంతో ఉత్సాహాన్ని చూస్పిస్తున్నారు వారికి నా కృాఎతజ్ఞతలు, చాలా మంచి కామెడీ బేస్డ్ కథ. సప్తగిరి ఎక్సప్రెస్ సినిమా హిట్ అవ్వడం తో అదే సెంటిమెంట్ ను ఫాలో అవుతూ సప్తగిరి ఎల్ ఎల్ బి మరియు ఇవుడు హర్షవర్దన్ దర్శకత్వం లో సప్తగిరి సూపర్ ఫాస్ట్ లో నటించనున్నాను అంటూ తెలిపారు. చివరిగా నిర్మాత ల్లో ఒకరైన నట్టి కరుణ మాట్లాడుతూ మొదటిసారిగా నిర్మాతగా మారాము, మా నాన్న నట్టి కుమార్ పేరు ఈ చిత్రం ద్వారా నిలబెడతామని నమ్ముతున్నాం అని చెప్పారు. సప్తగిరి, నరేష్, కృాఎష్ణ మురళి, రఘుబాబు, ఫిష్ వెంకట్, ప్రగతి, షియాజీ షిండే తారీదారులు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు: హర్షవర్ధన్, కథ- స్క్రీన్ ప్లే: హర్ష వర్ధన్, ఎ గోపాల్, నిర్మాతలు: నట్టి కరుణ, నట్టి క్రాంతి, ఆర్ట్: కె వి. రమణ, ఎడిటర్: గౌతమ్ రాజు, ఫైట్స్: రామ్, లక్ష్మణ్, స్టిల్స్: ఎన్. రమేష్ కుమార్



ఈ భామ మళ్లీ ఫామ్‌లోకి వచ్చేస్తోందా!

సోగ్గాడే చిన్ని నాయనా, భలే భలే మొగాడివోయ్ చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న లావణ్య త్రిపాఠి ఈ మధ్య తాను చేసిన 'లక్ష్మి దేవికి లెక్కుంది', రాధ, మిస్టర్ చిత్రాలతో ఆశించిన ఫలితాలను పొందలేక పోతోంది ఒకరకంగా చెప్పాలంటే తనకు ఈ ఏడాది కలసిరాలేదనే చెప్పాలి. ప్రస్తుతం లావణ్య కూడా తాను నటిస్తున్న యుద్ధం శరణం చిత్రం పైనే ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అందుకే కాబోలు అవకాశాల వేట కొనసాగిస్తూ తన జోరును మళ్లీ పెంచేసింది. యుద్ధం శరణం విడుదలకి ముందే ఉన్నది ఒకటే జిందగీలో రామ్ సరసన ఎంపికైంది. అందులో మొదట ఎంపికైన మేఘ ఆకాష్ స్థానాన్ని ఇప్పుడు లావణ్య భర్తీ చేస్తోంది. అలాగే సాయిధరమ్ తేజ్ చిత్రం కోసం కూడా ఆమెని ఎంపిక చేసుకొన్నట్టు తెలిసింది. సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా వి.వి.వినాయక్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతోంది. అందులోనే లావణ్య త్రిపాఠిని కథానాయికగా ఎంపిక చేసినట్టు సమాచారం. ఆమె ఒప్పుకొన్న చిత్రాలన్నీ కూడా మంచి కాంబినేషన్లలో తెరకెక్కుతున్నవే కాబట్టి లావణ్య ఇక మళ్ళీ ఫామ్ లోకి వచ్చేసిందని అందరూ అనుకుంటున్నారు. ఏది ఏమైనా లావణ్య మంచి టాలెంట్ గర్ల్ కదూ..

➔ అందుకే కాబోలు అవకాశాల వేట కొనసాగిస్తూ తన జోరును మళ్లీ పెంచేసింది. యుద్ధం శరణం విడుదలకి ముందే ఉన్నది ఒకటే జిందగీలో రామ్ సరసన ఎంపికైంది.



ఆర్థిక సంక్షోభాన్ని ఎలా గట్టెక్కిస్తారు?

న్యూఢిల్లీ: జీఎస్టీ అమలుతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నకేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీని ఉద్యోగాలెక్కడ? అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ఓ బహిరంగ లేఖ రాసింది. నోట్లరద్దు వంటి సర్జికల్ దాడితో పేద ప్రజలను ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించింది. ఆర్థిక సంక్షోభాన్ని ప్రభుత్వం ఎలా గట్టెక్కిస్తుందో సమాధానం చెప్పాలని జైట్లీని ప్రశ్నించింది. నోట్ల రద్దుతో కార్మిక శాఖ లెక్కల ప్రకారం దేశంలో 1.6 కోట్ల మంది నిరుద్యోగులుగా మారారని లేఖలో ప్రస్తావించింది. 15 లక్షల మంది వరకు ప్రత్యక్షంగా ఉపాధి కోల్పోయారని పేర్కొంది. మీ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం పేదరికాన్ని మరింత పెంచిందని దుయ్యబట్టింది. నిరుద్యోగులకు సంబంధించి సర్వేలు ఎందుకు చేయడంలేదని ప్రశ్నించింది. నోట్ల రద్దుతో ఉత్పాదక రంగంలో 9 ఏళ్లు వెనకబడ్డామని, ఎగుమతులు క్షీణించాయని , వడ్డీ రేట్లు బాగా పెరిగాయని తెలిపింది. కానీ పెట్టుబడులు మాత్రం పెరగడం లేదని ఎద్దేవ చేసింది. నిర్మాణ రంగంలో వృద్ధిలేక వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొంది. కరువుతో వ్యవసాయ రంగం కుదేలైందని, రైతులకు రుణాలివ్వడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించింది. నోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో అసంఘటిత రంగంలో చాల మంది యువత ఉపాధి కోల్పోయారని వెల్లడించింది. దీంతో యువత గ్రామాలకు తిరిగి వెళ్లి పనుల్లేక నానా కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం కూడా తగ్గుతుందని పేర్కొంది. దేశ వ్యాప్తంగా అమలు చేయాలనుకున్న కనీస వేతం కూడా అమలు కావడం లేదని, వ్యాపార ఖర్చులు పెరగడంతో చాల ఉద్యోగాలు కోల్పోవల్సి వచ్చిందని విమర్శించింది. పేద రాష్ట్రాల్లో ఖర్చులు పెరిగి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పరిశ్రమలు మూత బడుతున్నాయని ఆరోపించింది.

మోడీ, యోగిలకు ముస్లిం మహిళల రాఖీలు

- తలాఖ్ అంశంలో గట్టిగా స్పందించారని అభినందనలు
- ఈ విధానాన్ని ప్రశ్నిస్తూ కోర్టును ఆశ్రయించిన ముస్లిం మహిళలు
- ఫోన్ ద్వారా లేదా మెసేజ్ ద్వారా ముమ్మారు తలాఖ్ చెబుతున్నారని ఆవేదన

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్‌లోని కొంతమంది ముస్లిం మహిళలు ప్రధాని నరేంద్రమోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు రాఖీపౌర్ణమి సందర్భంగా రాఖీలు పంపారు. తలాఖ్ అంశంలో తాము ఎదుర్కొంటున్న సమస్యపై ఈ ఇద్దరు నేతలు గట్టిగా స్పందించారని వారు కొనియాడుతున్నారు. ప్రధాని నరేంద్రమోడీ అనేక సందర్భాల్లో ముమ్మారు తలాఖ్ అంశాన్ని రాజకీయం చేయొద్దని ఈ సమస్యకు పరిష్కారం వెతికేందుకు ముందుకు రావాలని ముస్లిం పెద్దలకు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఇక పలువురు ముస్లిం మహిళలు ఈ విధానాన్ని ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ద్వారా లేదా మెసేజ్ ద్వారా తమకు ముమ్మారు తలాఖ్ చెప్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తలాఖ్ అంశంపై దాఖలైన వ్యాజ్యంపై ప్రస్తుతం సుప్రీం కోర్టు విచారణ జరువుతున్న సంగతి తెలిసిందే. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖెహర్‌తో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఆరురోజుల పాటు ఈ అంశంపై ఇరు వర్గాల వాదనలు స్వీకరించింది. విచారణ



సందర్భంగా కేంద్రం, ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తదితరులు తమ వాదనలు విన్పించారు. ఈ సందర్భంగా ముమ్మారు తలాఖ్ విధానం పాటించడం ముస్లిం మతంలో సరైనదో కాదో విచారిస్తామని కోర్టు పేర్కొంది.

ట్రంప్ గ్రామం నుంచి యుఎస్ రాఖీలు

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారత్ నుంచి రాఖీలు పంపించారు. అది కూడా ఆయన పేరుతో ఉన్న ఓ చిన్న గ్రామం నుంచి. హరియాణాలోని మారుమూల ప్రాంతమైన మరోరా గ్రామానికి ఇటీవల ట్రంప్ పేరును పెట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఎన్జీవో సంస్థ అయిన సులభ్ ఇంటర్నేషనల్ చీఫ్ భిందేశ్వర్ పథక్ ఈ గ్రామానికి ట్రంప్ పేరును పెడుతున్నట్లు ప్రకటించారు. కేవలం 1800 జనాభా మాత్రమే ఉండే గ్రామం నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు రాఖీలు తయారుచేసి పంపించారు అక్కడి మహిళలు. ట్రంప్ ముఖంతో తయారుచేసిన 1001 రాఖీలను అమెరికాకు పంపించారు. అంతేగాక ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోసం కూడా 501 రాఖీలను తయారుచేశారు. వీటితో పాటు ఇరు దేశాల నేతలను తమ గ్రామానికి ఆహ్వానిస్తూ లేఖ కూడా పంపారు. ట్రంప్, మోదీలను తమకు పెద్దన్నలుగా భావిస్తున్నామని.. వారిద్దరూ కలిసి తమ గ్రామానికి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మరోరా గ్రామానికి సులభ్ ఇంటర్నేషనల్ దత్తత తీసుకుని అక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. అనేక ఇళ్లకు మరుగుదొడ్లు కట్టించింది. అయితే భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలపడాలంటూ ఇటీవల ఈ వూరి పేరును ట్రంప్ గ్రామం అని మార్చారు సులభ్ చీఫ్ బిందేశ్వర్. అయితే అనుమతులు లేకుండా గ్రామం పేరును మార్చడం చట్టవిరుద్ధమని.. వెంటనే ట్రంప్ పేరుతో ఉన్న హోర్డింగ్‌లో, బోర్డులు తీసేయాలని అధికారులు ఆదేశించారు.

పాక్ మంత్రివర్గంలో హిందువు



ఇస్లామాబాద్: దాదావు 20 సంవత్సరాల తర్వాత పాకిస్థాన్ మంత్రి వర్గంలోకి ఓ హిందువును తీసుకున్నారు. పాకిస్థాన్ ముస్లిం లీగ్(ఎన్) మైనారిటీ కోటా ద్వారా రెండో సారి జాతీయ అసెంబ్లీకి ఎన్నికైన దర్శన్ లాల్‌ను పాక్ నూతన ప్రధానమంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ తన నూతన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అబ్బాసీ కొత్త మంత్రివర్గంలోని 47 మంది సభ్యులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. దర్శన్ లాల్‌కు నాలుగు పాకిస్థాన్ ప్రావిన్స్‌ల మధ్య సమన్వయం చూసే మంత్రివర్గాన్ని ఇచ్చినట్లు ఓ ఆంగ్ల మీడియా సంస్థ పేర్కొంది. లాల్ సింధ్ ప్రావిన్స్‌లోని ఘోత్కి జిల్లా మీర్పూర్ మథేలో ప్రాంతంలో వెద్యుడుగా కూడా సేవలు అందిస్తున్నారు. ఆ దేశ ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న ఇషాక్ దార్‌పై అనర్హత వేటు వేసినప్పటికీ మళ్లీ అబ్బాసీ ఆయనకు అదే మంత్రి పదవిని కట్టబెట్టారు. పాక్ మాజీ ప్రధాని షరీఫ్‌కు అత్యంత సన్నిహితుడెన ఖవాజా అసిఫ్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. పనామా గేట్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నవాజ్ షరీఫ్ ప్రధానమంత్రి పదవికి అనర్హుడంటూ ఆ దేశ సుప్రీంకోర్టు గత వారం సంచలన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో నూతన ప్రధానిగా అబ్బాసీ మంగళవారం ఎన్నికయ్యారు.

భారత్, పాక్ మధ్య సైబర్ యుద్ధం ప్రారంభం




న్యూఢిల్లీ: భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య సైబర్ యుద్ధం ప్రారంభమైంది. ఇక్కడ యుద్ధం చేసేది అజ్ఞాత హ్యాకర్లు. వారు పాకిస్తాన్ ప్రభుత్వ వెబ్‌సైట్‌ను

- పాక్ ప్రభుత్వ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన హ్యాకర్లు
- జన గణ మన అనే జాతీయ గీతం పోస్ట్
- సకాలంలో స్పందించిన పాకిస్తాన్ ఐటీ నిపుణులు
- ఆగస్టులో భారత్, పాక్ దేశాల మధ్య హ్యాకర్ల హడావుడి

హ్యాక్ చేసి జన గణ మన అధినాయక జయహే అనే జాతీయ గీతాన్ని పోస్ట్ చేశారు. మధ్యలో అశోకచక్రం కలిగిన త్రివర్ణ పతాకం గోడపై స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు కూడా పోస్ట్ చేశారు. మానసిక స్వేచ్ఛ, హృదయాల్లో ఉప్పొంగుతున్న పరువు, ప్రతిష్టలు అందించిన మహనీయులకు ఇవే మా అభినందనులు అన్న పదాలను కూడా పోస్ట్ చేశారు. సకాలంలో పాకిస్తాన్ ఐటీ నిపుణులు స్పందించి వెబ్‌సైట్‌ను వునురుద్ధరించారు. భారత జాతీయవాదులు తమ ప్రభుత్వ వెబ్‌సైట్‌ను హ్యాక్‌చేసినట్లు చెప్పారు. అయితే దీనిపై పాకిస్తాన్ విదేశాంగశాఖ స్పందించలేదు. ప్రతి ఏటా, ఆగస్టు వచ్చిందంటే భారత్, పాక్ దేశాల మధ్య హ్యాకర్ల ఈ తరహా యుద్ధం సహజమేనని, గతంలో పాకిస్తాన్ హ్యాకర్లు భారత ప్రభుత్వ వెబ్‌సైట్లను, పోర్టల్స్‌ను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారని, ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యానాలను పోస్ట్ చేశారని ఇండియన్ సైబర్ ఆర్మీ డైరెక్టర్ కిస్లే చౌధరి తెలిపారు. ఎక్కడైనా, ఏ దేశంలోనైనా కీలకమైన సమాచారాన్ని తస్కరించేందుకు హ్యాకర్లు దాడులు చేస్తుంటారని, భారత్, పాక్ విషయంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకునేందుకే హ్యాకర్లు దాడులు చేస్తుంటారని చౌధరి వివరించారు.

వీళ్లలో ఎక్కువ మంది స్కూలు, కాలేజీ విద్యార్థులే ఉంటారని మరొక సైబర్ నిపుణులు తెలిపారు. ఆగస్టు 14న పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని వురస్కరించుకొని సైబర్ దాడులు నిర్వహించడం సాధారణమేనని ఆయన కూడా చెప్పారు. అయితే కొన్ని సంఘటనలకు నిరసనగా భారత హ్యాకర్లు పాక్ వెబ్‌సైట్లను హ్యాక్ చేస్తుంటారని ఆయన తెలిపారు. భారత మాజీ నావికాదళాధికారి కుల్‌భూషన్ జాధవ్‌కు పాకిస్తాన్ మరణ శిక్ష విధించడాన్ని నిరసిస్తూ ఈ ఏడాది మొదట్లో 30 పాకిస్తాన్ ప్రభుత్వ వెబ్‌సైట్లను వారు హ్యాక్ చేశారని ఆయన వివరించారు.

చైనా వస్తువులు వాడొద్దు: రాందేవ్‌బాబా



హరిద్వార్: భారతీయులెవరూ చైనా వస్తువులు వాడొద్దని ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విధంగా స్పందించారు. ఆయన ఈ సందర్భంగా రెండు ప్రతిపాదనలు చేశారు. ఒకటి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో కలువుకోవాలి. రెండు చైనా వస్తువులను బహిష్కరించాలని కోరారు. కాశ్మీర్ విషయంలో చైనా పాకిస్థాన్‌కు మద్దతు పలుకుతోందని, ఆ దేశ వస్తువులు వాడి వారికి ఆర్థికంగా బలం చేకూర్చుదామా? అని ఆయన ప్రశ్నించారు. చైనాలో తయారయ్యే మొబైల్స్, గడియారాలు, కార్లు ఆటవస్తువులు ఏవైనా కానీ వాటిని దూరం పెట్టాలన్నారు. డోక్లామ్ అంశంలో పార్టీలకతీతంగా నేతలు సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు.

అందరినీ చదివిస్తున్న 11 ఏళ్ల చిన్నారి



భోపాల్: చిన్నారులను చదువు దిశగా ప్రోత్సహించేందుకు ఒక చిన్నారి నడుంబిగించింది. 11 సంవత్సరాల ముస్కాన్ అహిర్వార్ అనే ఈ చిచ్చర పిడుగు లైబ్రరీ నిర్వహిస్తోంది. ఆమె వయసున్న చిన్నారులు ఆటపాటల్లో ఆనందంగా కాలం గడిపేస్తుంటారు. కానీ ముస్కాన్ వీరందరికీ భిన్నం. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కుచెందిన ఒక మురికివాడలో నివసించే ముస్కాన్ విద్యాదానం అత్యున్నత దానం అని భావించింది. ఇందుకోసం చిన్నపాటి లైబ్రరీ ఏర్పాటు చేసింది. చిన్నారి చిరు ప్రయత్నం ఎంపి ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వరకూ చేరింది. ముస్కాన్ మరింత చక్కగా లైబ్రరీ నిర్వహించేందుకు ఆయన రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ అధికారి ఒకరు ఈ విషయమై మాట్లాడుతూ ముస్కాన్ వినతి మేరకు ఒక గదిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం హామీ నిచ్చింది. ఈ నేపథ్యంలోనే సీఎం రూ. 2 లక్షల చెక్కును ముస్కాన్‌కు అందించారన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ముస్కాన్ లాంటి చిన్నారులకు సాయం అందించడం ద్వారా సమాజంలో మార్పు వస్తుందన్నారు. ముస్కాన్ బాల్ వుస్తకాలయ్ పేరిట తన ఇంట్లోనే చిన్న లైబ్రరీని నిర్వహిస్తోంది. కేవలం 25 వుస్తకాలతో ఈ లైబ్రరీని ప్రారంభించింది. ఇప్పుడు ఈ లైబ్రరీలో వెయ్యికిపైగా వుస్తకాలున్నాయి. ప్రతీరోజూ వుస్తకాలు చదువుకునేందుకు లైబ్రరీకి 20 నుంచి 25 మంది చిన్నారులు వస్తుంటారు.

వెలుగులోకి డయానా రహస్యాలు



లండన్: ప్రిన్సెస్ డయానాకు చెందిన ప్రైవేట్ టేవులను విడుదల చేసేందుకు అంతా సిద్ధమైంది. రాయల్ కుటుంబం వద్దని వారిస్తున్నా లెక్కచేయకుండా బ్రిటన్‌కు చెందిన బ్రాడ్ కాస్టర్ చానెల్ త్వరలో వాటిని బహిర్గతం చేయనుంది. టీవీ డాక్యుమెంటరీ రూపంలో ఉన్న ఈ ప్రైవేట్ టేవుల్లో డయానా వ్యక్తిగత లైంగిక జీవితం, వివాహం తర్వాత ప్రిన్స్ చార్లెస్ పట్ల ఉన్న అసంతృప్తి వంటి తదితరమైన అంశాలన్నీ కూడా ఇందులో ఉన్నాయి. దీంతో ప్రస్తుతం రాయల్ కుటుంబం ఆలోచనలో పడింది. అనుమానాస్పదస్థితిలో ప్రిన్సెస్ డయానా రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలిసిందే. అయితే, అంతకుముందే తన భర్త ప్రిన్స్ చార్లెస్‌తో ఆమె

- బ్రిటన్‌కు చెందిన బ్రాడ్‌కాస్టర్ బహిర్గతం
- అనుమానాస్పద స్థితిలో ప్రిన్సెస్ డయానా మృతి
- లైంగిక జీవితం ఇబ్బందికరంగా ఉందంటూ కథనాలు
- డయానా వర్ధంతి నేపథ్యంలో వీడియో విడుదల

తీవ్ర అసంతృప్తితో ఉండేది. లైంగిక జీవితం కూడా చాలా ఇబ్బందికరంగా ఉందంటూ పలుమార్లు ఆమె చెప్పినట్లు కథనాలు వచ్చాయి. అయితే, పలుటీవీ చానెల్‌లు రేడియో సంస్థలు ఆమె బతికున్న రోజుల్లో వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. వాటిల్లో కొన్ని ఇప్పటికే బయటకు రాగా ఇంకా రావాల్సినవి చాలా ఉన్నాయి. వచ్చే నెలలో డయానా వర్ధంతి నేపథ్యంలో ఆమె శృంగార జీవితానికి సంబంధించిన రహస్యాలను చానెల్ 4 విడుదల చేయనుంది. అయితే, విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ టేవుల్లో చార్లెస్‌కు డయానాకు మధ్య ఏడేళ్లపాటు శృంగార జీవితం లేదని విషయం కూడా ఉండనుందని తెలుస్తోంది. హ్యారీ జన్మించిన తర్వాత వారిద్దరి మధ్య దూరం ఎలా పెరిగిందనే విషయాలు, ఆ తర్వాత ఒకరిపట్ల ఒకరు విద్వేషంగా ఎలా మారారనే విషయాలు కూడా ఇందులో తెలియనున్నాయట. అయితే, వీటిని బహిర్గతం చేయొద్దంటూ ఇప్పటికే రాయల్ కుటుంబంతోపాటు డయానా కుటుంబ సభ్యులు, స్నేహితులు, మాజీ అధికారులు చెబుతున్నప్పటికీ వాటిని విడుదల చేసేందుకు సదరు టీవీ చానెల్ సిద్ధమైంది.

చట్టాన్ని ఉల్లంఘించలేదు : కర్నాటక మంత్రి



బెంగళూరు: చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఎప్పుడూ ఉల్లంఘించలేదు అని కర్నాటక మంత్రి డీకే శివకుమార్ అన్నారు. మూడు రోజుల నుంచి ఆయన ఇంటిపై ఐటీ అధికారులు చేపట్టిన దాడులు శనివారం ఉదయంతో ముగిశాయి. ఇప్పటి వరకు ఈ దాడుల గురించి మౌనంగా ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. నేను చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించే వ్యక్తిని కాను. నిజం త్వరలోనే బయట పడుతుంది. ఇటువంటి కష్ట సమయంలో అండగా నిలిచినందుకు పార్టీకి, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు. నా పార్టీని నేను ఇబ్బంది పెట్టను. వాళ్లు తలదించుకునే పని ఎన్నటికీ చేయను అని అన్నారు. ఎన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారని మీడియా ప్రతినిధులు ఆయనను ప్రశ్నించగా.. సుమారు 70 లేదా 80 ప్రాంతాల్లో జరిగి ఉండొచ్చు.. ఆ విషయం మీరే తెలుసుకోండి అని అక్కడి నుంచి వెళ్లిపోయారు. గత మూడు రోజుల నుంచి మంత్రి డీకే శివకుమార్ ఇంటిపై ఐటీ అధికారులు దాడులు చేశారు. ఆయన స్నేహితులు, బంధువుల ఇళ్లలోనూ సోదాలు జరిపారు. సుమారు 66 ప్రాంతాల్లో సోదాలు చేసినట్లు ఐటీ అధికారులు తెలిపారు. ఈ సోదాల్లో రూ. 15కోట్ల విలువ చేసే బంగారం, నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే.. భాజపా రాజకీయ కుట్రలో భాగంగానే ఈ దాడులు జరిగాయని సీఎం సిద్దరామయ్య ఆరోపించారు. దాడుల విషయంపై గురువారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు ఆందోళన కూడా చేశారు.

అస్థికల్లో బయటపడిన కత్తెర




యమునానగర్: హర్యానాలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల నిర్వాకం అందరినీ షాకింగ్‌కు గురిచేసింది. వారు నిర్లక్ష్యంగా చేసిన పనికి ఒక నిండు

- వెలుగులోకి ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల నిర్వాకం
- వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి
- సర్జరీ చేసిన వైద్యులు కడుపులో కత్తెరను మరచిన వైనం
- అంతిమ సంస్కారాల్లో బయటపడిన వైనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ప్రాణం బలైంది. యమునానగర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో డాక్టర్లు.. బాధితురాలికి సర్జరీ చేసిన తరువాత పొట్టలో కత్తెర మరచిపోయానే ఆరోపణలు వస్తున్నాయి. 52 సంవత్సరాల ఒక మహిళకు సర్జరీ చేసిన వైద్యులు ఆమె కడువులో కత్తెరను ఉంచేశారు. దీంతో ఆమె మృత్యువాత పడింది. ఆమెకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన తరువాత అస్థికల్లో ఒక కత్తెర లభ్యమైంది. దీంతో మృతురాలి బంధువులు షాకింగ్‌కు గురయ్యారు. శ్మశానంలో అస్తికల్లో కత్తెర లభ్యమైందన్న వార్త తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని విచారణ ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే యమునా నగర్ పేపరుమిల్లు కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక మహిళకు సమీపంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు. తరువాత ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారింది. ఈ సందర్భంగా మృతురాలి భర్త సురేంద్ర మాట్లాడుతూ నా భార్య విపరీతమైన కడువునొప్పితో బాధపడుతోందని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాను. అక్కడి వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేశారు.

అయితే దీని తరువాత ఆమెకు కడువునొప్పి మరింతగా పెరిగిపోయింది. ఆమె ఆహారం కూడా తీసుకోలేకపోయేది. అదే స్థితిలో చనిపోయింది. తరువాత ఆమెకు అంతిమ సంస్కారాలు నిర్వహించాం. మృతురాలి అస్తికలు సేకరించినవుడు సర్జికల్ కత్తెర లభ్యమైంది అని తెలిపాడు. వైద్యులు ఆపరేషన్ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి కడువులో కత్తెరను ఉంచేశారు. దీంతో తన భార్య మరింత అనారోగ్యానికి గురై చనిపోయిందని మృతురాలి భర్త సురేంద్ర ఆరోపిస్తున్నాడు. దీనిపై యమునానగర్ పోలీసు అధికారి రాజేష్ కాలియా మాట్లాడుతూ అస్తికల్లో కత్తెర లభ్యమైన విషయం తెలుసుకుని, దర్యాప్తు ప్రారంభించామన్నారు.

ఉద్యోగం కోసం నాసాకు చిన్నారి లేఖ



న్యూఢిల్లీ: తాను గ్రహాంతర జీవిలా ఉంటానని, తనకు ఉద్యోగం ఇవ్వాలని తొమ్మిదేళ్ల చిన్నారి ఒకరు నాసాకు లేఖ రాశాడు. ఈ చిన్నారి లేఖకు నాసా స్పందించింది. త్వరలో నే నిన్ను చూస్తామంటూ ప్రతిలేఖ రాసి చిన్నారికి పంపింది. అసలేం జరిగిందంటే.. నాసా ఇటీవల గ్రహ రక్షణ అధికారి పదవికి ఉద్యోగులు కావాలంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. దీనికి స్పందించిన నాలుగో తరగతి విద్యార్థినాకు ఉద్యోగం ఇవ్వాలంటూ లేఖ రాశాడు. ప్రియమైన నాసా.. నా పేరు జాక్ డెవిస్, గ్రహ రక్షణ అధికారిగా ఉద్యోగం చేయాలనుకుంటున్నాను. నా వయసు తొమ్మిదే అయినా నేను ఈ జాబ్‌కు సరిపోతాను. నా సోదరి నన్ను ఎప్పుడూ ఏలియన్ అని పిలుస్తుంది. నేను అంతరిక్షం, గ్రహాంతర జీవులపై వచ్చిన అన్ని సినిమాలు చూశాను. చిన్నవాడిని కాబట్టి ఏలియన్‌లా ఆలోచించడం నేర్చుకోగలను. ఇట్లు జాక్, గార్డియన్ ఆఫ్ గెలాక్సీ అని ఆ చిన్నారి లేఖ రాశాడు. ఈ లేఖను ఓ వ్యక్తి సోషల్‌మీడియాలో పోస్టు చేయగా ఇటీవల వెరల్ అయ్యింది. చిన్నారి లేఖకు జేమ్స్ ఇలా బదులిచ్చారు. ప్రియమైన జాక్, నువ్వు గెలాక్సీకి గార్డియన్‌గా ఉన్నావని విన్నాను. నాసా గ్రహ రక్షకునిగా ఉండేందుకు ఆసక్తి చూవుతున్నావు. చాలా సంతోషం. అందుకని, నువు కష్టపడి చదవి.. స్కూల్లో మంచి ప్రతిభ కనబరచాలి. త్వరలోనే నిన్ను నాసాలో చూస్తామని ఆశిస్తున్నాం అని జేమ్స్ లేఖ రాశారు.

సిక్కుల ఆలయంలో కాల్పుల ఘటనకు ఐదేళ్లు

- ఘటన వివరాలు గుర్తు చేసుకున్న బాధితుడు
- అంతర్జాతీయ మీడియాతో ఆనాటి విషయాలు పంచుకున్న వైనం
- ఘటన స్థలంలో భయంభయంగా గడిపాం
- దుర్మార్గులు ఘాతుకానికి మా నాన్న బలైపోయాడు

న్యూయార్క్: వరుస జాతివిద్వేష ఘటనలతో గతంలో అమెరికా దద్దరిల్లిన విషయం తెలిసిందే. 2012 ఆగస్టు 5న విస్కన్సిన్‌లోని ఓక్‌క్రీక్ ప్రాంతంలో గల సిక్కుల ఆలయంలో భీకర కాల్పులు జరిగి ఆరుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఇది జరిగి నేటికి ఐదేళ్లు. ఈ సందర్భంగా కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత వ్యక్తి ప్రకాశ్ సింగ్ కుమారుడు ప్రభ్జోత్ ఆనాటి భయానక సంఘటనను గుర్తుచేసుకున్నారు. ఓ అంతర్జాతీయ మీడియాతో ఈ విషయాలను పంచుకున్నారు. అది ఆయన మాటల్లోనే.. మా నాన్న ప్రకాశ్ సిక్కు మత బోధనలో శిక్షణ తీసుకున్నారు. మా బంధువు ఒకరు అమెరికాలో ఉంటున్నారు. ఇక్కడ సిక్కులు సుమారు రెండు లక్షల మంది వరకూ ఉన్నారు.



వారు ప్రార్థనలు చేసుకోవడానికి రెండు దేవాలయాలు నిర్మించుకున్నారు. అయితే ఇందులో ఒక మతబోధకుడి స్థానం ఖాళీగా ఉంది. వెంటనే రావాలని కోరారు. మా నాన్న ఇక్కడికి మమ్మల్ని తీసుకొచ్చేశారు. ఆ సమయంలో నేను చాలా చిన్న పిల్లాడిని. ఇక్కడికి వచ్చాక కొన్ని రోజులు ఆలయంలోనే ఉన్నాం. ఆ తర్వాత ఓ ఇల్లు చూసుకుని మారిపోయాం. తర్వాత రోజు నాన్న.. నన్ను, చెల్లి, అమ్మను గురుద్వారకు తీసుకెళ్లారు. ప్రార్థనలు మొదలయ్యాయి. అప్పుడే పటాసులు కాల్చిన శబ్దం వచ్చింది. ఈ రోజు ఏదైనా ప్రత్యేక పండగ రోజు కావచ్చు.. అందుకే కాబోలు నాన్న మమ్మల్ని ఇక్కడికి తీసుకొచ్చారు అనుకున్నా. కానీ తర్వాతే తెలిసింది అది తుపాకీ పేలిన శబ్దం అని. ఎవరికి వారు ప్రాణాలు కాపాడుకోవాలని పరుగులు తీశారు. బాత్‌రూముల్లో, మెట్లకింద దాక్కున్నారు. నేను, అమ్మ, చెల్లి కూడా కొందరితో కలిసి దాక్కున్నాం. నాన్న మాత్రం మాతో రాలేదు.. కాసేపయ్యాక తెలిసింది మా నాన్న చనిపోయారని. ఘటన జరిగిన కొన్నాళ్లకు అమ్మ ఇండియాకు వెళ్లిపోదామంది. కానీ మా బంధువులు అమ్మకు నచ్చజెప్పారు. ఇక్కడే ఉంటే పిల్లలకు మంచి అవకాశాలు వస్తాయి. వాళ్ల భవిష్యత్తుకు డోకా ఉండదని చెప్పారు. మా కోసం అమ్మ ఇక్కడే ఉండటానికి ఒప్పుకుంది. ఆ రోజున ఓ ఆగంతకుడు దేవాలయంలో ప్రవేశించి కాల్పులు జరువుతూ ఆరుగురిని పొట్టనబెట్టుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆగంతకుణ్ని మట్టుబెట్టారు.

చిట్టా చూసి.. ఓటేయండి



భోపాల్: ఓటర్లను దృష్టిలో పెట్టుకుని మధ్యప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక నూతన సంస్కరణను ఆ రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. అక్కడ బరిలో నిలబడే అభ్యర్థుల పూర్తి వివరాల చిట్టాను పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేయనుంది. ఓటేయడానికి వచ్చిన ప్రతి ఓటరు అభ్యర్థుల జాతకాలను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకునే ఆస్కారం ఉంది. ఈ జాబితాలో వారి ఆస్తులు, గతంలో వారిపైన ఏవెనా కేసులు ఉంటే వాటి వివరాలు, వారు సమర్పించిన అఫిడవిట్‌ను ప్రదర్శించనున్నారు. అయితే ఇది కేవలం స్థానిక సంస్థల వరకు మాత్రమే పరిమితం కానుంది. 37 స్థానిక సంస్థల ఎన్నికల్లో దీన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఆ రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. స్థానిక సంస్థలకే కాకుండా లోక్‌సభ, విధాన సభల ఎన్నికల్లో కూడా ఈ విధానం అమలు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ భూగోళంపై బోల్ట్‌ని ఓడించింది నేనొక్కడినే

న్యూఢిల్లీ : జమైకా చిరుత ఉసేన్ బోల్ట్ తన ఆఖరి పరుగుకు సిద్ధమయ్యాడు. లండన్‌లో జరుగుతోన్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ అనంతరం బోల్ట్ పరుగుకు రిటైర్మెంట్ ఇవ్వనున్నట్లు గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. బోల్ట్ ఆఖరి పరుగు కోసం యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో అభిమానులు బోల్ట్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ తన స్నేహితుడు బోల్ట్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ 2014లో యువీ-బోల్ట్ మధ్య జరిగిన ఓ సన్నివేశాన్ని సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. 2014లో ఓ కార్యక్రమం కోసం బోల్ట్ బెంగళూరు వచ్చాడు. బోల్ట్‌కి స్వతహాగా క్రికెట్ అంటే చాలా ఇష్టం. బెంగళూరు వచ్చినప్పుడు బోల్ట్ యువీతో కలిసి సరదాగా క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి 100మీ. పరుగు పందెంలో పాల్గొన్నారు. విచిత్రం ఏమిటంటే ఈ పరుగు పందెంలో యువరాజ్ విజయం సాధించాడు. బోల్ట్‌పై తాను గెలిచిన వీడియోను యువీ అభిమానులతో పంచుకున్నాడు. ఈ భూగ్రహంపై ఉసేన్ బోల్ట్‌ని ఓడించగలిగింది నేనొక్కడినే. నువ్వు సాధించిన విజయాలను ఎవరూ అందుకోలేరు. ఆఖరి పోటీల్లో అద్భుతంగా రాణించు అని యువీ పేర్కొన్నాడు.





మహిళా క్రికెటర్ల వేతనాలు భారీగా పెంపు?

ముంబై : ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత మన మహిళా క్రికెటర్ల వేతనాలు గణనీయంగా పెంచాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్టు తెలుస్తోంది. వేతనాల పెంపు, సవరణ ప్రతిపాదన బోర్డు కోశాధికారి ముందుకు వెళ్లిందని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న చెల్లింపులూ క్లియర్ చేసినట్టు సమాచారం. లండన్‌లో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో మిథాలీ సేన 9 పరుగుల తేడాతో పోరాడి ఓడిన సంగతి తెలిసిందే. వారి అద్భుత ప్రదర్శనకు కానుకగా బీసీసీఐ జట్టు సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు సహాయక బృందంలో ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు నజరానా ప్రకటించింది. ఆగస్టు 9న జరిగే బీసీసీఐ పాలకుల కమిటీ, బోర్డు సభ్యుల సమావేశంలో ఈ ప్రదిపాదన చర్చకు వచ్చే అవకాశముందని విశ్వసనీయ వర్గాల సమాచారం. గంగూలీ నేతృత్వంలోని బీసీసీఐ సాంకేతిక కమిటీ ప్రతిపాదించిన దేశీవాళీ క్రికెటర్ల వేతనాల పెంపు గురించి చర్చిస్తారు.

మా వేతనాలు కూడా పెంచండి

జాతీయ క్రికెట్ సెలక్షన్ కమిటీకి చెందిన సీనియర్, జూనియర్ సెలక్టర్లు... తమ వేతనాలను కూడా పెంచాల్సిందిగా బీసీసీఐని కోరారు. దేశవాళీ క్రికెటర్లతో పాటు మ్యాచ్ అధికారుల వేతనాలను పెంచే ప్రయత్నంలో ఉన్నామని ఇటీవల బోర్డు పేర్కొంది. దీంతో సెలక్టర్లు తమ గురించి కూడా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సీనియర్ సెలక్షన్ కమిటీ సభ్యులు సీజన్‌కు రూ. 60 లక్షలు పొందుతున్నారు. అదే జూనియర్ ప్యానెల్ సభ్యులు ఏడాదికి రూ. 40 లక్షల వేతనం తీసుకుంటున్నారు.

విజేందర్‌దే ఆధిపత్యం

చైనా 'గోడ'ను కూల్చి... వరుసగా తొమ్మిదో విజయం



ముంబై : చైనా గోడ బీటలు వారింది. భారత ప్రొ బాక్సర్ విజేందర్ సింగ్ పంచ్ పవర్‌కు చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైతియాలి కంగుతిన్నాడు. ప్రత్యర్థి అనవసర తప్పిదాలు చేస్తున్నా.. కొట్టరాని చోట పిడి గుద్దులు కురిపించినా బ్యాటిల్ గ్రౌండ్ ఏసియా విజేతగా నిలిచాడు. జుల్ఫికర్‌ను 96-93, 95-94, 95-94 తేడాతో మట్టికరిపించాడు. ఈ విజయంతో తాను ఓటమి ఎరుగని వీరుడినని మరోసారి చాటిచెప్పాడు. బలమైన ప్రత్యర్థి.. విజయమే తప్ప మరోటి తెలియని మైమైతియాలికి తొలి ఓటమి రుచి చూపించాడు. తొలి ఐదు రౌండ్ల ఆధిపత్యం చాటిన విజేందర్ ఆఖరి రెండు రౌండ్లలో అలసిపోయి కనిపించాడు. అభిమానుల్లో అతడి ఓటమి ఖాయమా! అని సందేహం కలిగింది. కానీ చివరి వరకు నిలవడంతో విజయం అతడినే వరించింది. దీంతో విజేందర్ ఖాతాలో డబ్ల్యూబీవో ఓరియెంటల్ సూపర్ మిడిల్ వెయిట్, ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిళ్లు చేరాయి. ఆఖర్లో మైమైతియాలి తాను ధరించిన టోపీని విజేందర్ తలపై పెట్టి క్రీడా స్ఫూర్తిచాటుకున్నాడు.



ధోనీ, దాదాలను దాటేసిన విరాట్



కొలంబో : టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డుల మోత కొన సాగుతోంది. తాజాగా టెస్టు సారథిగా కోహ్లీ అరుదైన రికార్డును అందుకున్నాడు. భారత్-శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో కోహ్లీ సేన తన తొలి ఇన్నింగ్స్‌లో 600కి పైగా పరుగులు సాధించిన సంగతి తెలిసిందే. కోహ్లీ నాయకత్వంలోని భారత జట్టు ఇప్పటి వరకు అత్యధికంగా ఆరు సార్లు 600, ఆపైన స్కోరు సాధించింది. అది కూడా కేవలం 28 మ్యాచ్‌ల్లోనే కావడం మరో విశేషం. 2016 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు భారత్ ఆరు సార్లు 600కి పైగా పరుగులు చేయడం విశేషం. 2016 ఫిబ్రవరి నుం చి చూస్తే ఒక్క ఆస్ట్రేలియా మాత్రమే 600పైగా పరుగులు నమో దు చేసింది. గంగూలీ, ధోనీ సారథ్యంలోని భారత జట్టు కేవలం 5 సార్లు మాత్రమే 600కి పైగా పరుగులు చేసింది. 49 మ్యాచ్‌ల ద్వారానే గంగూలీ ఈ ఘనత అందుకోగా ధోనీకి ఏకంగా 60 మ్యాచ్‌ల సమయం పట్టింది. ఆ తర్వాత అలాన్ బోర్డర్ నాయక త్వంలోని ఆస్ట్రేలియా జట్టు 93 మ్యాచ్‌ల ద్వారా 5 సార్లు 600కి పైగా పరుగులు నమోదు చేసింది.

ఎంపీ కవితపై సెహ్వాగ్ ప్రశంసలు

న్యూఢిల్లీ, సూర్యప్రధాన ప్రతినిధి : ఎంపీ కవిత చేపట్టిన సిస్టర్స్ ఫర్‌చేంజ్ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. మంచి కార్యక్రమమని దేశంలోని ప్రముఖులంతా కొనియాడుతున్నారు. మాజీ క్రికెటర్ సెహ్వాగ్ ఎంపీ కవితపై ప్రశంసలు కురిపించాడు. రాఖీ పండుగకు హెల్మెట్ కూడా గిఫ్ట్ ఇవ్వాలని ఎంపీ కవిత సిస్టర్స్ ఫర్ చేంజ్ అన్న ప్రచారాన్ని మొదలుపెట్టారు. నిన్న పార్లమెంట్లో స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆ వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించారు. ఎంపీ కవిత చేపట్టిన కార్యక్రమం ఓ మంచి ప్రయత్నమని సెహ్వాగ్ అన్నాడు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ఓవర్స్పీడ్తో వెళ్లడమంటే పాస్‌పోర్ట్ లేకుండానే శ్మశాన వాటికకు వెళ్లడం అని సెహ్వాగ్ తన ట్విట్టర్లో తెలిపాడు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరపడ వద్దు అని, అందరూ జాగ్రత్తగా ఉండాలని, మీరు అభిమానించే వ్యక్తులకు హెల్మెట్ను గిఫ్టుగా ఇవ్వాలని సెహ్వాగ్ సూచించాడు.

స్టెప్పులేసిన కోహ్లీసేన



కొలంబో : శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో దిముత్ కరుణరత్నె వికెట్ పడగానే కోహ్లీసేన వినూత్న రీతిలో సంబరాలు చేసుకొంది గుర్తుందా! ఆ.. అదే డాబ్ డ్యాన్స్. 622/9 వద్ద కోహ్లీ ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. రెండో రోజు ఛేదనకు దిగిన శ్రీలంకలో ఓపెనర్ కరుణరత్నె కొట్టిన బంతి అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న కేఎల్ రాహుల్ దేహానికి తాకింది. ఐనప్పటికీ దాన్ని ఒడిసిపట్టడంతో కరుణ ఔటయ్యాడు. అప్పుడు బంతిని పట్టుకొని పరిగెత్తుకుంటూ వచ్చిన కేఎల్ రాహుల్ ఒక చేతిని తలవెపు ముడిచి మరో చేతిని బయటకు చాపాడు. కోహ్లీ సైతం అతడినే అనుకరించడంతో స్టేడియం హోరెత్తింది. టీమిండియా సంబరాలు చేసుకున్న విధానాన్ని డాబ్ డాన్స్ అంటారు. ఆస్ట్రేలియా క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా గతేడాది పాక్‌పై అర్ధశతకం సాధించినప్పుడు దీన్ని క్రికెట్‌కు పరిచయం చేశాడు. షెఫీల్డ్ షీల్డ్‌లో అతడి సహచరుడు మోజెస్ హెన్రిక్స్ ఇలాగే సంబరాలు చేసుకున్నాడు. ఏడాది క్రితమే ఇది క్రికెట్‌లో ప్రవేశించినా ఎవరూ దీన్ని అంతగా అనుకరించలేదు.

స్పిన్‌తో తిప్పి కొడితే...

కుప్పకూలిన లంక

- తొలి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకే ఆలౌట్
- 439 పరుగుల ఆధిక్యంలో టీమిండియా
- శ్రీలంకు తప్పని ఫాలో ఆన్ బ్యాటింగ్
- రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 209
- కొలంబోలో భారత్-శ్రీలంక రెండో టెస్టు





కొలంబో : శ్రీలంక పర్యటనలో ఉన్న కోహ్లీసేనకు రెండో టెస్టులో విజయం నల్లేరుమీద నడకగానే మారింది. మూడో రోజు ఆట పూర్తి అయిన సమయానికే కోహ్లీ సేన మ్యాచ్‌పై పూర్తిస్థాయిలో పట్టు సాధించింది. అద్భుతం జరిగితే తప్ప శ్రీలంక ఓటమి నుంచి బయటపడే అవకాశం లేదు. రెండో టెస్టు మూడో రోజు ఆటలో భారత్... ప్రత్యర్థి ఆటగాళ్లపై సంపూర్ణ ఆధిపత్యం కనబరిచింది. దీంతో మూడో రోజు తొలి సెషన్‌లోనే శ్రీలంక తొలి ఇన్నింగ్స్ చాప చుట్టేసింది. అశ్విన్ స్పిన్ మాయాజాలం ముందు లంకేయుల బ్యాటింగ్ కుప్పకూలిపోయింది. ఒక్కొక్కరుగా పెవిలియన్‌కి క్యూ కట్టడం తప్పా... చేసేదేమీ లేదన్నట్లుగా మారింది. మొదటి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 183 పరుగులకే కుప్పకూలడంతో భారత్‌కు 439 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను 699/9 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తక్కువ పరుగులకే శ్రీలంక ఔట్ కావడంతో ఫాలో ఆన్ బారిన పడ్డ శ్రీలంక రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది.

మెండిస్ శతకం

మూడోరోజు లంచ్ విరామం తర్వాత ఫాలోఆన్ ఆరంభించిన శ్రీలంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 3వ ఓవర్లోనే ఓపెనర్ ఉపుల్ తరంగ వికెట్ కోల్పోవడంతో... ఆ స్థానంలో క్రీజ్‌లోకి వచ్చిన మెండిస్ మరో ఓపెనర్ కరుణరత్నేకి అండగా నిలిచాడు. ఇద్దరూ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే యత్నం చేశారు. రక్షణాత్మక ధోరణిలో ఆడుతూ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కి 191 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధశతకాలు నమోదు చేసుకున్నారు. అనంతరం శతకం సాధించి దూకుడు మీదున్న మెండిస్‌ని పాండ్య పెవిలియన్‌కి పంపడంతో భారత్‌కు మరింత పట్టు దొరికింది. 54.5వ ఓవర్ వద్ద హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో మెండిస్ (110) సాహాకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

అశ్విన్ ఖాతాలో 5 వికెట్లు

భారత బౌలర్ రవిచంద్రన్ అశ్విన్... తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, జడేజా, షమి చెరో రెండు వికెట్లు తీశారు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో నిరోషన్ డిక్వెల్లా (51) తప్ప ఏ ఒక్కరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు. రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన శ్రీలంకను ఆదిలోనే ఉమేశ్ దెబ్బతీశాడు. ఓపెనర్ తరంగ (2) వికెట్ తీసి లంకను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాత కరుణరత్నే-మెండిస్ జోడీ భారత్ ఆధిపత్యాన్ని తగ్గించారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక రెండు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేయగా, 230 పరుగులు వెనుకబడే ఉంది.

భారత్ తొలి ఇన్నింగ్స్ : శిఖర్ ధావన్ ఎల్బీడబ్ల్యు బి దిల్‌రువాన్ పెరెరా 35, లోకేష్ రాహుల్ రనౌట్ (ఛండీమల్/డిక్‌వెల్) 57, ఛతేశ్వర్‌పుజారా ఎల్బీడబ్ల్యు బి కరుణరత్నే 133, విరాట్ కోహ్లీ సి మ్యాథ్యూస్ బి హెరాత్ 13, అజయెంక్యా రహనే స్టంప్ డిక్‌విల్లా బి పుష్పకుమార్ 132, రవిచంద్రన్ అశ్విన్ బి హెరాత్ 54, వృద్ధిమాన్ సాహా స్టంప్ డిక్‌విల్లా బి హెరాత్ 67, హర్దిక్ పాండ్యా సి మ్యాథ్యూస్ బి పుష్పకుమార 20, రవీంద్ర జడేజా నాటౌట్ 70, మహ్మద్ శమీ సి తరంగా బి హెరాత్ 19, ఉమేష్‌యాదవ్ నాటౌట్ 8. ***అదనం-14*. మొత్తం : (158 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి) 622**. ఇన్నింగ్స్ డిక్లేర్డ్. *బౌలింగ్ :* నువాన్ ప్రదీప్ 17.4-2-63-0, రంగనా హెరాత్ 42-7-154-4, దిముత్ కరుణరత్నే 8-0-31-1, దిల్‌రువాన్ పెరెరా 40-3-147-1, మలిందా పుష్పకుమార 38.2-0-156-2, ధనంజయ డీ సిల్వ 12-0-59-0.

శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : దిముత్ కరుణరత్నే సి రహనే బి అశ్విన్ 25, ఉపుల్ తరంగా సి రాహుల్ బి అశ్విన్ 0, కుసాల్ మెండీస్ సి కోహ్లీ బి ఉమేష్ 24, దినేష్ చండీమల్ సి హార్దిక్ పాండ్యే బి జడేజా 10, ఏంజిలో మ్యాథ్యూస్ సి పుజారా బి అశ్విన్ 26, నిరోషన్ డిక్‌వెల్ శమీ 51, ధనంజయ డీ సిల్వ బి జడేజా 0, దిల్‌రువాన్ పెరెరా బి అశ్విన్ 25, రంగనా హెరాత్ బి శమీ 2, పుష్ప కుమార నాటౌట్ 15, ప్రదీప్ బి అశ్విన్ 0. ***అదనం-5*. మొత్తం : (49.4 ఓవర్లలో ఆలౌట్) 183**. *బౌలింగ్ :* మహ్మద్ శమీ 6-1-13-2, అశ్విన్ 16.4-3-69-5, జడేజా 22-6-84-2, ఉమేష్‌యాదవ్ 5-1-12-1.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ : కరుణరత్నే నాటౌట్ 92, ఉపుల్ తరంగా ఉమేష్‌యాదవ్ 2, కుసాల్ మెండీస్ సి సాహా బి హార్దిక్ పాండ్యా 110, మలిందా పుష్పకుమార నాటౌట్ 2. ***అదనం-3*. మొత్తం : (60 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి) 209**. *బౌలింగ్ :* ఉమేష్‌యాదవ్ 9-2-29-1, రవిచంద్రన్ అశ్విన్ 24-6-79-0, మహ్మద్ శమీ 6-2-13-0, రవీంద్ర జడేజా 16-2-76-0, హార్దిక్ పాండ్యా 5-0-12-1.

శ్రీలంక 'చెత్త' రికార్డు



కొలంబో వేదికగా భారత్-శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక చెత్త రికార్డను మూట గట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 183 పరుగులకే శ్రీలంక కుప్పకూలడంతో భారత్‌కు 439 పరుగుల భారీ ఆధిక్యం సాధించింది. దీంతో లంక క్రికెట్ చరిత్రలోనే భారీ పరుగుల తేడాతో తొలి ఇన్నింగ్స్‌లో వెనుకబడిన అపవాదును శ్రీలంక సొంతం చేసుకుంది. భారత జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 622/9 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు నాలుగొందల పరుగులకుపైగా మొదటి ఇన్నింగ్స్ తేడాను లంకేయులు ఇప్పటివరకూ మూడుసార్లు ఎదుర్కొన్నారు. 2000లో గాలేలో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 419 పరుగుల తేడాతో వెనకబడగా, 2009లో కాన్పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో 413 పరుగుల తేడాను ఎదుర్కొన్నారు. ఆపై 2011 లో కేప్ టౌన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 409 పరుగుల తేడాను లంకేయులు చవిచూశారు. అయితే ప్రస్తుత టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ పరుగుల తేడానే వారి క్రికెట్ చరిత్రలో తొలి స్థానాన్ని ఆక్రమించడం గమనార్హం. దాంతో లంక ఒక కొత్త చెత్త రికార్డును తన పేరిటి మూటగట్టుకున్నట్లయ్యింది. ఇదిలా ఉంచితే, ఇది భారత్‌కు మూడో అతిపెద్ద తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కావడం విశేషం. 2007లో ఢాకాలో బంగ్లాదేశ్‌పై సాధించిన 492 పరుగులే భారత్ సాధించిన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాల్లో టాప్ స్థానంలో ఉండగా, ఆపై 2011లో కోల్‌కతాలో వెస్టిండీస్‌పై 478 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం రెండో స్థానంలో ఉంది.

అశ్విన్ తరువాత జడేజానే



కొలంబో : భారత జట్టులో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్న జడేజా టెస్టుల్లో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. భారత్-శ్రీలంక మధ్య కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో జడేజా 150 వికెట్ల క్లబ్‌లో చేరాడు. 34.5వ ఓవర్ వద్ద డిసెల్వాని ఔట్ చేయడంతో జడేజా తన టెస్టు కెరీర్లో 150 వికెట్లను పడగొట్టిన ఘనత సొంతం చేసుకున్నాడు. దీంతో భారత్ తరఫున అతి తక్కువ టెస్టుల్లో 150 వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో జడేజా రెండో స్థానంలో నిలిచాడు. 32 టెస్టుల్లో 60వ ఇన్నింగ్స్ ద్వారా జడేజా ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. రవిచంద్రన్ అశ్విన్ 29 టెస్టుల్లోనే 150 వికెట్లను సాధించి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక ఈ జాబితాలో ప్రసన్న, కుంబ్లే ఉమ్మడిగా మూడో స్థానంలో ఉండగా హర్భజన్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఐసీసీ ప్రకటించిన టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో జడేజా, అశ్విన్ అగ్రస్థానాల్లో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·